ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 174, పేజీలు : 12 వెల : 6.50


**మణిపూర్ ఘటనలో ఆరో నిందితుని అరెస్టు** 5లో

**కొండచరియలు విరిగిపడి 27 మంది మృతి**

# ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు



## ● సౌర విద్యుత్ కేంద్రాలలో పెట్టుబడులకు ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ● పవన విద్యుత్‌కు కూడా ప్రోత్సాహం : సిఎం జగన్

**విజయవాడ, జులై, 23,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది.

ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. ఇదే సందర్భంలో డొమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు, రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు, ఆతరువాత రైతులు అదేనగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారం పడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తునుపగటిపూట తొమ్మిది గంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగాఉండాలన్నారు. ఎక్కడా అపోహలకుఅవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ≫2



కృష్ణానదికి వచ్చి చేరుతున్న వరద నీరు

# కృష్ణకు భారీగా వరద

## ప్రకాశం బ్యారేజి 17 గేట్లు కొంత మేర ఎత్తివేత

## పంటకాల్వలకు నీరు విడుదల

**విజయవాడ, జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు భారీగా దిగువకు తరలివస్తుంది. దాంతో కృష్ణానది పరవళ్లు తొక్కుతుంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీటి ప్రవాహం క్రమంగా వచ్చి చేరుతుంది. వరద ఉధృతి అధికంగా లేనప్పటికి ఆనకట్ట గేట్లు కొంత మేరకు ఎత్తి దిగువకు వదులుతున్నారు. దిగువకు నీరు వదులుతున్న నదిలో అంత ఉధృతి కన్పించడంలేదు. బ్యారేజీకి ఎగువన వానలకు పొంగుతున్న వాగులు, వంకలు, కట్టలేరు, మున్నేరు. పాలేరు, వైరా ఉపనదుల నుంచి వచ్చి కలుస్తున్న వరద నీటితో నది ఉప్పొంగుతుంది. ఇదే సందర్భంలో ప్రకాశం బ్యారేజీకి ≫2



# అవసరమైతే స్వతంత్రంగా పోటీ

## -సుభాష్ చంద్రబోస్

**రామచంద్రాపురం,జులై 23, ప్రభాతవార్త :** గత ముప్పైఏళ్లుగా తన విజయంలో భాగం పంచుకుంటూ, తన వెంట ఉండే పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించనని, వైఎస్సార్సీ అధిష్ఠానం సహకరించకపోతే రామచంద్రాపురం నియోజకవర్గంలో స్వతంత్రంగానే పోటీ చేసేందుకు వెనుకాడనని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తేల్చిచెప్పారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుండి తన వెంట ఉన్న పార్టీ కేడర్‌ను మంత్రి వేణుగోపాలకృష్ణ నాలుగేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బోస్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి వేణు, రాజ్యసభ సభ్యుడు బోస్‌ల మధ్య సఖ్యత కుదిర్చేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలకు సహకరించనని చెప్పానన్నారు. పార్టీ శ్రేణులతో మంత్రి వేణు ఎన్ని రోజులు ≫2

# హీరో బ్యానర్ కడుతూ విద్యుద్ఘాతానికి ఇద్దరు యువకులు మృతి

## పల్నాడు జిల్లాలో విషాదం

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), జూలై 23 ప్రభాతవార్త :** మండలంలోని కోటప్పకొండ వద్ద ఉన్న యక్కలవారిపాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సినీహీరో సూర్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ బ్యానర్ కడుతున్న ముగ్గురు యువకులు విద్యుద్ఘాతానికి గురయ్యారు. వీరిలో ఇరువురు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన నక్కా వెంకటేష్ (19), జె.పంగులూరు గ్రామానికి చెందిన పాలూరి సాయి (20) మృతిచెందారు. మృతిచెందిన విద్యార్థులు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కాగా జె.పంగులూరు గ్రామానికి చెందిన సాయి ఒక్కడే కుమారుడు కావడం, తండ్రి సైతం లేకపోవడంతో విద్యార్థి తల్లితోపాటు వారి కుటుంబసభ్యులు విషాదంలో ఉన్నారు. తమ కుమారుడు చదువుకొని తమను బాగా చూసుకుంటాడని ఆశించామని తల్లి వాపోయింది. అదే విధంగా నక్కా వెంకటేష్ కళాశాలలో ఉత్సాహంగా ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి కొందరు ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు న్యాయం చేయాలంటూ కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతి చెందిన కుటుంబాల వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విద్యార్థుల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



కృష్ణాయపాలెం, వెంకటపాలెంలో సిఎం పర్యటన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించిన మంత్రులు ఆదిమూలపు సురేష్, రజనీ,జోగి రమేష్, చిత్రంలో కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు

# సిఆర్‌డిఏ పరిధిలో పేదలకు ఇళ్ల నిర్మాణం

## నేడు సిఎం శంకుస్థాపన

## కృష్ణాయపాలెం, వెంకటపాలెం గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి: మంత్రి ఆదిమూలపు

**అమరావతి,జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఆర్డీఏ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, బహిరంగ సభ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మంత్రులు ఆదిమూలపు సురేష్, విడదల రజనీ, జోగి రమేష్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సిఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, రాష్ట్ర గృహనిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సిఎం బహిరంగ సభావేదిక, గ్యాలరీల నిర్మాణాలను పరిశీలించి, ఇతర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.. మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం లేఅవుట్ 3లోఇళ్ల శంకుస్థాపనకు సంబంధించి సిఎం ఆవిష్కరించనున్న పైలాన్, లేఅవుట్‌లో ≫2

# సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యం



## ప్రత్యేక హోదా విషయంలో బిజెపి స్పష్టమైన వైఖరితో ఉంది

## రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

## పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**ప్రొద్దుటూరు జులై 23, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో అందరికీ సంక్షేమం... అభివృద్ధే భారతీయ జనతాపార్టీ ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం రాయలసీమ పరిధిలోని ఏడు జిల్లాల ప్రతినిధులతో ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బిజెపి జోనల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావు రాయలసీమ ప్రాంతం నుండే ఎన్నికల శంఖారావం పూరించిన సంగతి గుర్తు చేశారు. రాయలసీమ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందనీ, కర్మభూమిగా భావిస్తున్నానని అన్నారు.

కేంద్రప్రభుత్వం ఇస్తున్న సంక్షేమం, సహకారం రాష్ట్రంలో అన్ని వర్గాలకు చేరుతుందా లేదా అన్న దానిపై బిజెపి శ్రేణులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశంలో 4 కోట్ల మందికి ఇళ్లలు మంజూరుచేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 22లక్షల మందికి మంజూరు చేశామని చెప్పారు. ప్రతి ఇంటి నిర్మాణానికి లక్షా 80వేలు కేంద్రం అందిస్తుందనీ, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇళ్లలు నిర్మించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్య నిషేధం దశలవారీగా చేస్తానన్ని ముఖ్యమంత్రి అదే మద్యాన్ని తమ జేబులు నింపుకునేందుకు మాధ్యమంగా వాడుకోవడం శోచనీయమని చెప్పారు. రాష్ట్రంలోని మైనింగ్ యజమానులను రకరకాల కేసులతో వేధిస్తూ వారికి అనుకూలమైన వారికి మైనింగ్‌లను కేటాయిస్తూ ఆదాయ వనరుగా మార్చుకోవడం ఆమోద యోగ్యం కాదని తెలిపారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీ సర్పంచులకు నిధులను మంజూరు చేస్తే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. దీని వల్ల సర్పంచులు ఎలాంటి అభివృద్ధి చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి నెలకొందో అర్థమవుతుందని తెలిపారు.

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీలోని తూములను వెడల్పు చేయడం, గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టుల మరమ్మతులు చేయడం, గుండ్రేవుల ప్రాజెక్టు, సిద్ధేశ్వరం అలుగు, వేదవతి బ్యారేజీ రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల కల అని వీటిని కూడా నిర్వర్తించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం బాధాకరమనిచెప్పారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కింద నిధులు మంజూరుచేసినా అక్కడ పనులు 18శాతం జరగడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెబితే లేదు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని ప్రగల్భాలు పలికి యువతకు ఉద్యోగ ఉపాధి ≫2

# కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

## రాష్ట్రానికి పట్టిన గ్రహణాన్ని వదిలించడానికే కొత్తపార్టీ

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రజా సింహగర్జన

## భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన లక్షలాది మంది జనం

## -బోడే రామచంద్రయాదవ్



పార్టీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్

**మంగళగిరి, జులై 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దశాబ్ధాలుగా పట్టిన పీడ వదిలించేందుకు జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని రామచంద్రయాదవ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ఆదివారం సాయంత్రం ప్రజా సింహగర్జన బహిరంగ సభ నిర్వహించారు. పారిశ్రామికవేత్త పుంగనూరుకు చెందిన బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీగా నామకరణం చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రామచంద్రయాదవ్ మాట్లాడుతూ ఘనచరిత్ర ఉన్న ఆంధ్రరాష్ట్రం ఏస్థితిలో ఉంది. రాష్ట్రంలో రైతులు, యువకులు, మహిళల పరిస్థితి ఎలా ఉంది. ఎలా ఇబ్బందులు పడుతున్నారు. రైతుల వలసలు పెరిగి ఆత్మహత్యలు పెరిగాయి. పార్టీలు వస్తున్నాయి, నాయకులు వస్తున్నారు కానీ రైతుల వలసలు ఆపే పరిస్థితులు పాలకులు లేరని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు నీటి ప్రాజెక్టు పేర్లు వేలకోట్ల దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఎర్రచందనం దోపిడి జరుగుతుందన్నారు. దీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టిడిపి పార్టీలు రాష్ట్రానికి చేసింది కానీ శూన్యం అన్నారు. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య రాజధాని అభివృద్ధిచేసే అవకాశం ఉన్న టిడిపి తన సొంత సామాజిక వర్గ అభివృద్ధి కోసం టిడిపి పనిచేసిందని ఆరోపించారు. వైఎస్సార్సీ ≫2

**మరోసారి ఢిల్లీకి 'యమున' ముప్పు** 5లో



# ఇక తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

## బ్రహ్మోత్సవాలకు ముందే భక్తులకు ఊరట

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండపై భక్తులు ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో నిలువుదోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమల యాత్ర చేస్తున్న భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. దేశ విదేశాలనుంచి తిరుమలకు వస్తున్న భక్తులు ఎక్కువ శాతం మంది తిరుపతిలో ప్రైవేట్ ట్యాక్సీలను ఆశ్రయిస్తుంటారు. ఇంకా 20శాతంమంది వరకు భక్తులు దేశంనలుమూలల నుండి తిరుమలకు తమ తమ సొంత వాహనాల్లో వస్తున్నట్లు తెలుస్తోంది. మరో 10శాతంమంది భక్తులు రైళ్లు, బస్సుల్లో తిరుపతికి చేరుకున్న తరువాత వారివారి స్థోమత, వీలునుబట్టి ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. దాదాపు 40శాతంమంది యాత్రికులు తిరుపతి-తిరుమల, తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన బస్సుల్లో తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి 50రూపాయలు లెక్కన జీపు, కార్లు, ఇతరత్రా వాహనాల్లో 200 రూపాయల నుండి 500 రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా చాలా వరకు భక్తులకు అందుబాటులో ఉండవనేది ఆరోపణలు. ఇక తిరుమల నుంచి తిరుపతికి ఆర్టీసి బస్సుల్లో 90 రూపాయలు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. విద్యుత్ ఆర్టీసి బస్సుల్లో 100 రూపాయలు టిక్కెట్ ధరగా నిర్ణయించారు. బస్టాండుల్లో దిగితే భక్తులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపైనే ఆధారపడాల్సి వస్తుంది.

**ధరల నియంత్రణకే ప్రీపెయిడ్‌ట్యాక్సీలు!:**

తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే. భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతు ≫2



ఆదివారం బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంగా పార్లమెంట్ హౌస్‌లోని ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తదితరులు

# కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

≫ఆవిర్భావమే దౌర్భగ్యం కాగా, 2019లో రాక్షస పరిపాలనకు ప్రజలు మద్దతు ఇవ్వడం బాధాకరం అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో రాక్షస పాలనను ప్రజలు అనుభవిస్తున్నారు.దుర్మార్గపు దోపిడి, దౌర్జన్యపు ప్రభుత్వం అని తీవ్రంగా దుయ్యబట్టారు.హత్యలు,మానభంగాలు,పెరిగిపోగా ప్రభుత్వ భూములు దోచుకుంటున్నారు.

**లిక్కర్ స్కామ్ ప్రభుత్వం:**

ఇసుక,లిక్కర్ పేరు చెప్పి దోచుకుంటున్నారు. రాష్ట్రంలో ఇసుక తర్వాత లిక్కర్ స్కామ్ ప్రధాన మైందన్నారు.లిక్కర్ స్కామ్ నగదు తాడేపల్లి లోని సిఎం నివాసానికి వెళ్తుందని ఆరోపించారు.సినిమా రిలీజ్‌కు 20శాతం కమీషన్ కప్పం కట్టాల్సిన దారు ణమైన పరిస్థితులు నెలకొనా న్నయని ఆరోపించారు. బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధి జరగాలంటే దోపిడి కుటుంబ, హత్య,వెన్నుపోటు రాజకీయ పార్టీలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉంద న్నారు. జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం రామచంద్ర యాదవ్ మాట్లాడతూ పార్టీ ద్వారా చేపట్టే కార్యా చరణ, మ్యానిఫెస్టోను తెలియజేశారు.రాష్ట్ర ప్రజలకు, ఆరోగ్యవైద్య పరీక్షలు నిర్వహించడం, యువతకు ఉచిత విద్య,ఉపాధి కల్పించేందుకు బిసివైపి పనిచేస్తుందన్నారు. కుల,మత, రాజకీ యాలకు అతీతంగా ప్రైవేటు వైద్య ఆరోగ్య రంగా లను ఒకత్రాటి కిందకు తీసుకొచ్చి ఉచిత వైద్యం అందించేందుకు పార్టీ తీసుకుంటుందన్నారు. యువతకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగభృతి రూ.2500లు ఇస్తామని ప్రకటించారు.త్వరలో విజయవాడ ప్రాంతంలో 500కంపెనీలతో 50వేల మంది యువతకు ఉపాధికి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు.ఉచిత వైద్యం, విద్యా,రైతులకు రుణమాఫీ,కౌలు రైతులకు మేలు చేసేలా కొన్ని పథకాలను ప్రకటించారు.రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి,యువతీ యువకు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డమే లక్ష్యంగా తమపార్టీ పని చేస్తుందని చెప్పారు.

# ప్రధాన లక్ష్యం

≫అవకాశాలు కోల్పయేలా యువతను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి బలోపే తానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్నకు ఆమె సమాధానం దాటవేశారు. బిజెపి కార్యకర్తలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించి రాబోయే ఎన్నికలోల నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని ఆమె తెలిపారు. దేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఎంపీ సిఎం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణ, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్ణాటక ఎల్లారెడ్డి జిల్లా ఉపా ధ్యక్షుడు గొర్రెశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

# భారీగా వరద

≫వరదనీరు క్రమంగా పెరుగుతుంది.ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్ దగ్గరకు కీసర మున్నేటి నుంచి 18,939 క్యూసెక్కుల నీరు తరలివస్తుంది. బ్యారేజీకి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలుం డటంతో నేటి తెల్లవారు జాము సమయానికి 17గేట్లును ఇరిగేషన్ అదికారులు కొంత మేరకు పైకి ఎత్తారు. దిగువకు బ్యారేజీ నుంచి 11,760 క్యూసె క్కుల నీటిని విడుదల చేయడంతో పాటుగా కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాల్వలకు 5510 క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు.మరో వైపు పులిచింతల రిజర్వాయర్‌లో నీటిని నిల్వలు పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. కృష్ణా నదికి వరద నీరు చేరుతుండటంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఇప్పటికి దిగువ ప్రాంతాలపై వరద ఉధృతి ప్రభావం పెద్దగా లేదు, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పేర్రి,విజయవాడ వద్ద ఘాట్‌ల వద్దకు జనాన్ని అనుమతించడం లేదు.భవానీ ద్వీపానికి బోట్లు నిలిపివేసారు.కృష్ణానదిలోకి రామన్నపేట, కాసరబాదా ప్రాంతాల్లో వరద బాగా ఉండటంతో తీరంలో ఉండే జాలర్లను అధికారులు సురక్షిత ప్రాంతాలకు పంపించారు. చేపలు పట్టేందుకు మత్స్యకారులను వేటకు వెళ్లేందుకు అధికారులు అనుమతించడం లేదు.

# స్వతంత్రంగా పోటీ

≫నటిస్తారని బోస్ ప్రశ్నించారు. రామచంద్రా పురంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశానికి తనను,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను పిలవొద్దని మంత్రి వేణు చెప్పిన నాడే, వచ్చే ఎన్నికల్లో రామచంద్రాపురంలో మంత్రి వేణు వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే అతనిపై తాను గాని,తన కుమారుడుగాని స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని బోస్ తెలిపారు. మంత్రి వేణు వ్యవహార శైలిపై సుబాష్ చంద్రబోస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తనవెంటే పార్టీ కార్యకర్తలను, నాయకులను మంత్రి వేణు సమక్షం లోనే దాడి చేయడం సబబుగా లేదని,ఇలాంటి పనులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అవసరమైతే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సుభాష్ చంద్రబోస్ తెలిపారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనను ఆదరించారని బోస్ తెలిపారు.





శ్రీరాముని ఆలయం భూమిపూజలో పాల్గొన్న మంత్రాలయ పీఠాధిపతిసుబుధేంద్రతీర్థ స్వామి, టిజి వెంకటేష్ తదితరులు. 108 అడుగుల శ్రీరాముని విగ్రహం నమూనా

# మంత్రాలయంలో భారీగా శ్రీరాముని విగ్రహం

## వర్చువల్‌గా భూమిపూజ చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**మంత్రాలయం,జులై 23, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మరో కలికితురాయి వచ్చిచేరింది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన 108 అడుగుల శ్రీ రాముని పంచలోహ విగ్రహ నిర్మాణానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.300 కోట్లతో ఈ పంచలోహ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు.రెండేళ్ళ కాలంలో ఈ విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తారు.అనంతరం ఈ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేస్తారు.ఈ విగ్రహానికి ముందు భాగంలో రామాలయం నిర్మిస్తారు. మంత్రా లయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కిలోమీటర్ దూరంలో సుమారు పది ఎకరముల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మిస్తారు.భక్తుల కొంగుబంగారంగా విరజిల్లుతున్న శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధ్యదైవం శ్రీ రాముడు అయినందున శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు శ్రీ రాముని విగ్రహ నిర్మాణానికి పది ఎకరముల స్థలాన్ని కేటాయించారు.

జైశ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాము, శ్రీధర్‌ల ఆధ్వర్యంలో ఈ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు. అంతకుమందు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విగ్రహ నిర్మాణానికి పునాదిరాయి వేసి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్,టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు,వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు

≫ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.మనం ఒక పని చేసామంటే అది కచ్చితంగా అమలు కావాలన్నారు.మన కార్యక్రమంలో నాణ్యాత ప్రమాణాలతో కూడిన ప్రయోజనం అత్యవసరమన్నారు. మీటర్లు,ట్రాన్స్ ఫోర్టుల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఇఇఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు.అదే విధంగా కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు.రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది. పంటల సాగుకు పెట్టుబడిని పెట్టడంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది.ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.

# పేదలకు ఇళ్ల నిర్మాణం

≫ నిర్మించనున్న సామాజిక మౌలిక సౌకార్యాల భవనాల శంకుస్థాపన శిలాఫలకం, మోడల్ హౌస్, ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసే ప్లాట్, మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి ట్యాంక్‌బండ్, హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు పనులను పరిశీలించి అధికారులతో చర్చించి సూచనలు అందించారు.. ఈసందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ సిఆర్డీఏ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా 25 లేఅవుట్‌లలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన దాదాపు 50వేల మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన సమయంలో లబ్దిదారులకు మాట ఇచ్చిన ప్రకారం సోమవారం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కృష్ణాయపాలెం లేఅవుట్‌లో సిఎం జగన్ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజతోపాటు, సామాజిక మౌలిక వసతులకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, డిజిటల్ లైబ్రరీ, ఈహెల్త్ సెంటర్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గ్రీన్ సోషల్ ఫారెస్ట్‌లో భాగంగా లేఅవుట్‌లో అభివృద్ధి చేసిన చెరువు వద్ద, ఇతర ప్రాంతాల్లో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. సిఆర్డీఏ పరిధిలోని 25 లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను అతిత్వరలోనే పూర్తిచేసేందుకు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లను శరవేగంగా నిర్మించేందుక ప్రణాళికలు రూపొందించటం జరిగిందన్నారు.సిఆర్డీఎ పరిధిలోని దాదాపు 35వేల వరకు ఇళ్లు షేర్ వాల్ టెక్నాలజీతోనే నిర్మించటం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ నీరు, విద్యుత్ సౌకర్యంతోపాటు పూర్తిస్థాయిలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసిన గేటడ్ కమ్యూనిటీలుగా లేఅవుట్‌లను ఆరునెలల్లో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలు నివసించటానికి వీలులేదని ఎందరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బలమైన సంకల్పంతో పనిచేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మంచి చేయాలన్న ఆశయం తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఆర్డీఏ అడిషినల్ కమిషనర్ అలీంబాషా, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పిడి యుగంధర్ కుమార్, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఎంటిఎంసి కమిషనర్ శారద పాల్గొన్నారు.

# ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా గోదావరి వరద

**ధవళేశ్వరం,జులై 23, (ప్రభాతవార్త):** అఖండ గోదావరి నది ఉధృతి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా 10.10 అడుగుల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. నిన్న శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం 6గంటల వరకు కూడా ఇదేవిధంగా నీటి ఉధృతి కొనసాగుతూ వస్తుంది. నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెంలలో, గత 24 గంటలు ఒక అర మీటరు వరకు నెమ్మది, నెమ్మదిగా పెరుగుతూ వచ్చిన వరద ఆదివారం మద్యాహ్నం నుంచి తగ్గుతూ వస్తుంది. భద్రాచలం వద్ద శనివారం ఉదయం నుంచి కాస్తంత నెమ్మదిగా పెరుగుతూ ఆదివారం ఉదయం నాలుగు గంటల సమయానికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు పెరిగింది. అనంతరం ఆదివారం ఉదయం 10గంటల నుంచి తగ్గుతూ వస్తో ంది. సాయంత్రం 6గంటలకు 40 అడుగులకు చేరుకుంది. ఎనిమిది లక్షల ఏడువేల. 047 క్యూసెక్కులు వరద నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది. ఆదివారం సాయంత్రం తగ్గుతూ వచ్చింది. గోదావరి నది ఎగువ ప్రాంతాలైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 10.90 అడుగులు కాగా ప్రస్తుతం 8.20 అడుగులుగా ఉంది. అలాగే నిజాంసాగర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 17.80 టిఎంసిలు కాగా 11 టిఎంసిలే ఉంది. ఇదేకాకుండా ఎల్లంపల్లి, సింగూరు, ప్రాజెక్టులకు వరద వచ్చి చేరుతోంది. ఈ ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండక పోవడంతో చాలా వరకు వరద ఈ ప్రాజెక్టులలోకి వెళ్తుంది. గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, మంజీరా వార్ధా ఉపనదులకు వరద తగ్గిపోవడంతో అఖండ గోదావరి నదిలోకి ఉపనదుల ప్రవాహం తగ్గిపోయింది. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కూడా ఉపరితల ఆవర్తనం ప్రభావం లేకపోవడంతో వర్షాభావ పరిస్థితుల వల్ల గోదావరికి ఎగువ ప్రాంతాల్లో కనిపించిన స్వల్ప వరద ఉధృతి దిగువ బ్యారేజ్ వద్ద కనిపించడం లేదు.

# తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

≫న్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీ డ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి త్వరలోనే భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లు నడిపే దిశగా ఆలోచన చేశారు. ఇందుకు త్వరలోనే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చొరవతో టిటిడి విజిలెన్స్, తిరుమల ట్రాఫిక్, రవాణా విభాగం అధికారులు ట్యాక్సీ యజమానులు, డ్రైవర్ల సంఘం నాయకులతో సమావేశమై ధరలు నిర్ణయించనున్నారు. ఇప్పటికే తిరుపతి నగరంలో తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద 'ప్రీపెయిడ్ ట్యాక్సీ' స్టాండ్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇదే తరహాలో రానున్న బ్రహ్మోత్సవాలలోపు కొండపై ప్రీపెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# పొంగిపొర్లుతున్న పెన్‌గంగ

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెన్‌గంగా ఉగ్రరూపం దాల్చింది. జైనథ్ మండలం డోలారా వద్ద రహదారిని ఉంచెత్తింది. తెలంగాణ నుంచి మహారాష్ట్రకి రాకపోకలు స్థంభించాయి. పెన్‌గంగా వరదనీరు 50 అడుగులు ఎత్తున ఉన్న వంతెనను తాకి ప్రవహిస్తోంది.

దీంతో 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. వరద ఉధృతి తగ్గిన తర్వాత మహా రాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలమధ్య రాకపోకలు పున రుద్ధరిస్తామని అది కారులు తెలిపారు. పెన్‌గంగా ఉధృతికి భీంపూర్, జైనథ్, బేలమండలానికి చెందిన 10 గ్రామాలు జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. రాకపో కలు నిలిపి వేయడంతో అంతరాష్ట్ర టోల్‌ప్లాజా పిప్పర్‌వాడ వద్ద దాదాపు 20 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ టోల్‌ప్లాజా ఊరికి దూరంగా ఉండడం, రాకపోకలు స్థంభించడంతో ప్రయాణీ కులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. భోజనం చేద్దామన్న సరైన హోటళ్లు అందు బాటులో లేవు.

## వారం - వర్జ్యం

**24-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
షష్ఠి ఉ.08-52; హస్త సా.06-32
వర్జ్యం రా.02-59 ల 04-40
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంయమనంతో ఉండండి.

**మిథునం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** పనుల్లో వ్యతిరేకతలుంటాయి. అకారణంగా ఆందోళన చెందుతారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. సంతానాభివృద్ధి తృప్తికరం.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగు తుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** ఉద్యోగం లభిస్తుంది. వాహన యోగం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంగా ఎదుర్కొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 152185
2nd Prize Rs.7000/- 54590
3rd Prize Rs.3500/-
05264 10414 11824 26631 33247
35842 39613 46047 54891 81113
4th Prize Rs.200/-
0223 0225 1178 1454 1467 3107 4498
7805 8128 8296
5th Prize Rs.100/-
0566 1861 2209 2667 3822 3851 4408
4954 7900 8088
6th Prize Rs.50/-
0057 1571 2905 4345 5812 7497 9151
0187 1617 2949 4396 5897 7507 9245
0214 1679 2976 4634 6003 7548 9341
0366 1735 2995 4915 6094 7631 9380
0393 1829 3130 4953 6122 7788 9565
0400 1834 3144 4958 6423 7918 9573
0457 1945 3263 4995 6536 8025 9728
0473 1953 3270 5040 6603 8276 9883
0519 2181 3492 5180 6841 8478 9914
0523 2268 3638 5191 7073 8497 9970
0548 2314 3818 5268 7110 8608
1228 2520 4161 5306 7169 8739
1474 2557 4171 5562 7261 8768
1516 2675 4183 5623 7263 8857
1535 2682 4299 5739 7419 9069

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 631504
2nd Prize Rs.7000/- 97236
3rd Prize Rs.3500/-
04852 10494 11966 13031 22765
33950 36501 43766 70990 99172
4th Prize Rs.200/-
0584 3016 3396 5202 5421 6274 7775
8390 8493 8688
5th Prize Rs.100/-
0012 0041 0677 1284 1631 1696 3658
7391 8429 8439
6th Prize Rs.50/-
0219 1724 3602 4644 6198 7631 9331
0239 2000 3810 4711 6212 7697 9434
0325 2149 4054 4733 6226 7716 9503
0525 2200 4070 4737 6242 7718 9563
0585 2299 4137 4785 6335 7872 9735
0846 2324 4169 4819 6475 8074 9769
0873 2431 4181 5298 6587 8254 9789
0935 2474 4273 5377 6750 8373 9804
0944 2665 4329 5552 6785 8392 9828
0965 2682 4417 5621 6934 8427 9957
1113 2898 4459 5633 7013 8702
1399 3070 4472 5671 7307 8876
1441 3300 4490 6047 7495 8889
1619 3319 4525 6096 7519 8935
1707 3588 4604 6167 7617 9032

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 873926
2nd Prize Rs.7000/- 06914
3rd Prize Rs.3500/-
14251 18846 24900 28171 57660
64521 71093 82992 83557 84542
4th Prize Rs.200/-
1532 2014 3629 3748 6455 6981 8214
9198 9600 9937
5th Prize Rs.100/-
0978 1810 3811 4022 4544 4599 5347
6827 8387 9395
6th Prize Rs.50/-
0284 2487 3193 5459 6415 7970 9007
0450 2512 3459 5487 6492 8109 9061
0465 2603 3460 5507 6592 8290 9098
0588 2651 3495 5770 6718 8313 9387
0950 2698 3543 5772 6861 8426 9663
1143 2762 3553 5827 6957 8431 9723
1232 2776 4143 5881 7135 8519 9750
1259 2810 4210 5883 7199 8771 9774
1555 2818 4235 5898 7238 8815 9802
1571 2833 4359 5997 7383 8853 9818
1863 2836 4509 6088 7599 8879
2196 2857 4580 6091 7762 8920
2261 2867 5128 6229 7767 8925
2290 3031 5293 6254 7799 8982
2466 3038 5363 6406 7831 8994

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 326679
2nd Prize Rs.7000/- 49910
3rd Prize Rs.3500/-
05856 22499 41677 44637 55126
56117 66247 78132 83664 92499
4th Prize Rs.200/-
1009 1892 2096 4616 5153 5616 7069
8850 9084 9412
5th Prize Rs.100/-
0377 0814 1615 3505 3797 3952 4872
5333 6171 6654
6th Prize Rs.50/-
0308 2230 3654 5188 6974 7902 9294
0352 2314 3674 5289 7134 7921 9309
0386 2322 3733 5403 7148 8306 9344
0466 2431 3815 5430 7237 8309 9495
0720 2614 4025 5800 7266 8338 9560
0868 2615 4038 5815 7352 8400 9589
0994 2733 4149 5834 7450 8584 9662
1059 2813 4234 6137 7538 8643 9727
1065 3044 4263 6185 7554 8765 9809
1257 3057 4552 6337 7592 8813 9828
1351 3104 4633 6476 7741 8820
1632 3131 4652 6772 7753 9053
1693 3412 4657 6833 7775 9065
2006 3422 4954 6896 7792 9119
2012 3509 5041 6897 7849 9277

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 795438
2nd Prize Rs.7000/- 39968
3rd Prize Rs.3500/-
05370 15799 34143 40839 50304
61794 63747 71049 73194 79492
4th Prize Rs.200/-
1482 3118 3729 3825 5290 7003 7594
8460 8794 9075
5th Prize Rs.100/-
1852 2409 2745 4207 6782 6849 7488
8421 8726 8745
6th Prize Rs.50/-
0149 1594 3139 4644 6163 7496 8659
0175 1604 3222 4804 6216 7589 9101
0222 1728 3354 4910 6309 7726 9150
0230 1827 3365 5045 6346 7747 9199
0291 2201 3418 5080 6378 7772 9223
0390 2390 3441 5276 6382 7783 9289
0459 2474 3534 5307 6401 7836 9304
0485 2496 3614 5338 6466 7992 9666
0537 2525 3651 5365 6503 7994 9690
0864 2709 3718 5452 6580 8287 9947
0946 2786 3958 5558 6650 8304
0960 2837 4058 5637 6812 8361
1058 2844 4220 5661 6892 8465
1132 2874 4361 5873 6934 8513
1221 2952 4394 5979 7462 8653

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 922821
2nd Prize Rs.7000/- 24367
3rd Prize Rs.3500/-
13713 21717 26343 34793 42439
60943 78042 79968 81648 85639
4th Prize Rs.200/-
1441 1866 1980 3432 3705 4607 7192
8152 8629 9913
5th Prize Rs.100/-
1387 2532 2674 2797 5892 6405 6824
8019 9105 9487
6th Prize Rs.50/-
0094 1419 2995 5353 6559 7603 8801
0120 1446 3094 5451 6630 7662 8850
0250 1598 3231 5458 6640 7755 9017
0288 1823 3433 5605 6758 7763 9106
0514 1875 3589 5679 6759 7806 9162
0651 1930 3644 5699 6842 7981 9246
0803 1945 3736 5746 6931 8057 9275
0865 2003 3798 5899 6952 8156 9564
1000 2074 4179 5984 6953 8197 9591
1009 2189 4230 6117 6998 8221 9905
1047 2191 4283 6148 7167 8340
1076 2352 4666 6153 7358 8415
1116 2459 4955 6417 7380 8499
1349 2515 5176 6449 7484 8637
1396 2524 5224 6546 7507 8732

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 136478
2nd Prize Rs.7000/- 32219
3rd Prize Rs.3500/-
12335 19641 23285 23562 29751
47414 48326 74453 79204 80437
4th Prize Rs.200/-
0299 1653 1914 3363 4645 6561 7955
8032 8176 8605
5th Prize Rs.100/-
0078 0100 0801 0918 1510 2244 2643
2775 3269 7529
6th Prize Rs.50/-
0225 1542 2934 4400 6118 7593 8866
0077 1573 2986 4432 6207 7595 8868
0344 1734 3071 4637 6331 7660 8883
0482 1740 3305 4654 6433 7735 9016
0500 1763 3459 4725 6494 7902 9290
0544 1844 3461 4846 6618 7974 9436
0583 1911 3610 4952 6639 8069 9505
0723 2119 3619 4967 6843 8143 9507
0833 2189 3680 4968 7048 8239 9545
0916 2382 3898 5051 7180 8332 9572
1058 2541 3935 5281 7226 8346
1091 2675 3943 5332 7270 8362
1234 2800 3945 5399 7343 8510
1336 2846 3988 5408 7438 8717
1373 2870 4045 6074 7444 8784

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 941629
2nd Prize Rs.7000/- 77150
3rd Prize Rs.3500/-
05477 14305 14368 30451 35807
49202 50972 62701 68774 86951
4th Prize Rs.200/-
0441 1112 3202 3758 4010 4411 4554
5934 6026 6483
5th Prize Rs.100/-
1236 1621 1951 2130 4502 4706 7132
7313 7979 9496
6th Prize Rs.50/-
0081 1152 2659 4249 5195 7544 9076
0146 1194 2673 4251 5212 7729 9100
0209 1739 2767 4280 5301 7743 9240
0419 1761 2882 4310 5608 7874 9277
0463 1793 3078 4540 5654 7881 9412
0488 1822 3120 4559 5772 7990 9528
0510 1970 3205 4622 6149 8037 9565
0570 1994 3247 4628 6157 8176 9630
0654 2165 3281 4659 6425 8286 9952
0666 2251 3339 4715 6452 8311 9992
0706 2363 3392 4731 6516 8605
0762 2496 3637 4803 6536 8649
0872 2641 3838 5139 6726 8871
1070 2643 3917 5150 6981 8967
1137 2647 4195 5180 7353 9050

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 232232
2nd Prize Rs.7000/- 37768
3rd Prize Rs.3500/-
16090 28695 39185 49747 51895
52747 53216 63340 68214 89321
4th Prize Rs.200/-
1576 4101 4712 5185 5550 5575 6830
8342 9243 9547
5th Prize Rs.100/-
0527 0637 2380 4655 5128 6048 8677
8845 9561 9913
6th Prize Rs.50/-
0057 1973 3462 5368 7181 7921 9048
0081 2052 3771 5369 7276 8017 9078
0134 2134 3777 5634 7283 8038 9103
0470 2188 4141 5869 7311 8064 9384
0473 2233 4204 6115 7327 8192 9617
0474 2357 4248 6132 7423 8259 9665
1060 2613 4262 6169 7448 8472 9700
1090 2724 4319 6214 7451 8506 9741
1126 2729 4734 6244 7457 8525 9763
1161 2781 4859 6767 7530 8586 9873
1186 2807 4878 6922 7547 8599
1208 3162 4926 6954 7569 8753
1237 3319 4971 7017 7761 8784
1262 3360 5002 7034 7767 8929
1685 3429 5220 7085 7816 9032

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 153709
2nd Prize Rs.7000/- 64522
3rd Prize Rs.3500/-
03194 08686 13082 16039 28037
44277 44298 71385 83712 92832
4th Prize Rs.200/-
0342 2477 2840 3328 3976 4014 4457
6525 8814 9380
5th Prize Rs.100/-
0845 1120 3550 4331 4373 4432 5341
7412 8049 8329
6th Prize Rs.50/-
0127 1569 3071 4301 6155 7174 8624
0181 1803 3108 4411 6156 7175 8797
0305 1817 3152 4544 6229 7219 8845
0577 1896 3213 4869 6239 7297 8909
0620 1956 3281 4936 6251 7370 9158
0658 1980 3309 4988 6260 7389 9590
0677 2046 3375 5172 6280 7638 9707
0727 2104 3582 5187 6373 7641 9762
0767 2222 3593 5499 6383 7954 9799
0829 2223 3653 5653 6394 8004 9948
0866 2413 3666 5727 6542 8186
0879 2821 3944 5820 6666 8292
0944 2833 3997 5832 6682 8344
1160 3015 4071 5950 7095 8519
1344 3065 4169 6124 7169 8568

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 241518
2nd Prize Rs.7000/- 52987
3rd Prize Rs.3500/-
17325 28525 39747 41930 52440
63600 74131 85742 96230 96410
4th Prize Rs.200/-
1352 1545 1834 1872 2394 3844 5097
6285 7074 8079
5th Prize Rs.100/-
0590 3469 5396 5749 7112 7160 7273
7365 7476 9745
6th Prize Rs.50/-
0131 1126 2501 4372 6100 7528 9171
0209 1146 2621 4564 6113 7560 9342
0251 1181 2651 4570 6298 7620 9379
0273 1232 2835 4888 6351 7763 9420
0292 1256 3019 5092 6376 8036 9442
0296 1469 3461 5126 6385 8154 9467
0333 1900 3466 5135 6527 8169 9835
0337 1966 3472 5360 6604 8415 9842
0363 2000 3517 5545 6692 8520 9887
0500 2132 3527 5546 6728 8645 9960
0701 2134 4056 5641 6790 8768
0838 2248 4219 5812 6872 8884
0911 2412 4312 5905 7038 8912
1030 2469 4319 5990 7098 8943
1110 2473 4346 6083 7249 9078

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 638985
2nd Prize Rs.7000/- 62108
3rd Prize Rs.3500/-
16881 27434 38324 49835 51397
62680 73597 84391 84875 95424
4th Prize Rs.200/-
0037 0556 2018 2938 3350 5319 6007
6690 8554 9867
5th Prize Rs.100/-
1730 6580 6920 6923 7532 7656 7898
8518 9228 9410
6th Prize Rs.50/-
0063 1545 2755 4812 6183 7803 9185
0101 1644 2885 4906 6465 7808 9194
0416 1676 2889 4909 6534 7948 9239
0425 1702 3577 4910 6620 8132 9305
0478 1714 3689 4938 6663 8496 9336
0531 1716 3824 5041 6797 8502 9398
0574 1719 3875 5128 6842 8520 9405
0775 2176 3983 5191 6859 8789 9492
0795 2293 4392 5334 7304 8794 9820
0936 2307 4434 5363 7345 8841 9887
1046 2445 4442 5484 7456 8857
1097 2546 4505 5712 7511 8933
1203 2550 4527 5835 7624 8945
1235 2578 4537 5969 7786 9016
1258 2700 4797 6083 7800 9025

# పూజలు, పొంగళ్లను అడ్డుకున్న సెక్యూరిటి, ఆగ్రహించిన చైర్మన్



లోబావిలో సంప్రదాయబద్ధంగా పొంగళ్లు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

## జంతుబలులకు కూడా అనుమతి కోసం కమిషనర్‌కు అభ్యర్థన

**శ్రీకాళహస్తి,జులై 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా యుగాలనుంచి నిర్వహిస్తున్న లోబావిలో నిర్వహిస్తున్న కుల దేవతల పూజలు, పొంగళ్లకు ఇటీవల ఆలయ సెక్యూరిటి అభ్యంతరాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణానికి చెందిన కుటుంబాల వారు కులదేవతలకు పొంగళ్లు పెట్టుటకు వెళ్లగా మార్గ మధ్యంలో ఆలయసెక్యూరిటి అభ్యంతరం చెప్పటం లోపలకు వెళ్లటాన్ని అడ్డుకోవటంతో మరో సారి వివాదం చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని దశాబ్దాలుగా కాటేరి, మునీశ్వరుడు, గుర్రప్ప దేవుళ్లకు పొంగళ్లు నిర్వహిస్తున్నారు. నాలుగుసంవత్సరాల క్రితం వరకు ఇక్కడ కాటేరి, మునీశ్వరులకు జంతు బలులు ఇచ్చేవారు. గుర్రప్ప స్వామికి మాత్రం పాలపొంగళ్లు నిర్వహించే వారు. అయితే ఈ ప్రాంతం పవిత్రమైనదని ఇక్కడ జంతు బలులు ఇవ్వరాదని ఓ ఇఒ అభ్యంతరం చెప్పారు. దాంతో ఇక్కడ కేవలం పూజలు మాత్రమే జరిపించే వారు.

**ఇటీవల సెక్యూరిటి రాజ్యం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి సిబ్బంది ఇటీవల పేట్రేగి పోతున్నారు. 15రోజుల క్రితం ఇలాంటి అభ్యంతరమే చెప్పారు. వారికి ఎంఎల్ఏ పిఏ ఫోన్ చేసినా, చైర్మన్ ఆదేశించినా సెక్యూరిటి సిబ్బంది లెక్క చేయక ఇఒ సిసి అనుమతిస్తేనే తప్ప తాము అనుమతించమని స్పష్టం చేయటంతో తగాదా ఏర్పడింది. ఆదివారం మళ్లీ సెక్యూరిటి సిబ్బంది అడ్డుకున్నారు. దాంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, హిందూ ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబులు కలుగజేసుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటి తీరును అధికారుల దృష్టికి తెచ్చారు. పురాతన కాలం నాటి సంప్రదాయాలను, ఆచార వ్యవహాల పట్ల దేవస్థానం జోక్యం, సెక్యూరిటి దురుసు ప్రవర్తనపై చైర్మెన్ అసహనం వ్యక్తం చేసారు.


**ఆచార వ్యవహారాలకు విఘాతం కల్గనివ్వం: చైర్మన్**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న లోబావిలో కులదేవతల పూజలపై చోటు చేసుకున్న వివాదాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆచార వ్యవహారాలకు సంప్రదాయాలకుఎలాంటి విఘాతం కల్గనివ్వమని స్పష్టం చేసారు. తాను పురాతన కాలం నాటి సంప్రదాయాలను పెద్దలద్వారా తెలుసుకున్నామన్నారు. పానగల్‌లో నివాసముండేవారికి ఎపి సీడ్స్ ఆవరణలో, పట్టణంలోని వారికి భరద్వాజ తీర్థంలో తమ ఇంటి దైవాలు, కులదైవాలకు పుట్టు వెంట్రుకలు సమర్పించటం, వివాహాది శుభకార్యాలయాల సందర్భంగా కులదేవతలకు పొంగళ్ళు పెట్టుకోవటం జంతు బలి ఇవ్వటం జరుగుతుందని చైర్మెన్ వివరించారు. అటువంటి వాటికి ఎవ్వరు ఎక్కడ అభ్యంతరం చెప్పరాదన్నారు. అయితే కుల దేవతలకు జంతు బలులుఇచ్చే ఆచారం ఉండటంతో ధార్మికమండలి అయిన ఇక్కడ అనుమతిని గతంలో నిరాకరించారన్నారు. పొంగళ్లు పెట్టుకొనుటకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

**జంతు బలులకు అనుమతి కోరుతున్నాము:**
శ్రీకాళహస్తిలో తర తరాల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలపై గతంలో ఇక్కడ పని చేసిన ఓ ఇఒ వివాదం లేవనెత్తి వెళ్ళారని ఈ అంశానికి సంబంధించి తాము ఇక్కడి ఆచార వ్యవహారాలకు సంబంధించి వివరిస్తూ దేవాదాయశాఖ అనుమతిని కోరామన్నారు. హిందూ ధార్మిక మండలి నిబంధనల ప్రకారం పూజా కార్యక్రమాలను ప్రోత్సహించాలి తప్ప అభ్యంతరం చెప్పరాదని అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి ఓవర్‌యాక్షన్ చేస్తే చర్యలు తప్పవన్నారు. స్థానికుల మనోభావాలకు అనుగుణంగా వారి ఆచారవ్యవహారాలకు అనుగుణంగా లోబావిలో కులదేవతలు పూజలకుఎలాంటి ఆక్షేపణలు లేదని స్పష్టం చేసారు.



# తిరుపతి గంగమ్మకు కేంద్రమంత్రి పాటిల్ సారె

**తిరుపతి,జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పంచాయతిరాజ్‌శాఖ సహాయ మంత్రి కపిల్ మౌరేశ్వర పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించారు. తిరుపతి పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతిజిల్లా బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, న్యాయవాది రాజశేఖర్, కవిత, చంగారెడ్డి, మస్తాన్‌తో కలిసి పట్టు వస్త్రాలు, పండ్లు, పూలతో సారెను తలపై పెట్టుకుని భక్తితో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆలయ చైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య, అర్చకులు స్వాగతం పలికి సారెను గంగమ్మకు సమర్పించారు. అనంతరం గంగమ్మకు కుంకుమ అర్చన చేయించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెయ్యి సంవత్సరాల క్రిందటనుంచే గంగమ్మ మహిమాన్వితమైన దేవత అని, అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం మనసు సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.



# మన పిఎస్ఎల్‌వి ద్వారా మరోసారి సింగపూర్ ఉపగ్రహ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కమర్షియల్ లాభాల కోసం విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచే ప్రయోగిస్తున్నారు. ఈనెల 30న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్న ఏడు ఉపగ్రహాలు కూడా విదేశాలకు చెందినవే. అయితే ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను ఇటీవల ఇస్రో ఎక్కువగా ప్రయోగిస్తోంది. ఆ దేశ ప్రయోజనాల కోసం మనం ప్రయోగిస్తున్న ఉపగ్రహాలు కొన్ని చిన్నవి, మరికొన్ని పెద్దవి ఉంటున్నాయి. ప్రస్తుతంప్రయోగిస్తున్న ఏడింటిలో డిఎస్-ఎస్ఎఆర్ ఉపగ్రహం ఒక ప్రత్యేకత గలది. అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో చేరి ఈ ఉపగ్రహం తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుంది. ఈ ఉపగ్రహంలోని సోలార్ ప్యానళ్లు విచ్చుకున్న తర్వాత అంతరిక్షంలో పరిభ్రమణం చెందే దృశ్యాలను సింగపూర్ వారు డిజిటల్ టెక్నాలజీతో ఇప్పటికే విడుదల చేశారు. గొడుగు లాంటి ఆకారంలో ఉన్న ఈ ఉపగ్రహం పరిభ్రమణం కూడా అత్యంత ఆసక్తిగా ఉంటుందని ఈ ఛాయాచిత్రాల ద్వారా తెలుస్తుంది.

# ఒకేరోజు రెండు రాజకీయ ప్రారంభోత్సవాలు

## ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో బడుగు, బలహీన వర్గాల కోసం పాదయాత్రలు, పార్టీలు

**తడ, జులై 23 ప్రభాతవార్త:** ఒకేరోజు రెండుచోట్ల బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్రంలో రాజకీయ ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇవి రెండు ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాల వారు ఏర్పాటు చేయడం విశేషం. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ ప్రజా సింహగర్జన పేరుతో నూతన రాజకీయ పార్టీని స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని సమీపంలో గుంటూరు వద్ద పార్టీ ఆవిర్భావ సభను ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఇదిలావుంటే రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అందరికీ తెలిసిన విజయకుమార్ ప్రస్తుతం తిరుపతి జిల్లా తడలో బడుగు, బలహీన వర్గాల బాగు కోసమంటూ పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ రెండు కార్యక్రమాలు ఒకేరోజు ప్రారంభంకావడం, దాదాపు లక్ష్యం కూడా ఒకటే కావడం విశేషం. ఇందులో తడలో జరిగిన కార్యక్రమాన్ని ఐక్యతా విజయపథంగా పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో 30 సంవత్సరాలకు పైగా డిప్యూటీ కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్, రాష్ట్రస్థాయి కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసిన ఉన్నత అధికారి విజయకుమార్ తడ టు తునిల మధ్య పాదయాత్ర ప్రారంభించారు. ఐక్యత ద్వారా బలం వస్తుంది, బలం ద్వారా బేరమాడే శక్తి వస్తుంది, బేరమాడే శక్తి ద్వారా అధికారం వస్తుంది.. అంటూ పేదలు, నిరుపేదలు, యువత, మహిళలు, విద్యావంతులు, రైతులను కలుపుకొని పోతామని ఈ విజయపథంలో పలువురు పేర్కొన్నారు.
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఐక్యత విజయరథం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా, కలెక్టర్‌గా గతంలో పనిచేసిన విజయకుమార్ తడ నుంచి తుని వరకు ఆదివారం పాదయాత్రను ప్రారంభించారు. ఐక్యత విజయరథం ఆవిష్కార సభ పేరుతో తడ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్న ఈ సభలో విజయకుమార్ ప్రసంగించారు. తాను ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మహిళాభివృద్ధికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు తీసుకొచ్చానని, మహిళలకు ఆసరాకల్పించి వారి అభివృద్ధికి సహాయపడినట్లు చెప్పారు. బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి తడ వంటి మారుమూల ప్రాంతాలలోనూ సంక్షేమ కార్యక్రమాలను విరివిగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే తడ నుంచి తాను పాదయాత్ర ప్రారంభించినట్లు విజయకుమార్ పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యాలతో పేదరికం నిర్మూలన అవుతుందని, వీటిని పూర్తిగా ఉచితంగా అందుకున్నప్పుడే పేద బడుగు, బలహీన వర్గాల వారు అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. మద్యం తాగడం వంటి మానసిక వ్యసనాల నుంచి బయటపడి తాము బాగుపడే విధానాలను బడుగు, బలహీన వర్గాల వారు ఆచరించాలన్నారు. బానిసత్వం నుంచి బయటపడి తనతో కలిసి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తానని విజయకుమార్ చెప్పారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా జైభీమ్ నినాదాలతో తన యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఐక్యత విజయపథం కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన విజయశ్రీ, కర్నూలు జిల్లాకు చెందిన డాక్టర్ గోపీనాథ్, అంబేడ్కర్ సేవాసమితికి చెందిన త్యాగరాజ్, జగద్ ప్రకాష్, కడియం సాంబశివుడు, శంకర్‌రావు, రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం జాతీయ రహదారిపై వీరి పాదయాత్ర కొనసాగింది.




ఆదివారం తడలో జరిగిన ఐక్యతా విజయపథం ఆవిష్కార సభలో మాట్లాడుతున్న విజయకుమార్

## రాష్ట్ర ప్రణాళిక సొసైటీ సిఇఒగా గిరిజా శంకర్‌కు

# అదనపు బాధ్యతలు అప్పగింత

**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక సొసైటీ ముఖ్య కార్యనిర్వహాక అధికారి(సీఈవో)గా రాష్ట్ర పన్నుల శాఖ ప్రధాన కార్యదర్శి గిరిజాశంకర్ అదనపు బాధ్యతలపై నియమితులయ్యారు., ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రణాళిక సొసైటి సీఈవో విజయకుమార్ విశ్రాంత ఐఏఎస్ వ్యవహరించారు. ఇటీవల విజయకుమార సామాజిక చైతన్య ఉద్యమాల దిశలో పని చేసేందుకు, ఆయా వర్గాలను జాగృతం చేసేందుకు నిర్ణయించుకున్నారు. దాంతో ఆయన పదవికి రాజీనామా చేసారు. ఈ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. ఆయన స్దానంలో అదనపు బాధ్యతలపై గిరిజా శంకర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రణాళిక సొసైటీ ముఖ్య కార్యనిర్వహాక అధికారి(సీఈవో)గా పని చేసిన విజయకుమార్ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితు ఐఎఎస్ అధికారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. అందుకే ఆయన రిటర్ అయినప్పటికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న విజయకుమార్ సామాజిక సేవారంగాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ అంశాలపైనే ఆయన తుని నుంచి పాదయాత్ర చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం!

# సీమలో ముగిసిన రైల్వే విద్యుదీకరణ తనిఖీలు

## 25న గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెర డబ్లింగ్ మార్గంలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు..



**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త :** సీమాంధ్రలో, దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలోని గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుతకల్లు-డోన్ సెక్షన్‌లోని గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెరల మధ్య విద్యుదీకరణ పనులు పూర్తి కావడంతో రైళ్ల నిర్వహణ చేపట్టేందుకుగాను ఆదివారం సంబంధిత ఉన్నతాధికారులు విస్తృతంగా ఎలక్ట్రికల్ ఇన్స్‌సెక్షన్ ఆఫ్ జనరల్ (ఇఐజి) తనిఖీలను నిర్వహజంచారు. గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య కొత్తగా నిర్మించిన 4.5 కిలోమీటర్ల ద్వియాంశిక (బై డైరెక్షన్) రైలు మార్గంతోపాటు, మల్లప్పగేట్-మద్దికెరల మధ్య నూతనంగా నిర్మించిన 7.2 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంపై వెరసి మొత్తం 11.7 కిలోమీటర్ల మేర నిర్మించిన విద్యుత్ రైలు మార్గాన్ని జోనల్ ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పిడి మిశ్రా, సిఇడిఇ ఇహెచ్ సంజయ్‌రెడ్డి, సిఇఎల్ఇ దౌర్యా, సిఎంపిఇ డీజిల్ ధర్మేంద్రకుమార్, సిఇఇ గోపాల్, గుంతకల్లు అదనపు డిఆర్ఎం సుధాకర్ తదితరులు ప్రత్యేక వాహనాల్లో పూర్తి అయిన విద్యుదీకరణ పనులో లోటుపాట్లను పరిశీలించడంతోపాటు, వేగ నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహించారు. ఈ తనిఖీలు కార్యక్రమంలో సీనియర్ డిఇలు సుదర్శన్ రెడ్డి, వీరయ్య, గంగరాజు సీనియర్ డిఎంఇ డీజిల్ మంగాచార్యులు, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొనానరు.

**25న, రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు :**
కేంద్ర పౌర విమానయాన శాఖ సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా ఈ నెల 25న, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించనున్నారు.
గుంటూరు- గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో తాజాగా పూర్తి అయిన గుంతకల్లు- మల్లప్పగేట్-మద్దికెరల మధ్య పూర్తి అయిన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గాలను ఈ సందర్భంగా ఆయన విస్తృతంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# శ్రీవారి ఆశీస్సులు అందరిపై కలగాలి

## హైకోర్టు తాత్కాలిక సిజె జస్టిస్ దుర్గాప్రసాదరావు

**తిరుమల, జులై 23ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. తోలుత ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# పుణ్యక్షేత్రం భక్తుల శివనామస్మరణతో పునీతం

## సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, జులై 23 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యతఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధి వీధిలోని మూడవ, నాల్గవ గేట్‌వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకుసంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి. అయితే దళారులుఅడ్డదారుల్లో తీసుకెళ్లె వారికి ఎలాంటి ఆంక్షలు వర్తించవు అన్నట్లు మారింది. రూ.200దర్శన టిక్కెట్లు 1583 రూ.50ల టిక్కెట్లు 749 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2847 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1203, రూ.1500ల టిక్కెట్లుతో 321మంది., రూ.2500ల టిక్కెట్లు 271, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 71 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 84 మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకం 21. రికార్డుస్థాయిలోనిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

# రాష్ట్రంలో మెడికల్, డెంటల్ పీజీ కోర్సుల్లో కన్వీనరు కోటా సీట్లలో ప్రవేశానికి ఆహ్వానం

**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్,డెంటల్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి కన్వీనరు కోటా కింద అందుబాటులో ఉన్న మెడికల్‌లో ఎండి/ఎంఎస్ పీజీ కోర్సులకు,డెంటల్‌లో సీట్లుకు ప్రవేశానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసారు. నీట్‌లో పీజీలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 31వ తేది సాయంత్రం 6గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని విజయవాడలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి మీడియాకు విడుదల చేసిన సమాచారంలో తెలిపారు. జనరల్ కేటగిరి అభ్యర్దులకు 291 కటాఫ్ మార్కులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ కేటగిరి అభ్యర్దులకు 257అన్‌రిజర్వుడు కేటగిరిలో 274 కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు.
ఈ పరిధిలో ఉన్న వారు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇందుకు సంబంధించిన ఏమైనా సందేహాలుంటే వారు 89787 80501, 79977 10168కు ఫోన్ చేసి తెలుసుకోవడానికి వీలు కల్పించారు. టెక్నికల్ అంశాలకు సంబంధించి 74165 63063, 74162 53073 నెంబర్లుకు ఫోన్ చేయవచ్చును. ఫీజు చెల్లింపుకు సంబంధించి సమస్యలుంటే 83338 83934 నంబరుకు ఫోన్ చేయ వచ్చు. నీట్, ప్రభుత్వ నిబంధనలను అనుసరించే అడ్మిషన్లు ఉంటాయని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి స్పష్టం చేసారు.

# బైజూస్ కంటెంట్‌కు ఎవరు డబ్బు కడతారు?: పవన్

**విజయవాడ, జులై23, ప్రభాతవార్తప్రతినిధి:** జెఎస్పీ అధినేత పవన్‌కల్యాణ్ తన ట్విటరు ఖాతా వేదికగా ఏపీ ప్రభుత్వంపై పలు విమర్శలు సందిస్తున్నారు. తాజాగా ఆదివారం ఆయన విద్యాంశాలకు సంబంధించి ఆరోపణలు చేసారు. ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలు తెచ్చినట్లు చెప్పుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ కంటెంట్ లోడ్ చేసిన ట్యాబ్‌ల కోసం దాదాపు రూ.580 కోట్లు ఖర్చు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్యాబ్ విలువ రూ.18 వేల నుంచి రూ.20వేల వరకు ఉంటుంది. బైజూస్ సీఇవో రవీంద్రన్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా 8వ తరగతి విద్యార్దులకు ఉచితంగా కంటెంట్ లోడ్ చేసి ఇస్తామని అంగీకరించారు. వచ్చే ఏడాది మళ్లీ ప్రభుత్వం రూ.580కోట్లు ఖర్చు చేసి ట్యాబులు కొననుందా ? అని ట్విటరులో పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
జైజూస్ కంటెంట్ కోసం వచ్చే ఏడాది నుంచి ఖర్చు ఎవరు భరిస్తారు?, కంపెనీ వారు ప్రతి ఏడాది ఉచితంగా ఇస్తారా?, ఈ విషయంలో క్లారిటీ లోపించింది. 8వ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తారని ప్రభుత్వం చెప్పింది, అయితే బైజూస్ సంస్థ మాత్రం ఎక్కడా ఇప్పటి నుంచి ఏటా ఉచితంగా కంటెంట్ ఇస్తామని చెప్పలేదు, ఒకవేళ కంపెనీ ఈఖర్చు భరించలేక పోతే ఆఖర్చు ఎవరు భరిస్తారు, ప్రభు త్వమా?, విద్యార్థులా! అని పవన్ అడిగారు. 8వ తరగతి విద్యార్దులు 9వ తరగతికి వస్తే వారి పరిసివితి ఏమీటన్నారు. ఆ తరగతి కంటెంట్ ఖర్చు ఎవరు భరిస్తారు. బైజూస్ సంస్థ ఏ మాధ్యమంలో, ఏలా సీలబస్ అందజేస్తారన్నారు. ఏ ప్రామాణికం తీసుకుంటారన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు

## నేటి నుంచి పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధజంచిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున, ఈ డివిజన్లలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :**
కాచిగూడ-నిజామాబాద్-యారిగూడల మధ్య తిరిగే నెంబర్ 07596, 09759, 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- విల్లుపురం-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07581, 07660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి (ఈ నెల 24 సోమవారం) నుంచి ఈ నెల 30 వరకు, అలాగే నిజామాబాద్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**
డోను నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు ముద్ఖేడ్-నిజామాబాద్-ముద్దేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.
విల్లుపురం- తిరుపతి- విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 06854/53 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 26, 27, 30 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్ వెళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే రెండు గంటల ఆలస్యంగాను, ఈ నెల 25న కర్నూలు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు నిర్ణీత సమయం కంటే గంటన్నర ఆలస్యంగా బయల్దేరుతాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేము.

-హార్స్

# దశాబ్దాల పోరాటంతో 'స్వయంప్రతిపత్తి'

శ్రీలంకలోని తమిళులకు అధికారంలో భాగస్వాములయ్యే అవకాశం, స్వేచ్ఛగా జీవించే హక్కులు వంటి వాటిని కల్పించడంతోపాటు అధికార వికేంద్రీకరణకు తావిచ్చే 13వ రాజ్యాంగ అధికరణం అమలుకావాలని బలంగా విశ్వసిస్తున్నారు. సుమారు మూడున్నరదశాబ్దాలుగా ఈ ప్రత్యేక ప్రతిపత్తి అధికరణాన్ని అమలుచేస్తామని చెపుతున్న శ్రీలంక ప్రభుత్వాలు ఇప్పటికీ అక్కడి తమిళులకు స్వేచ్ఛ ప్రసాదించలేదు. తమిళులకు మరింతగా అధికారాలు సంక్రమింప చేయడంలో రాజపక్ష కుటుంబమే జాప్యం చేసిందని చెప్పాలి. సైనిక చర్యలకు పాల్పడి ఆనాటి రక్షణమంత్రి గోటబయ రాజపక్ష నేతృత్వంలోనే భారీ ఎత్తున అణిచివేతకు పాల్పడ్డారు. 2009 నాటి నరమేధంలో సుమారు లక్షమందికిపైగా అక్కడి తమిళులు చనిపోయారు. ఆనాటి భయంకర దృశ్యాలు, అరాచకం, శ్రీలంక సైనికుల హింస వంటివి ఇప్పటికీ వారు మరిచిపోలేదు. తమిళులకు ప్రత్యేకప్రతిపత్తిని కల్పించే పోరాటంపై ఉక్కుపాదంమోపారు. అంతర్జాతీయంగా ఉన్న శ్రీలంక తమిళుల వారసులు సైతం గొంతెత్తి నినదించారు. అయినా కూడా ఐక్యరాజ్యసమితి మార్గనిర్దేశనం మేరకు ఆనాడు శ్రీలంకలోకి భారతశాంతి పరిరక్షకదళం కూడా వెళ్లింది. ఏదిఏమైనా ఆనాటి ఊచకోత గుర్తులు మరిచిపోయేందుకు వీలుగా తమిళులకు అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామంటూ నాటి పాలకులు చెప్పుకొచ్చారు. 1987లో ఈ ఒప్పందం జరిగింది. 36 ఏళ్ల నుంచి ఈ ఒప్పందం అమలు కావడంలేదనే చెప్పాలి. రాజకీయంగా తమిళుల డిమాండ్లను పరిష్కరించడం, ద్వీపకల్ప దేశంలోని తమిళులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ వంటివి ఈ అధికరణంలో పొందుపరిచారు. ఇందుకోసం శ్రీలంక రాజ్యాంగానికి 13వ సవరణను కూడా తెచ్చారు. అయినా ఇప్పటికీ ఈ ఒప్పందం అమలుకాలేదు. సరికదా మొత్తం రద్దుచేయాలని ఓపక్క లంకేయులు పట్టుబడుతుండటం గమనార్హం. తమను ద్వితీయశ్రేణిపౌరులుగా పరిగణించడం, హింసావాదంతో అణిచివేతకు గురవుతున్నట్లు ఇప్పటికీ శ్రీలంక తమిళులు పేర్కొంటున్నారు. దశాబ్దాలుగా లక్షలమంది ఈ స్వయంప్రతిపత్తికోసం ప్రాణత్యాగం చేసినా ఇప్పటికీ అమలుకు రాకపోవడంపై సింహళ తమిళులు ఆక్రోశంతో ఉన్నారు. భారత్ శ్రీలంక ఒప్పందాన్ని అమలుచేస్తామని పాలకులు ప్రకటనలు చేస్తున్నా ఇప్పటికీ జాప్యం జరుగుతూనే ఉంది. సరికదా పూర్తిస్థాయిలో ఇప్పటికీ అమలుకు రాలేదు. ఆనాటిప్రధాని రాజీవ్‌గాంధీ, అప్పటి శ్రీలంక అధ్యక్షుడు జెఆర్ జయవర్ధనేలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. భారత్‌తోపాటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుంచి స్వాతంత్య్రం పొందిన శ్రీలంకలోకూడా 200 ఏళ్లనుంచి తమిళులు నివసిస్తున్నారు. దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో రాజకీయ స్వయంప్రతిపత్తి ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 13వ సవరణద్వారా ప్రాదేశిక మండళ్ల వ్యవస్థ వస్తుంది. వివిధ మతాలకు అనుగుణంగా అధికారాలు బదలాయింపు జరుగుతుంది. పోలీస్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, హౌసింగ్, ఫైనాన్స్ రంగాల్లో మొత్తం ఈతొమ్మిది ప్రాదేశిక మండళ్లకు ప్రత్యేక ప్రతిపత్తి లభిస్తుంది. కేవలం తమిళులేకాదు సింహాళీయులు మెజార్టీ ఉన్న ప్రాంతాల్లో కూడా జరుగుతుంది. తమిళభాషను అధికారభాషగాను, ఆంగ్లభాషను లింక్ భాషగాను చేర్చాలని కూడా ఈ అధికరణం చెపుతోంది. ఉత్తర, తూర్పు మండళ్లు విలీనమై ఈశాన్య ప్రాదేశిక మండలిగా వచ్చింది. అయితే సుప్రీంతీర్పుతో వీటిని మళ్లీ వేరుచేసారు. ఈ 13వ అధికరణాన్ని మెజార్టీ సింహాళీయులు, ఆపార్టీల నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. శ్రీలంక సార్వభౌమత్వాన్ని ఈ అధికరణం దెబ్బతీస్తుందని చెప్పారు. పోలీస్ అధికారాలు లేకుండా ఇతరత్రా ఇచ్చేందుకు ముందుకువస్తే తమిళులు వ్యతిరేకించారు. సింహళ పార్టీలు ఈఅధికరణాన్ని రద్దుచేయాలని ఇప్పటికీ డిమాండ్ చేస్తున్నాయి. శ్రీలంకలోని శతాబ్దాలుగా ఉంటున్న తమిళులు తమకు న్యాయం, సమానత్వం, సుస్థిరశాంతి, వ్యక్తిగత హుందాతనంతో జీవించాలని కోరుతున్నారు. ఇందుకు 13వ అధికరణమే మేలని చెపుతోంది. గత మూడేళ్లుగా భారత్‌కూడా శ్రీలంకను 13వ అధికరణం అమలు చేయాలని కోరుతోంది. ఇపుడు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కూడా భారత ప్రధాని మోడీ ఈ అధికరణం అమలుచేసి తమిళులకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని కోరారు. శ్రీలంక సంక్షోభంలో వెన్నంటి భారత్ నడిచిన సంగతి తెలిసిందే. ఆర్థికసాయం, రుణాలపై కొనుగోళ్లకు గ్యారంటీ వంటివాటిని ఇవ్వడంతో శ్రీలంక సంక్షోభం నుంచి కోలుకోగలిగింది. మరోవైపు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీతో ఇపుడు ఆర్థిక పునర్ వ్యవస్థీకరణతో శ్రీలంక ముందుకువెళుతోంది. వీటన్నింటికీ మూలస్తంభంగా భారత్ నిలిచిందని సింహాళీయులు ఒప్పుకుని తీరాల్సిందే. వాస్తవానికి ఇపుడు శ్రీలంక రుణభారంలో సగానికిపైగా చైనాకే చెల్లింపులు చేయాల్సి వస్తోంది. హంబన్‌తొట్టయి ఓడరేవును ఆధునీకరణ పేరుతో లీజుకిచ్చి చైనాకు రెడ్‌కార్పెట్ వేసింది. ఇపుడు ఆనాటి పాలకుల లోపభూయిష్ట నిర్ణయాలకే ప్రజలు మూల్యం చెల్లించారు. వీటినుంచి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు సుదీర్ఘ అనుభవంఉన్న రణిల్ విక్రమ్‌సింఘే భారత్‌తో సత్సంబంధాలను మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. అందువల్లనే 13వ అధికరణాన్ని యధావిధిగా అమలు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. అయితే సింహాళీయుల నుంచి వస్తున్న వ్యతిరేకతను సర్దుబాటు చేసుకోవడంలోనే ఇపుడు రణిల్ సామర్థ్యం వెల్లడవుతుంది. మొత్తం మీద భారత్ జోక్యంతో ఇపుడు శ్రీలంకలోని తమిళులకు ప్రత్యేకప్రతిపత్తి ఏర్పడుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### కనీస సౌకర్యాలు కల్పించాలి!

ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వెళ్లే సుబేదారు గంజు ఎక్స్‌ప్రెస్‌రైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు ముప్పయి అయిదు గంటలపాటు సాగే ఈప్రయాణంలో రైల్‌లో కిచెన్ సెంటర్ లేకపోవడంతో టీ, కాఫీ, టిఫిన్, భోజనం లేకుండా ప్రయాణికులు వెళ్లే పరిస్థితి ఉంది. మంచినీటి బాటిళ్లు కూడా దొరకని పరిస్థితి. అదే విధంగా స్పెషల్ ట్రైన్ అయిన ఈ రైలుఖచ్చితంగా సమయపాలన పాటించకుండా ఆలస్యంగా బయలుదేరడమే గాక ఆగిన చోట గంటలపాటు నిలిపివేరే రైళ్లను పంపడం ప్రయాణికులు నానా యాతన పడుతూ ఎందుకు ఎక్కాము బాబోయ్ అనే ఫీలింగ్ కులుగుతుంది. రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా రైళ్ల నడపడంవల్ల శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారు. ఇకనైనా ట్రైన్‌లో అన్ని వసతులు కల్పించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అన్ని విపత్తులకు మానవుడే కారణం!

భూమ్మీద మనిషితో సహజీవనం చేసే జీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి. గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులు అంతరించేదశలో ఉన్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు, ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్‌వ్యర్థాలు, జంతువుల అక్రమ వ్యాపారంవరకూ అన్నీ పర్యావరణానికి హానిచేస్తూనే వస్తున్నాయి. జీవులను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. మోసగాళ్లు ముఖ్యంగా ఇటువంటి మోసాలకు వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటి వద్ద నుండే పని చేసుకుంటూ జీతం తీసుకోండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మనఅకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. అజ్ఞాత వ్యక్తులు పంపించిన లింకులు తెరవరాదని ప్రజలందరినీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి అవగాహన కల్పించాలి.

-కె.రామరావు, నల్గొండజిల్లా

### నాణ్యమైన సేవలు అందించాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్‌చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగినకొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు. ఇటువంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చూడాలి.

-డి. మోహన్, శ్రీకాకుళంజిల్లా

### బకాయిలు చెల్లించేదెప్పుడు?

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువులధరలు గతరెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలుగత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

### నీటి కాలుష్యాన్ని నివారించాలి

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకివదులుతున్నారు. దానివల్ల అనేకప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి!

*రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం, అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి.*



మేకిరి దామోదర్

ప్రజారంజక పాలన అనేది ఒక గొప్ప బాధ్యతతో కూడిన నైపుణ్యం. అందులో ఆరితేరితేనే ప్రజలు ఇచ్చిన అధికార పీఠానికి సార్థకత చేకూర్చిన వారవుతారు. పాలకుడిగా ప్రజలు మోస్తున్నా.. ప్రజలందరినీ తాను మోయాలి. లేకుంటే అధికార పీఠం నుండి పడదోయడం తప్పదు. పాలితుల రక్షణ బాధ్యతలకై కష్టనష్టాల్లో కన్నతండ్రి ఎలా తోడుగా ఉంటాడో, బిడ్డ ఏడ్పు విని తల్లి ఎలా పరుగెడుతుందో ప్రజలు ఆపదల్లో ఉన్నప్పుడు పాలకులు అలా పరుగెత్తాలి. వారే నిజమైన ప్రజాసేవకులు. ప్రజా పాలకులకు మంచి పేరు ప్రతిష్టలు రావాలన్నా, అప్రతిష్ట రావాలన్నా? వారి చేతుల్లోనే ఉంది. నిజాయితీపరులను గౌరవిస్తూ అవినీతిపరులను శిక్షిస్తూ ప్రజలను రక్షిస్తూ ప్రజారంజక పాలన అందిస్తూ శ్రేయో రాజ్యాన్ని నిర్మించాల్సి ఉంటుంది. కానీ నేడిప్పుడు పాలకులు గిట్టనివారైన, మాట వినని వారైనా ప్రశ్నించే వారిపై కఠిన చట్టాలతో శిక్షలు వేస్తూ, దండిస్తూ చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారు. తమకు ఇష్టమైన వాళ్ల ఎన్ని తప్పులు, ఎంత అవినీతి చేసినా క్షమించి వదిలేయడం, వారిని చూసి చూడనట్లు ఉండడం జరుగుతుంది. గిట్టనివారు చిన్నతప్పు చేసినా పెద్దపెద్ద శిక్షలు విధించడం లాంటి చర్యల వల్ల మంచి పాలకులు కాలేరు. దీనికితోడు అపకీర్తిని తెచ్చిపెడుతుంది. ప్రజాపాలన అంటే కల్లబొల్లి మాటలు, ఆచరణకాని హామీలు, అరచేతిలో స్వర్గం చూపడం కానేకాదు. పారదర్శకమైన ఆచరణ. అవినీతి, బంధుప్రీతి లేని సచ్ఛీల పాలకులనే ప్రజలు రక్షిస్తారు. లేకుంటే ఎంతటి సమర్థుడైన పాలకుడైనా ప్రజావ్యతిరేక హోరులో కొట్టుకపోక తప్పదు. మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు చేరువవుతున్న వేళ దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో 38 పార్టీలు, ఇండియా కూటమిలో 26 పార్టీలు చేరాయి. మన దేశంలో బహుళ పార్టీ పాలన విధానంలో రాజకీయ పార్టీలు వస్తూంటాయి, పోతుంటాయి. కానీ ఈ దేశంలోని ప్రజల కోసం ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగ బద్ధంగా పాలన అందిస్తూ ప్రజాసంక్షేమానికి రక్షకులుగా, కాపలాగా పాలకులు నిలబడాల్సి ఉంది. రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వ్యవస్థలను స్వేచ్ఛగా స్వతంత్రంగా పనిచేయనివ్వాలి. వారి స్వేచ్ఛకు ఆటంకం కల్పించరాదు. చట్టసభల్లో చేసే చట్టాలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చజరగాలి. ఏకపక్ష నిర్ణయాలు, మందబలంతో చట్టాలను ఆమోదించుకోవడం ఎంత మాత్రం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఏర్పడిన 'ఇండియా కూటమి' ఆ లక్ష్యానికి చేరుకుంటుందా! అని విశ్లేషకులు ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. స్వార్థపూరిత అస్థిర కూటమిలతో ఈ దేశానికి అవస్తే అంటున్న ఎన్డీయేను చూస్తున్నారు. నూతన పార్లమెంట్ భవనంలో కొలువు తీరుతున్న వేళ ఇరుకూటముల ప్రవర్తన,



పనితీరును ప్రజలు ఆసక్తిగా వింటుంటారు. రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తుంటారనే విజ్ఞతతో మెలగండి. జులై 20 నుంచి మొదలై ఆగస్టు 11 వరకు జరిగే వర్షాకాల పార్లమెంటు సమావేశాలు 17 రోజుల పనిదినాల కార్యకలాపాలు జరగనున్నాయి. ఇందులో ఆరు పాత బిల్లులతోపాటు 31బిల్లుల జాబితాలను కేంద్ర ప్రభుత్వం సిద్ధంచేసినట్లు తెలుస్తుంది. ఈ బిల్లులతోపాటు అనేక ప్రజా సమస్యలపై ఎన్డీయే, ఇండియా కూటములు అస్త్రశస్త్రాలతో పార్లమెంటులో ఒకరినొకరు నిలదీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ రెండు కూటములు ప్రజామన్ననను పొందడం కోసం రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఒకరిపై ఒకరు పరస్పరం దూషించుకుంటూ ఇరకాటంలో పెట్టేలా వ్యూహ ప్రతివ్యూహాలు, పథక రచనలతో తలమునకలై ఉన్నారు. ప్రధానంగా మణిపూర్ మారణకాండ, ఢిల్లీ ఆర్డినెన్స్, ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి), ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, మహిళా రిజర్వేషన్ల బిల్లు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, రైల్వే భద్రత, అతివృష్టి, అనావృష్టులు, సరిహద్దుల్లోని పరిస్థితుల వంటి అనేక ఇతర అంశాలను చర్చకు వచ్చేలా చూడాలని 'ఇండియా' కూటమి భావిస్తుంది. వీటిని అన్నింటిని తిప్పికొడుతూ అధికార దర్పంతో ఇండియా కూటమిని ఇరకాటంలో పెట్టడానికి పాలకపక్షం సిద్ధమవుతుంది. అంతేకాకుండా గతంలో రాజకీయ కూటముల విఫల చరిత్రను ఏకరువు పెడుతూ, తామే ఈ దేశానికి సమర్థవంతమైన పాలన అందించగలమని, ఈ పార్లమెంటు సమావేశాలను వేదికగా అధికార ఎన్డీయే కూటమి శతవిధాలా ప్రయత్నిస్తుంది. రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం, అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి. మొన్ననే 75 ఏళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ ఈ దేశంలో సమస్త అవ్యవస్థలను ఎవరు బాగుచేయలేకపోతున్నారు. ప్రపంచం లో ఏ రంగాన్ని చూసినా అన్నింటా అధమస్థానంలోనే ఉంటున్న ది మనదేశం. నిజం కాదా! అంతేకాదు మన పొరుగు దేశాలైన మనకన్న చిన్నదేశాల కంటే మనం సమానత్వం, ప్రజాస్వామ్యం, మహిళా స్వేచ్ఛ, ఆర్థికంగా, మత సామరస్యతలోనూ ఇలా ఏ రంగంలోనైనా, ఏ వ్యవస్థలోనైనా స్వేచ్ఛ, సమానత్వంలో మన దేశం దిగజారిపోవడంపై ఈ పార్లమెంటు సమావేశాలలో రెండు కూటములు, ఎన్డీయే, ఇండియాలు ప్రజాసమస్యలపై చర్చజర పాలి. రాజకీయాలకతీతంగా ప్రజాసమస్యలే అజెండాగా చర్చజరిగి ప్రజారంజక చట్టాలు రావాలి. అవి క్షేత్రస్థాయిలో రాజకీయాలకు అతీతంగా అమలుజరిగి సమ్మిళిత అభివృద్ధి సాధించబడాలి. కులాలు, మతాలు, ప్రాంతాలు లింగపరంగా వివక్ష చూపుతూ భావోద్వేగాలు, ఆత్మగౌరవాల్ని రెచ్చగొట్టే ఓటు బ్యాంకు రాజకీయాలు ఎంతమాత్రం ఏ కూటమికైనా మంచిదికాదు. ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల ధన, మాన, ప్రాణ త్యాగాలకు ఇచ్చే గౌరవం ఇదేనా! ఆనాటి సమర యోధుల త్యాగాల స్ఫూర్తితో నేటి ఈ సమాజం గుణపాఠం ఎంతో నేర్చుకోవాల్సిందే. ఒక్కసారి ఆలోచించండి నేటి ప్రజాప్రతినిధుల్లారా. ●

# నాణ్యమైన న్యాయానికి మరోమెట్టు!



తడకమళ్ల మురళీధర్

న్యాయసేవల చట్టం 1987 నవంబర్ 9,1995 నుండి అమల్లోకి తీసుకురాబడింది. ఈ చట్టానికి అనుగుణంగా జాతీయస్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, రాష్ట్ర స్థాయిలో స్టేట్‌లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఏర్పడ్డాయి. అదే విధంగా జిల్లా, మండల/తాలూకా స్థాయిల్లో న్యాయసేవల ఆథారిటీలు పనిచేస్తున్నాయి. సుప్రీం కోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి జాతీయస్థాయిలో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, రాష్ట్ర హైకోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, ప్రధాన జిల్లా జడ్జి జిల్లాస్థాయి ఛైర్మన్‌గా, ఆయా మండల/తాలూకాల్లోని సీనియర్ జడ్జి మండల స్థాయి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ చట్టం ముఖ్యఉద్దేశ్యం అందులో నిర్వచించబడిన అర్హతగల అభ్యర్థులకు ఉచిత న్యాయ సేవలను అందించడం ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాలపై అవగాహన కల్పించడం, కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లను నిర్వహించి న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గించడం. కేసుల సత్వర పరిష్కారం కోసం, అర్హతగల కక్షిదారులకు ఉచిత, నాణ్యమైన సహాయం అందించే దిశగా నేషనల్ లీగల్‌సర్వీసెస్ ఆథారిటీ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేపడుతుంది. ఇంతకుముందు న్యాయవాదిని నియమించుకోవడానికి ఆర్థిక స్తోమతలేని నిందితుడికి క్రిమినల్‌కేసుల్లో ప్యానెల్ న్యాయవాదిని నియమించేవారు. ఆ విధంగా పార్ట్‌టైమ్‌గా నియమింపబడ్డ ప్యానెల్ న్యాయవాది తన ఇతర కేసుల మూలంగా ఏకాగ్రత చూపించకపోవడం, సాక్షుల విచారణ సందర్భంలో కోర్టు ముందు అందుబాటులో ఉండకపోవడం, తద్వారా నిందితుడు సత్వర న్యాయమే కాకుండా, నాణ్యమైన న్యాయం అందుకోలేక ఇబ్బంది పడేపరిస్థితి ఉండేది. ఈ సమస్యలను అధిగమించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీకొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టింది. జిల్లా కేంద్రంలోని పార్ట్‌టైమ్ ప్యానెల్ న్యాయవాదుల స్థానంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్



న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, సహాయ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ న్యాయవాది అనేపేర్లతో కాంట్రాక్టు పద్ధతిని పూర్తిస్థాయిలో నియమించారు. సెషన్స్‌కోర్టు, అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు, మేజిస్ట్రేట్ కోర్టుల్లో న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని నిందితులు కోరినట్లయితే క్రిమినల్ కేసుల్లో డిఫెన్స్ న్యాయవాదిగా వీరిని నియామకం చేస్తారు. ఇందుకు అర్హతలు వరుసగా పది సంవత్సరాలు, ఏడు సంవత్సరాలు, మూడు సంవత్సరాలపాటు క్రిమినల్ కేసులు చేసిన న్యాయవాదిగా అనుభవం ఉండాలి. ప్రధాన జిల్లా జడ్జితో కూడిన న్యాయమూర్తుల కమిటీ అర్హులైన న్యాయవాదుల నుండి దరఖాస్తులు స్వీకరించి మొదటగా రెండు సంవత్సరాలు పాటు కాంట్రాక్టు నియామకాలు చేస్తుంది. ఉద్యోగంలో వారి కొనసాగింపు పనితనం మీద ఆధారపడి ఉంటుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈపద్ధతి మొదటగా జిల్లా కేంద్రానికి మాత్రమే పరిమితం చేశారు. నియామకం ఉన్నన్ని రోజులువారు ప్రైవేటుగా సివిల్ లేదా క్రిమినల్ కేసులు చేయడానికి అనర్హులు. వీరు అరెస్ట్, రిమాండ్, బెయిల్, సాక్షుల విచారణ, తీర్పు, అప్పీలు, నకళ్లు తీసుకోవడం లాంటి అన్ని పనుల్లో నిందితుడికి తోడ్పడాలి. న్యాయసేవల కార్యదర్శి ఆదేశాల ననుసరించి కారాగారాన్ని సందర్శించి న్యాయవాదులను నియమించుకోలేని నిందితులకు తగిన విధంగా సహకరించాలి. చీఫ్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సంవత్సరంలో 15రోజులు, అసిస్టెంట్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది 12రోజులు మించి సెలవు తీసుకునే అవకాశం లేదు. జిల్లాకోర్టులో వీరికి సరైన ఆఫీసు రూములు ఇవ్వాలి. కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్, టెలిఫోన్, స్టేషనరీ, ఆఫీసు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేటు సౌకర్యంకల్పించాలి. కేసు విషయంలో క్లయింట్లతో సంప్రదింపుల కొరకు అవసరమైన క్యాబిన్ ఏర్పరచాలి. వీరి వేతనం జిల్లా కేంద్రం జనాభా ఆధారంగా ఏ,బి,సి అనే మూడు తరగతులుగా విభజించి గరిష్టంగా లక్ష రూపాయలు, కనీసంగా ఇరవైవేల రూపాయలుగా నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ వారు నిర్ణయించారు. సంబంధిత జిల్లాజడ్జి పరిశీలనలో డిఫెన్స్ న్యాయ వాది పనితనం ఉంటుంది. అది జవాబుదారీ తనాన్నిపెంచుతుంది. డిఫెన్స్ న్యాయవాది నిందితుడికి, కోర్టుకు అందుబాటులో ఉంటే, కేసుల విచారణలో వేగం పెరుగుతుంది. ప్రైవేట్ కేసుల భారం లేనందున కోర్టుముందున్న క్రిమినల్ కేసుల్లోనే ఏకాగ్రత ఉంటుంది. మరోవంక ఈ స్కీం కింద నియమించబడ్డ పేద న్యాయవాదులకు ఆర్థిక ప్రోత్సాహం, భద్రత భరోసా మాత్రమే కాకుండా క్రిమినల్ కేసుల్లో అనుభవం, విజ్ఞానం పెరుగుతుంది. ●

(రచయిత: జిల్లా జడ్జి (రిటైర్డ్))

# పవన్‌కు బిజెపి తత్వం బోధపడేనా?

కైలసాని శివప్రసాద్

ఈ నెల 18వ తేదీ ఢిల్లీలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే సమావేశానికి అందరూ ఊహించినట్లుగానే జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం అందింది. జనసేన తన మిత్రపక్షమే అని రాష్ట్ర, జాతీయ కమలదళం నేతలు పలు పర్యాయాలు బహిరంగంగా చెపుతున్నా జనసేనాని మాత్రం ఈ విషయంలో ఇప్పటివరకు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర, జాతీయ కమల దళం నొచ్చుకునే విధంగా పవన్ కళ్యాణ్ గతంలో అనేక పర్యాయాలు తనమాటలు, తన కార్యాచరణతో ప్రవర్తించారు. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఏకంగా బిజెపి అభ్యర్థిని కాదని టిఆర్‌యస్‌అభ్యర్థిని గెలిపించమని జనసేనాని పిలుపు ఇవ్వడం అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. అయినా బిజెపి రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో నిగ్రహంతో, అపారమైన పరిణితితో వ్యవహరించాయి. చిత్ర పరిశ్రమలలో పవన్ కళ్యాణ్‌కు అపారమైన అభిమానుల దండు ఉందనేది జగమెరిగిన సత్యం. అదేసమయంలో సినీ పరిశ్రమలో పవన్‌కు ఉన్న చరిష్మా ఎలాగైనా పార్టీకి ఉపయోగించుకోవాలనే బిజెపి నాయకత్వం జనసేనాని విషయంలో ఓర్పుతో వ్యవహరిస్తుంది అనిఎవరైనా అనుకుంటే అదివారి పొరపాటే. నరేంద్రమోడీ, అమిత్‌షాల నాయకత్వంలోని ప్రస్తుత బిజెపిమాట వినని ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్ లాంటి మహామహుల రాజకీయ భవిష్యత్తు ఏవిధంగా పతనమవుతుందో దేశ రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రాజకీయ నాయకునిగా పరిణితి చెందకపోవడం వలనే రాష్ట్ర, జాతీయ బిజెపి నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో ఉదాసీనంగా ఉన్నాయనేది నిర్వివాదాంశం. తాను ముఖ్యమంత్రి అవ్వకపోయినా పర్వాలేదు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై వై.యస్. జగన్ మోహన్‌రెడ్డిని మాత్రం 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలని జనసేనాని వ్యక్తిగతంగా తీవ్రమైన పట్టుదలతో ఉన్నారనేది బహిరంగ రహస్యం. అదే సమయంలో రాష్ట్రంలో కేవలం జనసేన, బిజెపి రెండు పార్టీల బలం జగన్‌ను ఓడించడానికి సరిపోవని, పవన్ కళ్యాణ్‌గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీని మళ్లీ బిజెపికి దగ్గర చేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలిసి 2024 ఎన్నికల్లో పోటీ చేసేటట్లు బిజెపి అగ్రనాయకత్వాన్ని ఒప్పించాలని పవన్ కళ్యాణ్ సర్వశక్తులు ఒడ్డడం గమనార్హం. ఈ విషయం పలుసభలలో పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పడం జగద్విదితం. ఈ విషయాన్ని బిజెపి జాతీయ అగ్రనాయకత్వానికి కూడా జనసేనాని స్వయంగా తేటతెల్లంచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. అశేషమైన అభిమానుల బలం కలిగిన ఒక రాష్ట్రపార్టీ అధ్యక్షుని స్థాయిలో ఉన్నవ్యక్తి తననుతాను తక్కువ చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ పంచన చేరుదామ్ మీరు రండి అని పిలవడం పవన్ కళ్యాణ్ పరిణితి లేని రాజకీయ పరిజ్ఞానం బిజెపి జాతీయ నాయకత్వానికి తేటతెల్లం అయింది. ఎన్నికల్లో తాము గద్దెనెక్కేందుకు పక్కపార్టీలను ఓడించాలనుకోవడం రాజకీయ పార్టీల సహజ లక్షణం. అందుకు పూర్తి వైవిధంగా జగన్ మోహన్‌రెడ్డిని ఓడించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి పీటంపై కూర్చోపెట్టేందుకు బిజెపి అగ్రనాయకత్వం ఒప్పుకుంటుందని జనసేనాని భావించడం ఖచ్చితంగా అది భ్రమే! చంద్రబాబునాయుడును బిజెపికి దగ్గర చేసేందుకు పవన్ కళ్యాణ్ తోపాటు అనేక మంది ప్రస్తుత, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఢిల్లీలో సర్వశక్తులు ఒడ్డుతున్నారనేది నిర్వివాదాంశం. అందులో భాగంగానే ఇటీవల అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబునాయుడు కలయిక ఏర్పాటుజరిగిందనడంలో ఎటువంటి సందేహంలేదు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్డీయే కూటమిలో లేకున్నా ప్రధాని నరేంద్ర మోడీతోపాటూ బిజెపి అగ్ర నాయకత్వానికి మిక్కిలి ప్రీతిపాత్రుడు అని నొక్కివక్కాణించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి జగన్‌మోహన్ రెడ్డి పార్టీ నాయకత్వంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎగువ, దిగువ సభలలో తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉంది. ఆ సమయంలో కేంద్రం తీసుకునే నిర్ణయాల వలన రాష్ట్రంలో తమపార్టీకి జరిగే చెడును కూడా జగన్‌లెక్కచేయడం లేదు. కనుక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని దూరం చేసుకుని చంద్రబాబు నాయుడుని అందలమెక్కిస్తే బిజెపికి వచ్చే లాభం ఏమీ ఉండదు అని బిజెపి అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో బిజెపి జనసేనలు తమ కార్యక్రమాలు స్వేచ్ఛగా చేసుకుంటూ ఉన్నాయి. గత చంద్రబాబు ప్రభుత్వంలో బిజెపి, జనసేన పార్టీలు మరింత దిగజారాయి. పొత్తుల వలన తమ పార్టీకి జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన బిజెపి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో బిజెపి సొంతంగా బలపడేందుకే పెద్దపీటవేస్తున్నట్లు తమ కార్యాచరణ ద్వారా ఇటీవల తేటతెల్లం చేసింది. అందులో భాగంగానే విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావలసిన రెవెన్యూలోటు నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో పాటూ రాష్ట్రానికి ఆర్థికంగా అనేక విధాలుగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలలో ప్రత్యేక హోదా విషయంలో బిజెపి జాతీయనాయకత్వం తీవ్రమైన అపకీర్తి మూటగట్టుకుంది. అందువలన ప్రత్యేకహోదా స్థానంలో ఇస్తామని చెప్పిన ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించిన నిధులు కూడా త్వరలో కేంద్రప్రభుత్వం విడుదల చేయనున్నట్లు ఇప్పటికే వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రత్యేకహోదా విషయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరిగిన వాస్తవ పరిస్థితితో పాటు తాము రాష్ట్రానికి ఇప్పటివరకు చేసిన, భవిష్యత్తులో చేయబోయే మేలును ప్రజలలోకి బలంగా పంపేందుకు వ్యక్తిగత చరిష్మా కలిగి సమర్థవంతమైన నాయకురాలిగా పేరుగడించిన దగ్గుబాటి పురందేశ్వరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా జాతీయ నాయకత్వం నియమించారనడంలో ఎటువంటి సందేహం లేదు. దేశంలోని వివిధ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాలే దీనికి నిదర్శనం. 12 సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న పవన్ కళ్యాణ్ ఈ విషయాలు గ్రహించలేకపోవడం ఆశ్చర్యకరం. చిత్రపరిశ్రమలలో తనకు ఉన్న అశేషమైన అభిమానుల బలాన్నిరాజకీయాల్లో తమపార్టీకిఅనుకూల ఓటు బ్యాంక్‌గా మలచుకోవడంలో పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు వైఫల్యం చెందారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ జనసేనాని సఫలీకృతులు కాలేకపోయారు. పవన్‌కళ్యాణ్‌కు బిజెపి అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వడం గమనార్హం. బిజెపి తనకుఇస్తున్న గౌరవం నిలబెట్టుకోవాలంటే అది ఖచ్చితంగా జనసేనాని చేతిలోనే ఉంది. కనుక ఇప్పటికైనా బిజెపి జాతీయ నాయకత్వం మనసెరిగి రాష్ట్రంలోని వాస్తవ రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన నిర్ణయాలు తీసుకుంటూ దీర్ఘకాలిక రాజకీయాలు చేస్తేనే పవన్ కళ్యాణ్‌కు రాష్ట్రంలో మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. ●

# మరోసారి ఢిల్లీకి యమున వరదముప్పు

## ప్రమాదకర స్థాయికి హాత్నికుండ్ బ్యారేజ్

## ఏడు రాష్ట్రాలకు వాతావరణశాఖ భారీ వర్షాల హెచ్చరిక



**న్యూఢిల్లీ, జులై 23:** దేశవ్యాప్తంగా ఎగువరాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ క్రమంలో దేశరాజధాని ఢిల్లీలో యమునా నదిప్రవాహం ఆదివారం మరోసారి ప్రమాదకరస్థాయిని దాటింది. 205.33 మీటర్లకు చేరింది. మరోసారి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వరదలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హత్నికుండ్ బ్యారేజినుంచి నదిలోకి నీటిని విడుదలచేసారు. దీనితోయమునా నదిలో నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీలోని వరద ప్రభావితప్రాంతాల్లో చేపడుతున్న సహాయక పునరావాస కార్యక్రమాలపై ఇది ప్రభావంచూపించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. హత్నికుండ్ బ్యారేజినుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్ల ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ లోతట్టుప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఢిల్లీమంత్రి అతిషీ వెల్లడించారు. గడచిన కొన్నిరోజులుగా నీటిమట్టం 205.02 మీటర్లుగా ఉంది. ఇపుడు హ్నికుండ్ బ్యారేజినుంచి నీటిని విడుదల చేయడంతో ఆదివారం ఉదయం 206.07మీటర్లకు చేరింది. మరోవైపు జులై 25వరకూ ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణశాఖ అంచనా వేసింది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; హరియాణా సహా యమునా ఎగువ పరీవాహక ప్రాంతాల్లోకురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు తలెత్తాయి. వరదలకారణంగా 27 వేలమందికి పైగా ప్రజలు తమ ఇళ్లను ఖాళీచేసారని సహాయకఅధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ ప్రాంతంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. గుజరాత్‌లోని దక్షిణగుజరాత్; సౌరాష్ట్ర ప్రాంతాలు, జునాగఢ్ ప్రాంతాలు పూర్తిగా వరద ముంగిట ఉన్నాయి. పట్టణప్రాంతాలు గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. గుజరాత్‌కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించింది. అలాగే పంజాబ్‌లోని 1485 గ్రామాల్లో భారీ వర్షాల ముప్పు ఇప్పటికీ కొనసాగుతోంది. వాగులు వంకలు పొంగి పొర్లుతుండటంతో అన్ని నీటమునిగాయి. తక్షణమే సహాయక చర్యలు జరుగుతున్నాయని పంజాబ్‌ప్రభుత్వం ప్రకటించింది. హోంమంత్రి అమిత్‌షా గుజరాత్ సిఎం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లతో వరదల పరిస్థితిపై ఫోన్‌లో సమీక్షించారు. వాతావరణ శాఖ రానున్న 48 గంటలోఏడు రాష్ట్రాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని ప్రకటించింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలకు వర్షసూచనలున్నాయని హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్‌లోకూడా హిందోన్ నదికి వరదలు వచ్చాయి. యమునానది ఉపనది అయిన హిందోన్‌నది ప్రామదకరస్థాయికి చేరింది. ఒడిశాలో కూడా మల్కాన్ గిరి, కోరాపుట్, రాయగడ, గజపతి, గంజామ్, కంధమాల్, బౌధ్, బోలంగిర్, సోనేపూర్, బార్గర్, సంబల్‌పూర్ జిల్లాలకు భారీ వర్షసూచనలున్నట్లు ప్రకటించింది.

# మణిపూర్ ఇద్దరు మహిళల కేసులో ఆరోనిందితుడి అరెస్టు

**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనకు సంబంధించి మణిపూర్‌పోలీసులు ఆరో నిందితుడిని అరెస్టు చేసారు. శనివారం మరో నిందితుడు అరెస్టు అయ్యాడు. ఐదుగురుప్రధాన నిందితుడు ఒక బాల నేరస్తుడితోపాటు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసినట్లు మణిపూర్ పోలీసులు ట్వీట్ చేసారు. ఎలాంటి ఉద్రిక్తతలు చెలరేగకుండా మణిపూర్‌పోలీసులు కేంద్ర బలగాలతో రాష్ట్రవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసారు. పలు అనుమానిత స్థావరాలపై దాడులు నిర్వహించి నిందితులను పట్టుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మే 4న ముగ్గురు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన గుంపునకు చెందిన అరెస్టు అయిన నలుగురు నిందితులను 11 రోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. పెద్ద ఎత్తున తరలివెళ్లిన మహిళలు ఈకేసులో ప్రధాన నిందితుడి ఇంటిని తగులబెట్టినట్లు మీడియా సంస్థలు వెల్లడించాయి. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడం మహిళలన్ని నగ్నంగా ఊరేగించిన నిందితులను చట్టపరంగా శిక్షించడం తమ ముందున్న కర్తవ్యమని ప్రభుత్వం ప్రకటించింది. దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదిలేదని మణిపూర్ సీఎం ప్రకటించారు.



# ప్రధాని విదేశ పర్యటనలకు 1.79 కోట్ల వ్యయం

**న్యూఢిల్లీ,జులై 23:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గడచిన రెండునెలల్లో నిర్వహించిన విదేశీ పర్యటనలకు గాను కేంద్రం 1.79 కోట్లరూపాయలు వ్యయంచేసినట్లు స్పష్టం చేసింది. మే, జులై నెలల్లో ప్రధాన మంత్రి ఏడు దేశాల్లో పర్యటించారు. వీటిలో అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలుకూడా ఉన్నాయి. విదేశాంగశాఖ వివరాలప్రకారం మే 19వ తేదీనుంచి జులై 15 తేదీలమధ్య మోడీ జపాన్, పపువా న్యూగునియా, ఆస్ట్రేలియా, యుఎస్, ఈజిప్టు, ఫ్రాన్స్, యుఎఇ దేశాల్లో పర్యటించారు. ఈ పర్యటనలకుగాను 1,79,389,717 రూపాయలు వ్యయం చేసినట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. ప్రధాని విదేశీపర్యటనలకు ఖర్చులన్నీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, కేబినెట్‌మంత్రుల పర్యటనలకు మాత్రం ఆయాశాఖ మంత్రిత్వ శాఖలనుంచి వ్యయంచేస్తారనితెలిపింది. వివిధ ప్రపంచదేశాలతో మరింత సన్నిహిత సంబంధాలు పెంపొందించుకునేందుకుగాను ప్రధానిస్థాయిలో పర్యటనలు జరుగుతాయి, ద్వైపాక్షిక, ప్రాంతీయ,అంతర్జాతీయ స్థాయిల్లోకూడా ఈ పర్యటనలు, భేటీలు జరుగుతాయి. ఈ పర్యటనలతో భారత్ విదేశీ పాలసీ లక్ష్యాలను అవగాహన చేసుకోవడంతోపాటు భారత విదేశాంగ విధానాన్ని ఇతర దేశాలకు స్పష్టం చేసినట్లవుతుందని విదేశాంగ ప్రతినిధులు చెపుతున్నారు. ఉన్నతస్థాయిలో భారత విదేశాంగ విధానం, వాణిజ్య, దౌత్యసంబంధాలు పెంపొందించుకునేందుకే ఈ పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగశాఖ ప్రకటించింది.

# చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా, పార్లమెంటులో చర్చకు రండి : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, జులై 23:** మణిపూర్‌లో చోటుచేసుకున్న సంఘటనలకు సంబంధించి అనేక దారుణాలు బయటకు వస్తూనే ఉన్నాయి. ఈ విషయంపై పార్లమెంటులో తక్షణమే చర్చ జరపాలని విపక్ష పార్టీలు పట్టుబడుతుండటంతో సమావేశాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ క్రమంలో మణిపూర్ అంశంపై జరిగే చర్చలో పాల్గొనాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతోన్న దాడుల అంశాన్ని రాజకీయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏదైనా మహిళలపై దాడులు జరగడం ఎంతో బాధాకరం. ఇటువంటి సంఘటనలను కట్టడి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. మణిపూర్, పశ్చిమ బెంగాల్, బీహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాజకీయ పార్టీలన్నీ పాల్గొని ఈ అంశంపై మంచి చర్చ జరపాలని ఆశిస్తున్నాం. విపక్ష పార్టీలకు చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నా చర్చ నుంచి ఎవరు కూడా పారిపోవద్దు. దయచేసి పార్లమెంటులో జరిగే చర్చలో పాల్గొనండి అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ అంశంపై చర్చ జరపాలని ఎన్నో ప్రయత్నాలు చేసిన విపక్షాలు చర్చలో మాత్రం పాల్గొనేందుకు వెనకాడుతున్నాయని విమర్శించారు. మణిపుర్ అంశంపై పార్లమెంటులో సోమవారం సంయుక్తంగా నిర సన చేపట్టాలని విపక్ష పార్టీలు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి. ఈ విషయంపై చర్చ జరగడం కంటే ముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీనిపై పార్లమెంటులో ఓ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపైహోంశాఖ మంత్రి అమిత్ షా మాత్రమే మాట్లాడుతారని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.



# కొండచరియలు విరిగిపడిన ఘటనలో 27కి పెరిగిన మృతులు

**ముంబయి, జులై 23:** మహారాష్ట్రలో కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 27కి చేరింది. రాయ్‌గఢ్‌జిల్లాలో కొండప్రాంతమైన ఇర్షల్ వాడిలో కొండచరియలు విరిగిపడి పెనువిషాదం సంభవించింది. ఈ ఘటనలో ప్రాణనష్టంకూడా భారీగానే ఉంది. 81 మంది ఏమయ్యారోకూడా ఆచూకీ తెలియడంలేదు. గల్లంతైన వారికోసం నాలుగోరోజూ ఎన్డీఆర్ఎఫ్ ఇతర సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. నిన్నరాత్రి సరిగా వెలుతురు లేకపోవడం వాతావరణ ప్రతికూలతల నేపథ్యంలో సహాయక చర్యలు నిలిపివేసిన అధికారులు ఆదివారం మళ్లీ ముమ్మరం చేసారు. ఇప్పటివరకూ ఎవరినీ గుర్తించలేదని తెలిసింది.కొండ చరియల కారణంగా కూలిన ఇళ్ల శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉంటే వారు బతికే అవకాశం తక్కువేనని అధికారులు పేర్కొంటున్నారు. ఈఘటనలో మృతులసంఖ్య 27గా ఉంటే గల్లంతయిన వారి సంఖ్య 81గా ఉందని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు చెప్పారు. ముంబయికి 80 కిలోమీటర్లదూరంలో ఖాలాపూర్ తహసీల్‌పరిధిలోని గిరిజన గ్రామం అయిన ఇర్షల్‌వాడిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ సమయంలోనే 17 మంది మృతిచెందగా 48 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. మృతుల్లో నలుగురుచిన్నారులతోపాటు 12 మంది మహిళలు 10 మందిపురుషులు ఉన్నట్లు తెలిపారు. మరో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇర్షల్‌వాడి గ్రామస్థులను శివసేన చీఫ్ మాజీ సిఎం ఉద్ధవ్‌ఠాక్రే శనివారం పరామర్శించారు. మహారాష్ట్రలో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. కేవలం ఇర్షల్‌వాడిమాత్రమేకాకుండా ఇలాంటి అన్ని ప్రాంతాల్లోని ప్రజలను సమీప గ్రామాలు లేదా ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కోరారు.

# లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలకు బిజెపితోనే వెళతాం

## ఎల్జేపీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్



**పాట్నా,జులై 23:** బీహార్ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ తమ పార్టీ లోక్‌జనశక్తిపార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికలకుగాను ఎన్‌డియేతో భాగస్వామ్యం కావడమేకాకుండా బిజెపితో ఒప్పందం కూడా చేసుకుందని, లోక్‌సభ ఎన్నికలతోపాటు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోకూడా బిజెపితో కలిసి నడుస్తామని ప్రకటించారు. తన బాబాయి పశుపతికుమార్ పరాస్ కూడా ఢిల్లీలోఎన్డీయే పెద్దలను కలిసి ఆశీస్సులు తీసుకుని ధీమా ప్రకటించడంతో పాశ్వాన్ సైతం తనదైన శైలిలో వ్యూహం నడిపాడు. తమపార్టీతో బిజెపి నిరంతరం టచ్‌లోనే ఉందని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ తమను అనేకసార్లు కలిసారని అన్నారు. మా ఆందోళనలను ఆయన గౌరవించారని, ఆ తర్వాతనే హోంమంత్రి అమిత్‌షాను కలిసామని, బిజెపి చీఫ్ జెపినడ్డాతో కూడా చర్చలుజరిపామన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుగాను తమ అజెండాను ముందే సిద్ధంచేసామని ఆయన ప్రకటించారు. ఎన్డీయేనుంచి వేరుపడినా కూడా తమ పార్టీ ఇతర ఏపార్టీలతోను కూటమిలోకి వెళ్లదని ఆయన స్పష్టంచేసారు. ఎన్డీయే ఈసారి 40సీట్లకుగాను 39 స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా ప్రకటించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పట్ల రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. హాజీపూర్ లోక్‌సభ స్థానంపై చిరాగ్ పాశ్వాన్ ఆయన బాబయి పశుపతి పరాస్‌తో నెలకొన్న వివాదం పరిష్కరించుకునేందుకు ఢిల్లీకి సైతం వెళ్లారు. హాజీపూర్‌నుంచి ఎల్జేఈ వ్యవస్థాపకుడు రామ్‌విలాస్ పాశ్వాన్ పోటీ చేసారు. ఈసారి జాముయి స్థానం నుంచి కాకుండా హాజీపుర్‌నుంచే తాను పోటీకి దిగుతానని చిరాగ్ తెలిపారు. పరాస్‌కు మొత్తం ఆరుగురు ఎంపిల్లో ఐదుగురి మద్దతు ఉన్నప్పటికీ చిరాగ్ పాశ్వాన్ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త యాత్ర దళితులఓటు బ్యాంకును ప్రభావితంచేసిందని బిజెపి విశ్వసిస్తోంది. ఇద్దరూ ఒక్కటవుతారా అన్న ప్రశ్నపై చిరాగ్ మాట్లాడుతూ మా కుటుంబంలో పెద్దలే నిరంతరం నిర్ణయాలు తీసుకుంటారని, ఇది కేవలం రాజకీయ అంశం కాదని, కుటుంబ సమస్య అనికూడా చెప్పారు. మా తండ్రి చనిపోయిన తర్వాత పారస్ వేరుచేసారని ఇపుడు ఆయనపైనే నిర్ణయం ఆధారపడిఉందని కుటుంబం ఒక్కటవడంపై పశుపతిపరాస్ మాత్రమే చెప్పాలన్నారు. చిరాగ్‌పాశ్వాన్ తన బాబాయి పాదాలను తాకి ఎన్డీయే సమావేశంలో ఆశీస్సులుపొందారు. వెనువెంటనే పశుపతికూడాచిరాగ్‌ను హత్తుకున్నారు.



# జునాగఢ్‌ను తుడిచిపెట్టేసిన భారీ వర్షాలు!

**జునాగఢ్, జులై 23:** గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలు భారీ వరద తాకిడికి గురయ్యాయి. అనేక ప్రాంతాల్లో మోకాలిలోతుకుపైగా వరదనీరుపేరుకునిపోయింది. భారీ వరద పరిస్థితిని తలపిస్తోంది. వాతావరణశాఖ తీవ్రస్థాయినుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 241 మిల్లీమీటర్ల వర్షపాతంతో జునాగఢ్ భారీగా దెబ్బతిన్నది. నగరంలో అనేకప్రాంతాలు వర్షపునీటిలో ఉన్నాయి. నగరంలో కార్లు కూడా ఒకదానిపై ఒకటి చేరుకుని పేరుకుని పోయాయి. వాహనాలు, పశువులు కూడా కొన్ని వరద తాకిడికి కొట్టుకుని పోయాయి. రెండు జాతీయ రహదారులు, పది రాష్ట్ర హైవేలు, 300 గ్రామీణ రోడ్లు మొత్తం మూసివేసారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలుచేపట్టాయి. లోతట్టు వాసులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకూ 3వేల మందిని తరలించినట్లు తెలిపారు. వాహనాలను తొలగించేందుకు క్రేన్లను వినియోగిస్తున్నారు. ఇవన్నీ కూడా వరద ముంపునకు గురయి భారీగా దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలయితే ఇతరప్రాంతాలకు కొట్టుకొనిపోయాయి. నివాసిత సముదాయాల్లో పేరుకుపోయిన వర్షపునీటిని తొలగించేందుకు అధికారులు డీవాటరింగ్ పంపులు ఏర్పాటుచేసారు. నగరం పరిశుభ్రతకు ప్రధాన పీటవేస్తున్నట్లు తెలిపారు. జునాగఢ్ నగరంలో 600 మంది పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటుచేసామని, మరో 400 మందిని ఇతర జిల్లాలనుంచి రప్పిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపడితే నగరం సాధారణస్థాయికి వస్తుందని జునాగఢ్ కలెక్టర్ అనిల్ రాణావాసియా తెలిపారు.

# మిజోరమ్‌లో తలదాచుకున్న మైతీలకు పూర్తి రక్షణ

## రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లాలెంగ్మియా



**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌నుంచి వలసలు వస్తున్న మైయితీ తెగ ప్రజలకు మిజోరమ్ ప్రభుత్వం పూర్తిభద్రత కల్పిస్తుందని ప్రకటించింది. మాజీ మిలిటెంట్లు రాష్ట్రంలో కల్లోలం సృష్టిస్తుండటంతో మిజో ప్రభుత్వం మైయితీ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. మణిపూర్, దక్షిణ అస్సాంల నుంచి భారీ ఎత్తున మైయితీ ప్రజలు మిజోరమ్‌కు వలసలు పోతున్నారు. దీనితో ప్రభుత్వం వారి భయాందోళనలను గుర్తించి పూర్తిభరోసా ఇచ్చింది. రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి హెచ్ లాలెంగ్మియా మైయితీ తెగకు చెందిన నాయకులతో చర్చలుజరిపారు. వారికిపూర్తిభద్రత కల్పించడంతోపాటు వారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. సుమారుగా 1500 మైయితీ కుటుంబాలు మిజోరమ్ వెంబడి నివసిస్తున్నారు. మైయితీ తెగకు చెందినవారు మిజోరమ్ రాజధాని ఐజ్వాల్‌ను విడిచి వెళ్లిపోతున్నట్లు వార్తలు వచ్చాయని, ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని వారికి భరోసా కల్పించారు. సెంట్రల్ యంగ్‌మిజో అసోసియేషన్ కూడా మైయితీలను శాంతియుతంగా జీవించాలని ప్రోత్సహించింది. మిజో స్టూడెంట్స్ యూనియన్ మిజోరమ్‌లో ఉన్న మైయితీ కులస్తున్న డేటాను సేకరించే కార్యక్రమాన్ని నిలిపివేసింది. ఇద్దరు మహిళలను మణిపూర్‌లో వివస్త్రలనుచేసి ఊరేగించి ఆపై సామూహిక అత్యాచారంచేసిన సంఘటనతో మిజోరమ్ ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. పరిస్థితి మరింతగా క్షీణిస్తే మైయితీ తెగ ప్రజలను ఛార్టర్డ్ విమానంలో సురక్షిత రాష్ట్రానికితరలిస్తామని ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. మిజోరమ్‌కు చెందిన మిజోలకు మణిపూర్‌లోని కుకిజోమిస్‌తో మంచి సంబంధాలున్నాయి. వీరే మిజోరమ్‌లో కుకీ తెగకు చెందిన 12వేల మందికి ఆశ్రయం ఇచ్చారు. వీరంతా మణిపూర్‌నుంచి మిజోరమ్‌కు తరలి వచ్చారు. అయితే కొందరు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు,మానవహక్కుల సంఘాల ప్రతినిధులు మిజోరమ్‌లో పరిస్థితి కూడా ఉద్రిక్తంగా మారుతోందని, మైయితీతెగ ప్రజలు ఇక్కడ ఉండటం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదనిమిజోరమ్‌నుంచి వెళ్లడమేమంచిదని పామ్రాఅనే సంఘం ప్రకటించింది.



# కుంభవృష్టితో 26 మంది మృతి,40 మంది గల్లంతు

## అఫ్ఘానిస్థాన్‌లో వరదలతో జనజీవనం అతలాకుతలం

**కాబూల్, జులై 23:** కుండపోత వర్షంతో మధ్య అఫ్ఘానిస్థాన్‌లో భారీ ఎత్తున వర్ష పునీరు వచ్చిచేరింది. రాత్రికి రాత్రే కురిసిన కుంభవృష్టితో మధ్య ఆఫ్ఘనిస్తాన్‌ప్రాంతం మొత్తం వరదనీట మునిగింది. 26 మంది ఇప్పటివరకూ చనిపోయారని అధికారికంగా వెల్లడించారు. మరో 40 మంది ఆచూకీ గల్లంతయినట్లు ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి షైఫుల్లా రహిమి వెల్లడించారు. మొత్తం 31 మంది దేశవ్యాప్తంగా వరదల కారణంగాచనిపోయారని హోం మంత్రిత్వశాఖప్రతినిధి వెల్లడించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ ఎక్కువ నష్టపోయిన ప్రాంతానికి అత్యవసర సాయం అవసరమని మైదాన్ వార్డక్ ప్రాదేశిక ప్రాంతంలోని జాల్‌రెజ్ జిల్లాకు ఎక్కువ నష్టం జరిగింది. ఆఫ్ఘనిస్థాన్‌కు నిరంతరం ఆసియా రుతుపవనాల ప్రభావం ఎక్కువ ఉంటుంది. మొత్తం 604 ఇళ్లు దెబ్బతిన్నాయని, వందలాది ఎకరాల వ్యవసాయ భూమి, పంటక్షేత్రాలు దెబ్బతిన్నాయని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. దేశవ్యాప్తంగా డచిన నాలుగునెలల్లో వరదలు ప్రకృతి వైపరీత్యాలకు 214 మంది చనిపోయారని ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి రహిమి వెల్లడించారు.

# నియంత్రణ లేకుంటే యుఎస్ నుంచి కొవిడ్ తరహా మహమ్మారి



**న్యూఢిల్లీ, జులై 23:** చైనాలో పుట్టినట్లు భావిస్తోన్న కొవిడ్ 19 మహమ్మారి యావత్ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసిన విషయం తెలిసిందే. దీన్నుంచి ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నప్పటికీ మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ క్రమంలో కరోనా తరహా తదుపరి మహమ్మారి అమెరికా మాంసం సరఫరా నుంచే వ్యాపించవచ్చని తాజా అధ్యయం హెచ్చరించింది. అమెరికాలో జంతు మార్కెట్లు, జంతుకారక వ్యాధులు పేరుతో హార్వర్డ్ లా స్కూల్స్, న్యూయార్క్ యూనివర్సిటీలు చేపట్టిన తాజా అధ్యయనం నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధులనే జూనోటిక్ వ్యాధులంటారు. గాలి, నీరు, ఆహారం, వస్తువుల ద్వారా కూడా ఇవి సంక్రమిస్తాయి. ఎబోలా, జికాతో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు ఎక్కువగా ఇలాగే వ్యాపించాయి. ఈ క్రమంలోనే అమెరికాలో జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వైరస్‌లు తేలికగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఇవే మహమ్మారి తరహాలో వ్యాప్తికి దారితీసే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. జంతువులకు అత్యంత సన్నిహితంగా మెలిగే ఫార్మ్‌లు, వాటి చర్య వాణిజ్యం వంటివి వ్యాధి వ్యాప్తికి ఆస్కారం ఉన్న ప్రాంతాలని తాజా అధ్యయనంలో ఒకరైన యాన్ లిండర్ అనే పరిశోధకురాలు పేర్కొన్నారు. వివిధ అవసరాల కోసం ఏటా 22 కోట్ల జంతువులు అమెరికాలోకి దిగుమతి అవుతున్నాయని వివిధ ఖండాల్లోని జంతువులను, వ్యాధికారకాలను కలుపుతూ అత్యంత వేగంగా వాటిని వ్యాప్తి చేస్తున్నామని అన్నారు. సిడిసి ప్రకారం అమెరికాలో బర్డ్ ఫ్లూ మానవులకు సంక్రమించడమనేది అత్యంత అరుదు అని నేషనల్ చికెన్ కౌన్సిల్‌కు చెందిన ఆష్లే పీటెర్‌సన్ వెల్లడించారు. అయితే పంది, పౌల్ట్రీ ఫారాల్లో పనిచేసే కార్మికులకు వీటి నుంచి ముప్పు ఎక్కువగా ఉందని మరో నిపుణుడు డెల్సియన్నా వింటెర్స్ స్పష్టం చేశారు. ఇటువంటి సమయంలో కోళ్లు, పంది ఫారాలతో పాటు కబేళాలపై నియంత్రణ పెంచాల్సింది ఉండగా అమెరికా ప్రభుత్వం మాత్రం నియంత్రణను తగ్గిస్తోందని విమర్శించారు.



# ఫిర్యాదుతో వచ్చిన వృద్ధుడికి కొత్త బూట్లు తొడిగిన పోలీసు

**లక్నో, జులై 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన 80 యేళ్ల వృద్ధుడి దీనస్థితిని చూసి ఓ కానిస్టేబుల్ కొత్త బూట్లుకొని ఆయనకు స్వయంగా తొడిగాడు. సాఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌బహదూర్ తన ఇంటిని కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్న ఫిర్యాదుతో వెళ్లాడు. కమిషనరేటులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నిశాంత్ తోమర్‌జీర్ణావస్థలో ఉన్నవృద్ధుడిచెప్పులను చూసిచలించిపోయాడు. సమీపంలోని దుకాణంలోకొత్తబూట్లు కొనితెచ్చి రాజ్‌బహదూర్‌కు తొడిగాడు. తనతండ్రిగా భావించిఇలాచేశానని నిశాంత్‌చెప్పగా వృద్ధుడు ఆశీర్వదించాడు.

# ఎసి సమస్యతో వెనక్కుమళ్లిన ఎయిరిండియా విమానం

**తిరువనంతపురం, జులై 23:** కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి దుబాయికి వెళ్లే ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఎసి సమస్యతో వెనక్కి వచ్చేసింది. టేకాఫ్ అయిన రెండు గంటలకే విమానంలో ఎసి లోపం ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది తిరిగి తిరువనంతపురం ఎయిర్‌పోర్టుకే తీసుకువచ్చారు. ఐఎక్స్ 539 విమానం 174 మందితో మధ్యాహ్నం 1.19 గంటలకు టేకాఫ్ అయింది. రెండు గంటలకే అంటే 3.52 గంటలకు వెనక్కి వచ్చి సురక్షితంగా ల్యాండ్ అయిందని అధికారులు తెలిపారు. ప్రయాణీకులు, క్రూసిబ్బంది సురక్షితంగా ఉన్నారని సంస్థ ప్రకటించింది.

# దొంగను పట్టుకుని తెస్తే డబ్బుకోసం వదిలేసారు

## పోలీసుల తీరుపై రోడ్డుమీద పడుకుని హోంగార్డు నిరసన

**చండీగఢ్, జులై 23:** పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌ప్రధాన రహదారిపై వింతసంఘటన చోటుచేసుకుంది. ఒక హోంగార్డు రోడ్డుమధ్యలోపడుకుని నిరసనకు దిగాడు. తాను కష్టపడి దొంగను పట్టుకుని అప్పగిస్తే పోలీసులు డబ్బుతీసుకుని ఆతడిని వదిలేసారంటూ ఆరోపించాడు. నిరసన తెలుపుతున్న హోంగార్డ్‌ను ఆపేప్రయత్నంలో ఓపోలీస్ అధికారి ఆతడిని కాలితో నెట్టాడు. ఈఘటనకు అక్కడున్న ఒక వ్యక్తి కెమేరాలో బంధించి సామాజిక మాధ్యమాల్లో విడుదలచేసాడు. ప్రస్తుతం ఆ విడియో వైరల్ అవుతోంది. తాను ఒక దొంగను పట్టుకుని భోగాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించానని ఆ హోంగార్డు చెప్పాడు. అయితే మరుసటిరోజు స్టేషన్‌కువెళ్లి ఆ దొంగగురించి ప్రశ్నిస్తే అక్కడిపోలీసులు సరైన సమాధానం ఇవ్వలేదన్నాడు. దీనితో ఆ హోంగార్డు ప్రధాన రహదారిపై నిరసనకు దిగాడు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇనుప చువ్వలకు తాళ్లుకట్టాడు. వెంటనే ఓపోలీస్ అధికారి ఆతడిని మందలించి ఆ తాళ్లను విప్పడంతో రోడ్డుపైనే పడుకుని నిరసన తెలిపాడు. దీనితో ఆ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. గొడవపడుతున్న ఓ వ్యక్తిని హోంగార్డు పోలీస్‌స్టేషన్ తెచ్చాడని, ఆ వ్యక్తి బెయిల్‌పై బయటకు వెళ్లా డని భోగ్‌పూర్ స్టేషన్ ఇన్‌ఛార్జి సుఖ్‌జీత్ సింగ్ తెలిపారు. అయి తే హోంగార్డును ఎవ్వరూ కాలితో నెట్టలేదని సమర్థించు కున్నారు.



# పోలండ్ వైపు వాగ్నర్ దళాల చూపు

## పుతిన్‌తో భేటీ సందర్భంగా లుకషెంకో వ్యాఖ్య!



**మాస్కో, జులై 23:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకోతో భేటీ అయ్యారు. ఇటీవల రష్యాలో వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు తర్వాత వీరి భేటీ జరగడం ఇదే తొలిసారి. తిరుగుబాటు సమ యంలో రష్యా నాయకత్వానికి, వాగ్నర్ గ్రూప్ మధ్య దౌత్యం నిర్వహించింది. లుకషెంకోనే అన్న విషయం తెలిసిందే. తాజాగా సెయింట్ పీటర్స్ బర్గ్‌లో వీరు భేటీ అయిన వీడియోను బెలారస్ ప్రెస్ సర్వీస్ పోస్టు చేసింది. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఎదురుదాడులు పూర్తిగా విఫలమ య్యాయని పేర్కొన్నారు. అసలు ప్రతిఘటనే లేదని బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో కూడా వ్యాఖ్యానించగా పుతిన్ స్పందిస్తూ ప్రతిఘటన ఉండేది కానీ ఇప్పుడు పూర్తిగా విఫలమయింది అని పేర్కొన్నారు. గత నెల నుంచి ఉక్రెయిన్ స్వల్పస్థాయిలో ఎదురుదాడులు మొదలుపెట్టింది. ఇప్పటివరకు చిన్న విజయా లు మాత్రమే సాధించింది. దీనిపై అమెరికా సైనికాధికారి మార్క్ మిల్లీ గత వారం స్పందిస్తూ ఉక్రెయిన్ ఎదురు దాడులు విఫలం కాలేదు. కానీ నిదానంగా రక్తపాతంతో కొనసాగుతున్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ భేటీలో లుకషెంకో మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. బెలారస్ సైన్యానికి శిక్షణ ఇస్తున్న వాగ్నర్ దళాలు పోలాండ్ సరిహద్దుల్లో నాటో దళాలను వెనక్కు వెళ్లగొట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. పశ్చిమదిశగా దాడులు చేద్దా మని వాగ్నర్ సైనికులుచాలా ఒత్తిడి చేస్తున్నారు. వర్సా, రెజెస్జోకు వెళదామని చెబుతున్నారు అని వెల్లడించారు. వాగ్నర్ దళాలు బెలారస్‌లో అడుగుపెట్టా యని తెలియగానే పోలాండ్ తమదళాలను బెలారస్ సరిహద్దులకు తరలించింది.



హైదరాబాద్ నుండి అమరావతికి పాదయాత్ర చేస్తున్న కొలికపూడి శ్రీనివాసరావుకు రాష్ట్ర సరిహద్దులో స్వాగతం పలుకుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

## ఆర్ 5 జోన్ పేరుతో నాటకాలాడుతున్న సిఎం

### అమరావతి పరిరక్షణ సమితి చైర్మన్ కొలికపూడి శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతినే అభివృద్ధి పర్చాలని ఆర్ 5 జోన్ పేరుతో రాజధాని విషయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాటకాలాడుతోందని అమరావతి పరిరక్షణ సమితి చైర్మన్ కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. రాజధాని నుండి రాజధాని కోసం ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ నుండి అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ శంకుస్థాపన చేసిన స్థలం వరకు నిరసన పాదయాత్ర చేపట్టిన శ్రీనివాసరావు ఆదివారం ఏడవ రోజున ఎన్టీఆర్ జిల్లాలోనికి ప్రవేశించారు. ఈసందర్భంగా రాష్ట్ర సరిహద్దులోని గరికపాడు వద్ద మాజీమంత్రి/ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలుకుతూ సంఘీభావం తెలిపారు. తెలుగు మహిళలు హారతులిచ్చారు. నేతలు పూలమాలలు, శాలువాలతో శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆచంట సునీత, గట్టిడి దుర్గాప్రసాద్, కట్టా వెంకటనరసింహారావు, కనూరి కిషోర్, వడ్డమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కసుకుర్తి శ్రీనివాసరావు, యానాల గోపి, దుగ్గిరాల మహేష్, గద్దె రాజ్యలక్ష్మి, పేరం వైదేహీరావు, గొట్టె నాగరాజు, ఇర్రి నరసింహారావు, చింత వెంకటేశ్వరరావు, జామ ఆనందరావు,సూర్యదేవర రాంప్రసాద్, ఆచంట సతీష్, అట్లూరి వెంకటేశ్వరరావు, కొల్లి మార్గరేట్‌స్టెలిన్, ఎస్ శేషగిరిరావు, రాఅకొండ శేషగిరి, గెల్లా వెంకటరావు, కర్ల జోజీ, సంబూరి వెంకటేశ్వరరావు, జె శ్రీనివాసరావు, అన్నెం, శౌరి, ఆర్ శ్రీను, సుభాని, ఎల్ నాగేశ్వరరావు, ఎం రమణ, పి బ్రహ్మం, టి చైతన్యనాగులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి శ్రావణమాస సారె సమర్పించేందుకు పాదయాత్రచేస్తున్న దుర్గాపురం శ్రీదుర్గా మల్లీశ్వరసామి ఆలయ భక్తులు, గోవింద నామ భక్తులు.

## తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి వైభవంగా శ్రావణమాస సారె

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని దుర్గాపురం శ్రీదుర్గా మల్లీశ్వరసామి ఆలయ భక్తులు, గోవింద నామ భక్తులు ఆదివారం నియోజకవర్గ శ్రీగోవింద నామ ప్రచార సేవా సంఘం ఆధ్వర్యంలో పదికిలోమీటర్ల దూరంలోగల తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి శ్రావణమాస సారె సమర్పించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తిప్రపత్తులతో అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ప్రచార సంఘ ధర్మప్రచారకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, గుడారు నాగార్జున, చలమల వెంకట ప్రసన్నరావు, లక్షి ్మ, పేరయ్య, శేషకుమారి, ఆదిలక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి దేవస్థాన అధికారులు భక్తులకు ప్రసాదాలు, భోజనాలను ఏర్పాటుచేశారు.



జనసేనలో చేరిన వారికి స్వాగతం పలుకుతున్న నాయకులు


## కష్టపడి పనిచేస్తే..జనసేన జెండా ఎగురవేస్తాం!

### ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 23 ప్రభాతవార్త:** ఇప్పటి వరకు రాష్ట్ర రాజకీయాలు వేరు,పవన్ చేపట్టినే వారాహి' యాత్ర తరువాత నుండి వేరని,కాబట్టి ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే..రాబోవు 2024 ఎన్నికల్లో విజయం సాధించి,జనసేన జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్,తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్,పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డిలు ఆశాభావం వ్యక్తంచేశారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పెద్దకాపువీధికి చెందిన అప్పిశెట్టి శంకర్ రాయల్, వెంకటేశ్వరరెడ్డి, కాలేష,సుధాకర్‌రావు,సురేంద్ర,గిరీష్,పవన్,రాజేశ్వరి తదితరులు జనసేనలో చేరారు.వీరని నాయకులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి,జనసేన కండువాలు వేసి అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాబోతున్నారని, రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు.జనసేన ఏ ఒక్క అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడదని,రాష్ట్రంలో శాంతిభద్రతలు కాఆపడుతూ రాష్ట్రంలోని ప్రజలను ప్రశాంతంగా,సుభిక్షంగా ఉంచుతుందన్నారు.అనంతరం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యత్వాలను నమోదు చేయించిన వారికి సభ్యత్వానికి సంబంధించిన కిట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై కేసు నమోదు

### సీఐ గంగాధర్‌రావు, ఏఎస్ఐ, మరోకానిస్టేబుల్ సస్పెన్షన్



**నెల్లూరు క్రైమ్, జూలై 23, ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఆదేశాల మేరకు జిల్లాఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో నగర డీఎస్పీ శ్రీనివా సరెడ్డి, వేదాయిపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారా యణ ఈనెల 16వ తేదీన అస్సాం రాష్ట్రంలోని కుకీస్ తేగకు చెందిన ఇమ్మానియేలు మృతి చెందిన ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం అస్సాం నుండి కేరళ రాష్ట్రానికి ఇమ్మాని యేలు రైలులో ప్రయాణిస్తుండగా వెంకటాచలం రైల్వే స్టేషన్‌లో ఇమ్మానియేల్ కొం తమందిపై దాడి చేసినట్లు ఫిర్యాదు రావడంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ నిమిత్తం నెల్లూరుకి తరలిస్తుండగా పడారుపల్లి సమీప ప్రాంతంలో ఇమ్మానియేలు పోలీసు వాహనం నుంచి దూకి పరారు అయ్యే సమయంలో తీవ్ర గాయాలవడంతో అతనిని స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ నేపధ్యంలోనే చికిత్స పొం దుతూ అతను మృతి చెందడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అస్సాం రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం పాత్ర ఉందని ఫిర్యాదు రావడంతో గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అధికారులు తమ విచారణలో వెంకటాచలం పోలీసు అధికారులు నిర్లక్ష్య పాత్ర ఉందని తేలడంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌తో పాటు మరో ఏడుగురు పోలీసులపై కేసు నమోదు చేశారు. పోలీసులపై సస్పెండ్ వేటు వేశారు.

# ఆధ్యాత్మిక మేరుశిఖరం డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యులు

### ఆచార్యుల పేరుతో ఉత్తమ విద్యార్థులకు ప్రతి యేడాది అవార్డుల బహూకరణ



డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యుల సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు వ్యాపార కేంద్రంగా సరిహద్దు పట్టణంగావున్న జగ్గయ్యపేట ప్రాంతంలో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, అనితర సాధ్యమైన ఆధ్యాత్మిక, సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహించి స్ఫూర్తిప్రదాతగా నిలిచిన డాక్టర్ తట్టా లక్షీ ్మనరసింహాచార్యులు (టిఎల్ఎన్ ఆచార్యులు) ఆధ్యాత్మిక మేరు శిఖరమని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేనిదని పలువురు వక్తలు శ్లాఘించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదికపై ఆదివారం డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యుల విజయోత్సవ, సంస్మరణ సభ జరిగింది. సభకు విశ్రాంత అధ్యాపకులు షేక్ అబ్బాస్‌అలీ అధ్యక్షత వహించగా విశిష్ట అతిధిగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గౌరవ అతిధులుగా ప్రముఖ ఆధ్యాత్మికవాది, శ్రీగాయత్రి ఆ శ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్షీ ్మనరసింహశాస్త్రి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పలు విద్యాసంస్థల అధిపతులు, విశ్రాంత అధ్యాపకులు, పలు సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆచార్యులకు భాష్పజల నీరాజనాలర్పించారు. తొలుత ఆచార్యులు నిర్వహించిన పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల చిత్ర ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. సభలో వక్తలు మాట్లాడుతూ ఆచార్యులు తెలుగు భాషా పరిశోధకునిగా, వేలాదిమంది విద్యార్థులకు గురువుగా, సాహితీవేత్తగా, ప్రవచనకర్తగా, ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా, సామాజిక సేవికునిగా, భగవద్రామానుజ గోష్టి వ్యవస్థాపకులుగా, శుభం మాస పత్రిక సంపాదకునిగా, టౌన్ ఇంప్రూవ్‌మెంట్ కమిటి (టిక్) వ్యవస్థాపకునిగా విశేషమైన స్ఫూర్తిదాయక సేవలు అందించిన డాక్టర్ తట్టా లక్షీ ్మనరసింహాచార్యులు జగ్గయ్యపేట చరిత్రలో చిరస్థాయిగా నలిచిపోతారన్నారు. డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ, ప్రభుత్వవిప్-ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆచార్యులను స్మరిస్తూ, వారి ఘనతను కీర్తిస్తూ సందేశాలను పంపగా వాటిని సభలో శ్రోతలకు వినిపించారు. ఆచార్యుల పేరుతో 1 నుండి 12 తరగతుల వరకు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అవార్డులను బహూకరించనున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర ప్రకటించారు. తొలుత సభలో విష్ణు సహస్రనామ పారాయణ తిరుప్పావై ప్రవచనపారాయణ కార్యక్రమాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సభలో పాల్గొన్న అందరికి మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో భగవద్రామానుజ గోష్టి ప్రతినిధులు ఆకుల స్వాతికుమార్-విజయ దంపతులు, విశ్రాంత అధ్యాపకులు కెఆర్ఎల్ నరసింహారావు, కె సత్యనారాయణరావు (కెఎస్ఆర్), స్వామి, విద్యాసంస్థల ప్రతినిధులు బుస్సా సురేష్, తన్నీరు సుధారాణి, ప్రముఖులు ఎం కేశవరావు, అబ్బాస్‌అలీ, కీసర రాంబాబు, డాక్టర్ బొజ్జా సౌమ్య, కొమరగిరి భరద్వాజ్, మోహన్‌కుమార్, వట్టెం మనోహర్, పూసాల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, కాశీ కిషోర్, పి సత్యశ్రీనివాస్, డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, కొండూరి నాగేశ్వరరావు, అత్తులూరి వెంకటేశ్వర్లు, అల్లి రవిచంద్, పువ్వాడ పార్థసారధి, అడపా శ్రీనివాస్, నాగరాజు, చిన్నం సీతారామ కృష్ణప్రసాదు, పి నాగభూషణం, మోటమర్రి రామకృష్ణ, మోటమర్రి లక్ష్మి, చెక్కా శ్రీనివాసరావు, మహంకాళి జయప్రకాష్, బుద్ధి గోపాల్, టి రామానుజం, రామా నుజన్, తిరునగరిరామకృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్లు

### వైఎస్సార్సీ, జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి, జులై 23 ప్రభాతవార్త:** రైతులు, స్థానికుల శ్రేయస్సు కోసమే ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్ల నిధులను సీఎం జగన్మోహన్‌రెడ్డి మంజ.ఊరు చేసినట్లు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నికల వారం ముందు అనగా 2019 ఫిబ్రవరి నెల 19వ తేదిన ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు అప్పటి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కాంట్రాక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు మొదలుపెట్టారని తెలిపారు. ఎన్నికల ముందు హడావుడిగా ఈ పనులు మొదలుపెట్టారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే ఆనం స్వార్థం కోసం రిజర్వాయర్ పనులను మొదలుకానీయకుండా చేసినట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమన్వయకర్త అయిన తర్వాత జనవరి నెలలో ఆల్తూరుపాడు రిజర్వాయర్ ఉన్నాయని తీసుకొనివెళ్లగా అంచనాలు వేయించినట్లు తెలిపారు. రూ.553 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 1740 సంవత్సరంలో మొదలైన పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం అంగీకరించినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోలేరమ్మ జాతర వైభవంగా జరుగుతుందన్నారు. పెద్దలు, వెంకటగిరి రాజాల సహకారంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. సీఎం సభకు పిలవలేదని వస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. పట్టణ పరిధిలో సభ జరుగుతున్నందు వలన మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియను వేదికపై కూర్చోబెట్టినట్లు తెలిపారు. నేతల మధ్య విభేదాలు ఉన్నాయన్న నూతన ప్రచారం కూడా అవాస్తవ మన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, నియోజకవర్గ సమన్వయకర్తగా తాను అన్ని చక్కదిద్దుతానని తెలిపారు. తన తండ్రి నేదురుమల్లి జనా ర్థన్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు సీఎం జగన్మోహన్‌రెడ్డి వచ్చి ఆవిష్కరించినందుకు ధన్య వాదాలు తెలుపుతున్నాన న్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సభకు భారీగా ప్రజలు అభిమానులతో వచ్చారని తెలిపారు. ప్రతిపక్షాల వారు ఆ జనాన్ని చూసి ముక్కున వేలేసుకున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు.



ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

## ఎన్నికల తర్వాత వారిద్దరూ శాశ్వతంగా ఇంటి వద్దే : మంత్రి అంబటి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా),జూలై 23, ప్రభాతవార్త :** ఎన్నికల తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ శాశ్వతంగా ఇంటి వద్దే ఉంటారని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి రాంబాబు మాట్లాడారు. చంద్రబాబు, పవన్‌లు విడివిడిగా జీవిస్తున్నా కలిసే నడుస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయం రహదారికి సంబంధించిన విషయంలో స్పందించానో లేదో మీ పార్టీ వారినే అడిగి తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. పోలీసులను గుమస్తాలుగా ఉపయోగించుకునే దుస్థితి తనకు లేదన్నారు. కేంద్రీయ విద్యాలయం భవనానికి రహదారి కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు తనను కలిసిన రోజే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ.40లక్షల నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు. బూతులు తిట్టే సంస్కృతి తనకు లేదన్నారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కుప్పంలో చంద్రబాబు సొంతింటి నిర్మాణం పనులు ప్రారంభం

### ఆర్నెళ్ల పాటు ఎదురుచూపు.. ఎట్టకేలకు పికెఎం ఉడా నుంచి లభించిన అనుమతులు



కదిరి ఓబనపల్లి వద్ద చంద్రబాబు సొంతింటినిర్మాణంకు భూమిపూజ చేస్తున్న టిడిపి నేతలు

కుప్పం, జూలై 23 ప్రభాతవార్త : ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో నిరి ్మంచతలబెట్టిన సొంత ఇంటి నిర్మాణంకు బాలారిష్టాలు తొలగాయి. ఆర్నెల్లపాటు గృహ నిర్మాణం అనుమతుల కోసం ఎదురుచూపులు చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా) అనుమతులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రావణమాసం మంచి ముహూర్తం ఉండడంతో చంద్రబాబు సొంతింటి నిర్మాణం పనులకు అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ తదితరులు భూమిపూజ నిర్వహించారు. కాగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు ఎవరూ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనలేదు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజల కోరిక మేరకు కుప ్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సొంత ఇల్లు నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి వద్ద సర్వే నెం.7/6సి2, 7/6బి/2ఎ,7/6బి/1బి1లలో సుమారు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిలో తొలుత ఇంటి నిర్మాణంకు సంబంధించి ప్రహరీగోడ పనులు మొదలుపెట్టారు. గృహ నిరా ్మణంకు అవసరమైన సామగ్రిని కంటైనర్లలో హైదరాబాదునుంచి తరలించారు. ఇంటి నిర్మాణం అనుమతుల కోసం పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా)కు గతేడాది నవంబర్ నెలలో దరఖాస్తు చేశారు. అయితే సకాలంలో అనుమతులు మంజూరు కాలేదు. దీంతో చంద్రబాబు నాయుడు వ్యక్తి గత కార్యదర్శి మనోహర్ సంబంధిత అధికారులకు కోర్టు నోటీసులు సైతం పంపారు. ఈ వ్యవహారం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సైతం తన సొంతింటి నిర్మాణంకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం లేదని బహిరంగసభలో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా గత జూన్ నెలలో కుప్పం పర్యటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా జూన్ 15వతేదీ కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో చంద్రబాబు ఇంటి నిర్మాణం చేపడుతున్న స్థలంలో కొంత భాగం (దాదాపు పదిశాతం)ను పికెఎం ఉడాకు మార్టిగేజ్ (తనఖా) రిజిస్ట్రేషన్‌ను కుప్పం సబ్ రిజిస్ట్రార్ మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈపత్రాలను పికెఎం ఉడా అధికారులకు అందించిన నేపథ్యంలో ఎట్టకేలకు పికెఎం ఉడా అధికారులు అనుమతులు మంజూరు చేశారు. అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆదివారం ఎలాంటి ఆర్భాటం లేకుండా స్థానిక నేతలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

# పాకిస్థాన్ చేతిలో భారత్ ఘోర పరాజయం



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ ఫైనల్లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైంది. పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 128 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. పూర్తి ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తేలిపోయారు. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన భారత ఆటగాళ్లు ఫైనల్లో మాత్రం ఒత్తిడికి చిత్తయ్యారు. అనవసర తప్పిదాలతో మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. రాజవర్ధన్ హంగార్గేకర్ నోబాల్‌తో మొదలైన భారత్ తప్పిదాలు మ్యాచ్ ముగిసే వరకు కొనసాగాయి. మరోవైపు భారతజట్టు తప్పిదాలను అందిపుచ్చుకున్న పాకిస్థాన్ ఆటగాళ్లు చెలరేగారు. అద్భుత విజయంతో లీగ్ దశలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నారు. దాంతో భారత విజయం కోసం ఎదురు చూసిన అభిమానులకు నిరాశే ఎదురైంది. పాకిస్థాన్‌కు కాస్త లక్ కూడా కలిసి రాగా భారత్‌కు పరిస్థితులన్నీ ప్రతికూలంగా మారాయి. బ్యాటింగ్‌తో తాయబ్ తాహిర్ శతక్కొడితే బౌలింగ్‌లో సుఫియన్ ముఖీమ్, మహమ్మద్ వసీమ్, అర్షద్ ఇక్బాల్, మెహ్రాన్ ముంతాజ్ భారత్ పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్లకు 352 పరుగులు చేసింది. తాయబ్ తాహిర్ సెంచరీతో చెలరేగగా ఓపెనర్లు సైమ్ ఆయుబ్, సహిబ్జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రాజవర్ధనే హంగార్గేకర్, రియాన్ పరాగ్ రెండేసి వికెట్లు తీయగా హర్షిత్ రాణా, మానవ్ సుతార్, నిశాంత్ సింధు తలో వికెట్ తీశారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 40 ఓవర్లలో 224 పరుగులకు కుప్పకూలింది. అభిషేక్ శర్మ ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ యశ్ధుల్ పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఈమ్యాచ్‌కు డిఆర్ఎస్ సౌకర్యం లేకపోవడం భారత్ కొంపముంచింది. ఓపెనర్ సాయిసుదర్శన్, ఫస్ట్‌డౌన్ బ్యాటర్ నికిన్ జోస్ ఔట్ నిర్ణయాలపై సందేహాలు నెలకొన్నాయి. సాయి సుదర్శన్ ఔటైన బంతి నోబాల్‌అని, ఫీల్డ్ అంపైర్లతో పాటు టివి అంపైర్ గమనించలేదని భారత అభిమానులు ఆరోపిస్తున్నారు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత పేసర్ రాజవర్ధనే హంగార్గేకర్ చేసిన తప్పిదం టీమిండియా పతనానికి బాటలు వేసింది. నాలుగో ఓవర్ చివరి బంతికి ఓపెనర్ సైమ్ ఆయుబ్ క్యాచ్ ఔటయ్యాడు. అయితే అది నోబాల్ కావడంతో అతను బచాయించాడు. అప్పటికి అతను చేసింది కేవలం 16పరుగులు మాత్రమే. ఈ అవకాశంతో చెలరేగిన అతను హాఫ్ సెంచరీ బాదడంతో పాటు మరో ఓపెనర్ సహిబ్జాదా ఫర్హాన్‌తో కలిసి తొలి వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యంతో అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. ఈ భారీ భాగస్వామ్యం ఇతర బ్యాటర్లను స్వేచ్ఛగా ఆడేలా చేయగా భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టింది.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో టిడిపి పోటీ

### ●తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జులై 23, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెల్లడించారు. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్‌లో ఆదివారం ఆయన మహేశ్వరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. స్థానిక నియోజకవర్గ నాయకుడు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో వంద లాది మంది కార్యకర్తలతో నిర్వ హించిన భారీ ర్యాలీకి హాజరైన ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర విభజన జరిగినా తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపికి క్యాడర్ ఉందని తెలిపారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలోకి అభ్యర్థులను నిలుపుతామనీ ఔత్సాహికులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల పరిశీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చెరగని ముద్ర వేసిన స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన టిడిపిని తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారనే నమ్మకం తమకు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తు విషయానికి వస్తే తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చూసుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్రంలో టిడిపిని ప్రజల్లో తీసుకెళ్ళడానికి వచ్చే నెల ఆగస్టు 16 తేదీ నుండి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు జ్ఞానేశ్వర్ ప్రకటించారు.



## ఆకాశంలో తొలి పుట్టినరోజు వేడుక

### చిన్నారికి జీవితాంతం గుర్తుండిపోయేలా..

**తిరువనంతపురం, జులై 23:** తన మొదటి పుట్టినరోజు విమానంలో ప్రయాణిస్తున్న చిన్నారికి ఇండిగో విమానయాన సంస్థ సర్‌ప్రైజ్ ఇచ్చింది. విమానంలోనే ఆ చిన్నారి పుట్టినరోజు వేడుకలను నిర్వహించింది. దాంతో ప్రయాణికులంతా చప్పట్లతో బేబికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన వీడియోనుచిన్నారి తండ్రి జోయెల్ లాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా అది వైరల్‌గా మారింది. ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న బ్యూలా లాల్ అనే పాప మొదటి పుట్టినరోజని సిబ్బందికి తెలిసింది. దాంతో కెప్టెన్ వెంటనే మైక్ అందుకున్నాడు. లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ దయచేసి వినండి. నేను మీ కెప్టెన్ అగస్టీన్. ఇప్పుడు అది ముఖ్యం కాదు. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇవాళ మనతోపాటు ఓ పాప ప్రయాణిస్తోంది. ఆమె మొదటి పుట్టినరోజు నేడు. అందుకే కేక్ కట్ చేస్తున్నాం. అందరికి పంచిపెడతాం అంటూ ప్రకటన చేశాడు. దాంతో విమానంలోని ప్రయాణికులంతా పాపకు అభినందనలు తెలిపారు. ఈ వీడియో షేర్ చేసిన అతి స్వల్పకాలంలోనే నెటిజన్ల నుంచి విశేష స్పందన లభించింది. దానికి దాదాపు 10 లక్షల వ్యూస్ వచ్చాయి. చాలా మంచిది. మీరు ఈ వీడియోలో ఆ ఆనంద క్షణాలను పంచుకోవడం చాలా బాగుందని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. అది అద్భుతమైన పని. చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ మరో నెటిజన్ పేర్కొన్నాడు. కేరళలోని కొచ్చి విమానంలో దిగగానే పాపతో ఇండిగో సిబ్బంది చాక్లెట్ కేక్ కట్ చేయించారు.

## సునీత భర్త సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలం అవాస్తవం

### వివేకా పిఎ కృష్ణారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులకు ఆయన తనయ డాక్టర్ సునీతా రెడ్డి భర్త డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలంలో వాస్తవం లేదని వివేకా పిఎ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ విషయమై ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ 2019 మార్చి 13వ తేదీన గూగుల్ టేకవుట్ ప్రకారం తనతో శివశంకర్ రెడ్డి వున్నట్లు సునీత భర్త రాజశేఖర్ రెడ్డి చెప్పడం సరికాదని అన్నారు. ఆ రోజున తాను వివేకా ఇంటి వాస్తు చూపించేందుకు సూర్యనారాయణ అనే వాస్తు నిపుణుడిని తీసుకువచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన వివేకా ఇంటికి వచ్చి వాస్తు ప్రకారం చిన్నపాటి మార్పులు చేయాలని సూచించారని, ఈ సమయంలో శివశంకర్ రెడ్డి అక్కడ లేదని కృష్ణా రెడ్డి తెలిపారు. అయితే ఆ సమయంలో శివశంకర్ రెడ్డి వివేకా ఇంట్లో తనతో వున్నట్లు, తాను ఫోన్‌లో మాట్లాడినట్లు రాజశేఖర్ రెడ్డి సిబిఐకి వాంగ్మూలం ఇవ్వడం సరైంది కాదని ఆయన వెల్లడించారు. ఆరోజున శివశంకర్ రెడ్డి వివేకా ఇంట్లో లేదని, తాను ఆయనను కలువ లేదని కృష్ణారెడ్డి తెలిపారు. ఆ రోజున వివేకా ఇంట్లో తనతో పాటు వాస్తు నిపుణుడు సూర్యనారాయణ మాత్రమేనని, ఈ సమయంలో తాను రాజశేఖర్ రెడ్డితోపాటు ఎవరికీ ఫోన్ చేయలేదని ఆయన తెలిపారు. కావాలంటే ఈ విషయంలో క్లారిటీకోసం వాస్తు నిపుణుడు సూర్యనారాయణను సంప్రదించవచ్చని కృష్ణారెడ్డి తెలిపారు. అయితే ఈ విషయంలో రాజశేఖర్ రెడ్డి ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు, ఆరోపణలు చేశారో తెలియదని ఆయన వెల్లడించారు.

# కాంగ్రెస్ శ్రేణులారా.. వంద రోజులు కష్టపడండి

- పార్టీ అధికారంలోకి వస్తుంది
- కాంగ్రెస్‌లో చేరిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్, బిజెపి నేతలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ శ్రేణులు వంద రోజులు కష్టపడాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. వంద రోజులు కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ధీమాను వ్యక్తంచేశారు. ఆదివారం గద్వాల నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నేతలు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. పలువురు బిఆర్ఎస్, ఎంపిటిసి, సర్పంచ్‌లు, మాజీ సర్పంచులు చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల జిల్లా బంగ్లాలో బందీ అయిందన్నారు. గద్వాల ప్రజలను బంగ్లా ముందు బానిసలుగా మార్చారన్నారు. గద్వాల జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట అని, కొందరు నేతలు బిఆర్ఎస్‌లోకి, బిజెపిలోకి పోయినంత మాత్రన కాంగ్రెస్ బలహీనపడదన్నారు. బలహీన వర్గాలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. ఈ సారి గద్వాల జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. కెసిఆర్ బలమైన నాయకులను ఒక్కొక్కరుగా అడ్డు తొలగించుకుంటున్నారు. పాలమూరు బిడ్డకు సోనియాగాంధీ పిసిసి ఇచ్చిన గౌరవించిందన్నారు. పాలమూరు వెనుకబడిన జిల్లా కాదు, వెనుకబడిన వారిని నడిపించే జిల్లా అని చాటాలన్నారు. గద్వాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. పాలమూరు జిల్లాలో 14 సీట్లకు 14 సీట్లను గెలుపించుకుని తీరుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసుకుందామన్నారు. సిఎం కెసిఆర్‌కు తాను ఒక సవాల్ విసురుతున్నానని, తన పాలనపై నమ్మకం ఉంటే కెసిఆర్ గజ్వేల్‌లో పోటీ చేయాలని, సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులారా వంద రోజులు కష్టపడితే అధికారం మనదే అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

## బిజెపి హటావో దేశ్‌కి బచావో!

### రాష్ట్రవ్యాప్తంగా సేవ్ ఆర్టీసి అంటూ ఎర్రజెండా పోరు

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జులై 23, ప్రభాతవార్త:** బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో వామపక్షాలతో కలసి పోరాటం నిర్వహించేందుకు సన్నద్ధమౌతున్నామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. ఆదివారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నిత్యవసర సరుకుల ధరలు పెంచడంతో పాటు దేశంలో మతం పేరుతో యువతను రెచ్చగొడుతూ శాంతిభద్రతలకు బంగం కలిగిస్తోందని మండి పడ్డారు. మణిపూర్ ఘటనపై దేశ ప్రధాని మోడీ బాధ్యత వహించి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్ధుబాటుపై మిత్రపక్షాలతో చర్చ జరుగుతోందన్నారు. బిజెపిని దేశం నుండి తరిమి కొట్టేందుకు వామపక్షాలతో కలసి పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిపోల ఎత్తివేతకు కుట్ర పన్ను తోందని దీనికి నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి 30 వరకు సేవ్ ఆర్టీసి పేరుతో డిపోల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌తో పొత్తు పై ఇప్పటి వరకు ఎలాంటి చర్చ జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని నిరుపేదలకు డబుల్‌బెడ్ ఇళ్లు, అర్హులకు పెన్షన్లు, రేషన్ కార్డులు అందించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 7న కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేష్, జాగిరి సత్యనారాయణ, కొమురయ్య, ఆయా మండలాల కార్య దర్శులు కొమ్ముల భాస్కర్, గోపి, రూపేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, రజిని, ఆదిరంగారెడ్డి, బన్సీలాల్, సంజీవరెడ్డి, ప్రతాపరెడ్డి, వేల్పుల శ్రీనివాస్, రాజు, శ్రీని వాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపరిసరాలను శుభ్రం చేసుకోవాలి

### పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** మన ఇంటి పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలని చెబుతూ.. వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఇంటి పరిసరాలను ఆదివారం స్వయంగా శుభ్రం చేశారు. జీహెచ్ఎంసీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు దోమల నివారణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కోకాపేట్‌లోని తన నివాసంలో 10 నిమిషాలు దోమల నివారణ కోసం ఇంటి పరిసరాలలో నిల్వ ఉండే నీరును స్వయంగా మంత్రి తానే తొలగించి చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం.. ఆరోగ్యవంతమైన కుటుంబం సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు కేటాయించి కుటుంబ సమేతంగా మన ఇంటి పరిసరాలను, నిల్వ ఉండే నీటిని శుభ్రం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని.. ముఖ్యంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా లేకున్నా.. నీరు నిల్వ ఉన్నా దోమలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. వాటి ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండాలంటే దోమల నివారణకు అందరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పూల కుండీలు, కొబ్బరి చిప్పలు వంటి చోట్ల నిలువ ఉండే నీళ్లల్లో దోమల లార్వా ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఆరోగ్యం విషయంలో ప్రివెషన్ ఈజ్ బెటర్‌దెన్ క్యూర్ అని అందరూ గుర్తు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ఎప్పుడైనా వ్యాధులు రాకుండా ముందుగా జాగ్రత్త పాటించడం వల్లనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. మరీ



ముఖ్యంగా చిన్న పిల్లలు అలర్ట్‌గా ఉండాలని సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతో పాటు పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సాధ్యమైనంత మేరకు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, గ్రామ పంచాయతీల్లోని సిబ్బంది వీధులను శుభ్రం చేస్తున్నా.. మన ఇంటి పరిసరాలను మనం శుభ్రం చేసుకోవాలని మంత్రి తెలిపారు. వర్షాకాలం కాబట్టి ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నదని మంత్రి హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీ దయాగ్నస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేస్తోంది. అదేవిధంగా మందులతో పాటు ఇతర అన్ని సౌకర్యాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశాం. కాబట్టి అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. అనారోగ్యానికి గురైతే ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు.

## వాటర్‌వర్క్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 23, ప్రభాతవార్త:** వాటర్‌వర్క్స్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు జీవో 14, 60పై సంతకంచేసిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహామండలిచైర్మన్ పులిమామిడి నారాయణ, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో వారు మాట్లాడారు. ఎన్నో రోజుల నుంచి ఎదురుచూపులు చూస్తున్న వాటర్‌బోర్డు ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుపై సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ కార్మికులు, నాయకులను రాష్ట్ర సచివాలయానికి పిలుపించుకుని సిఎం కెసిఆర్ అభినందనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు విషయంలో రాష్ట్ర ఐటిశాఖమంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ బి.వినోద్‌కుమార్, వాటర్‌బోర్డు ఎండి దాన కిషోర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, బాలరాజ్, కమలాకర్, యాదగిరి, నరేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యానికి దారితీసే గురకనిద్ర

### వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

### రాష్ట్రంలో మొట్టమొదటి స్లీప్ థెరపెటిక్స్ కేంద్రం ప్రారంభం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** గురకనిద్ర అనారోగ్యానికి దారితీస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం ఫిలింనగర్ జూబ్లీహిల్స్‌లో రాష్ట్రంలోనే మొట్టమొదటి స్లీప్ తెరపెటిక్స్ కేంద్రాన్ని హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురకనిద్ర అనేక అనర్థాలకు దారితీస్తుందని, దీంతో పాటు నిద్ర రాకపోవడం, నిద్రలో నడవటం, అతిగా నిద్ర పోవడం వంటి సమస్యలకు స్లీప్ తెరపెటిక్స్ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. గురకనిద్ర నిద్రలేమి సమస్యలు ప్రతి ఒక్కరికీ ఇబ్బంది కలిగిస్తోందని, స్లీప్ తెరపెటిక్స్ కేంద్రంలో చక్కని పరిష్కారం దొరుకుతుందని, ఈ కేంద్రం ఫౌండర్, కం డైరెక్టర్ డాక్టర్ హర్శిని ప్రతీక్ వినూత్న ఆలోచనలకు రూప కల్పన చేశారని హరీష్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసన మండలి చీఫ్ విప్ టీ. బాను ప్రసాద్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వెంకటేష్, ఐఎంఏ రాష్ట్ర అధ్య క్షుడు డక్టర్ బీఎన్ రావు, పల్మాలజిస్టులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శుభాకర్, డాక్టర్ పవన్, స్లీప్ తెరపెటిక్స్ ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ హర్శిని, ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఆర్‌సిని వెంటనే నియమించాలి

- పదోన్నతులకు వారంలో షెడ్యూల్ ప్రకటించాలి
- పండిత, పిఇటిల అప్‌గ్రేడేషన్ చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెంటనే నూతన పీఆర్‌సీని నియమించి.. ఐఆర్‌ను ప్రకటించాలని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బదలీలపైన కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున వారం రోజుల్లో పదోన్నతులకు షెడ్యూల్‌ను జారీ చేయాలన్నారు. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుకరి భిక్షం గౌడ్‌తోపాటు జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గత 23 సంవత్సరాలుగా పదోన్నతులకు నోచుకోని పండిత, పీఈటీల అప్‌గ్రేడేషన్ చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సీపీఎస్ అమలు కాకముందే వారి నియామక ప్రక్రియ సాగింది. కావున వారికి పాత పెన్షన్‌ను పునరుద్దరించాలని కోరారు. నూతన ఈహెచ్ఎస్ పాలసీని వెంటనే ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు మొదటి తారీఖున జీతాలు చెల్లించాలని.. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే చెల్లించాలన్నారు. 13 జిల్లాల్లో ఆగిపోయిన స్పౌజ్ ఉపాధ్యాయుల బదలీలు వెంటనే చేపట్టాలన్నారు. 317 జీవో బాధితులను ఖాళీల వారీగా దశల వారీగా ఆయా సొంత జిల్లాలకు పంపించాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ప్రకటించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బైక్ అదుపుతప్పి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**ఘట్‌కేసర్, జులై 23, ప్రభాతవార్త:** బైక్ అదుపుతప్పి ఓసాఫ్ట్‌వేర్ ఉద్యోగికి తీవ్రగాయాలై మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీనగర్‌కు చెందిన డాక్యుమెంట్ రైటర్ కెవిఎల్ఎన్ చారీ కుమారుడు కందూరి సూరజ్ (26) శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు. సూరజ్ తన స్నేహితుని కారు తీసుకొని వెళ్లి పని ముగింపుకొని తిరిగి రాత్రి 10 గంటలకు ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్నేహితులు వంశీకృష్ణ, ప్రవీణ్ ఇంటికి కారు అప్పగించడానికి వెళ్లాడు. రాత్రి 12:30 గంటల సమయంలో తిరిగి తన బైక్ (టిఎస్08హెచ్‌డి-8042)పై శివారెడ్డిగూడలోని తన ఇంటికి బయలుదేరారు.

ఈ క్రమంలో మాధవరెడ్డి వంతెన వద్ద బైక్ అదుపుతప్పి రహదారి సేఫ్టీఇనుప రాడ్‌ను ఢీకొట్టింది. దీంతో సూరజ్ ఇనుప రాడ్‌తో బలమైన గాయంకాగా బైక్ అతని మీద పడిపోయింది. అర్ధరాత్రి 12:40 గంటలకు వంతెనపైన వాహనాలు రాకపోవడంతో ఎవరు చూడలేదు. అప్పటికే సూరజ్ మృతిచెందగా అటుగా ఓవచ్చిన వాహనదారుడు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని ఆసుపత్రికి తరలించారు.

కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన పోలీసులు మృతుని వివరాలు సేకరించి శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించగా ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. సూరజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడని ఇంకా వివాహం కాలేదని మృతుని మేనమామ ధారూరి రవికాంత్‌చారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం బోనాల పండుగ కాగా సూరజ్ మృతితో చారీ కుటుంబంలో విషాదం నెలకొంది.

## పాత పెన్షన్ సాధనకు ఐక్యవేదికలో భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్సీ నర్సిరెడ్డి





కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 23 ప్రభాతవార్త:** పాత పెన్షన్ సాధన కోసం ఐక్య వేదికలో భాగస్వాములు కావాలని శాసనమండలి సభ్యుడు ఎ.నర్సి రెడ్డి పిలుపు నిచ్చారు. రైల్వేలు, బ్యాంకింగ్, బీమా, సెంట్రల్ గవర్నమెంట్‌లోని వివిధ రంగాల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంయుక్తంగా జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌గా ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, కాన్‌ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి అజీజ్ అహ్మద్ అధ్యక్షతన ఆదివారం బాగ్‌లింగంపల్లి సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో సభ జరిగింది. పాత పెన్షన్ సాధన కోసం జాతీయ స్థాయిలో విశాల ఐక్యవేదిక ఏర్పాటు కావడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ విశాల ఐక్యవేదికలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా మాట్లాడుతూ దేశంలో మొదటగా ఎన్‌పిఎస్‌ను సమర్ధించినటువంటి కాంగ్రెస్ తదనంతర ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల వాగ్దానం చేసి, తన మాట నిలబెట్టుకుని మళ్లీ ఓపీఎస్‌ను పునరుద్ధరించిందన్నారు. పాత పెన్షన్ విధానం కార్మిక, ఉద్యోగ వర్గాలకే కాక దేశానికి కూడా చాలా ఉపయోగకరమన్నారు. దేశంలోని ఉద్యోగ కార్మి కులందరికీ పెన్షన్ సౌకర్యం సునాయసంగా అందించవచ్చున్నారు. ఎన్పీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించే వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉధృతమైన పోరాట కార్యక్రమాలు చేపట్టాలని సదస్సు తీర్మానించింది. టిఎస్ యూటిఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి చావ రవి, టిపిటిఎఫ్ అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్, డిటిఎఫ్ అధ్యక్షుడు ఎం.సోమయ్య, శ్రీకాంత్ గౌడ్(రక్షణ శాఖ), టిఆర్‌టిఎఫ్ అధ్యక్షుడు యు.పోచయ్య, జి.తిరుపతి(ఎల్ఐసి), శ్రావణ్‌కుమార్(పోస్టల్), సతీష్ బాబు(రూరల్ బ్యాంక్స్) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కొత్తగా 1,700 పిఎసిఎస్‌లు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్) భారీగా పెంచాలని రాష్ట్ర సర్కార్ యోచిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 906 సహకార సంఘాల ఉండగా, వాటిని ఏకంగా 2,600 వరకూ పెంచాలని ఆలోచన చేస్తోంది. కేంద్ర ప్రతిపాదనలకు అనుగుణంగా రాష్ట్రంలో సహకార వ్యవస్థను విస్తరిచడంతో పాటు, దాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించినట్లు సహకార శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా దేశంలో సహకార వ్యవస్థ బలోపేతానికి ఇటీవల కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రతీ గ్రామ పంచాయితీలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ తెలిపింది. వీటికి సంబంధించి దాదాపు ఏడాది కాలంగా ఈ నూతన సహకార విధానానికి అవసరమైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వం కోరుతోంది.

దేశ వ్యాప్తంగా మొత్తం 8 లక్షల 6 వేల సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 63 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. వాటిని 2026 సంవత్సరానికి కల్లా 3 లక్షలకు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. నేటికీ సహకార సంఘాలు లేని గ్రామాల్లో బహుళార్థ సాధక, పాడి రైతుల కోపరటివ్‌లు, మత్స్యకార సహకార సంఘాలను నెలకొల్పాలని ప్రతిపాదించింది. 2024 మార్చి 31 తేదీకి ముందే ప్రారభించే కొత్త సహకార సంఘాలకు నూతన పరిశ్రమల మాదిరిగా 15 శాతం పన్ను రాయితీ ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే 2023-24 వార్షిక బడ్జెట్‌లో 1,149 కోట్ల రూపాయలను కేటాయించింది.

వీటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు చేరువలో ఉండేలా సహకార సంఘాలను ఏర్పాటుకు ఉపక్రమిస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

## మత్తుపదార్థాల అక్రమ రవాణా

- రూ.15 లక్షల విలువచేసే 4.5 కిలోల మత్తు పదార్థాల స్వాధీనం
- పోలీసుల అదుపులో నిందితుడు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 23, ప్రభాతవార్త :** మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.15 లక్షల విలువచేసే మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ బార్మర్ జిల్లాకు చెందిన రమేష్‌కుమార్ (33) బతుకుదెరువు కోసం హైదరాబాదుకు వచ్చి నాగోల్ రామాలయం వద్ద నివాసం ఉంటూ స్టీల్ రైలింగ్ పని చేస్తున్నాడు.

సులువుగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో రాజస్థాన్‌కు చెందిన చెన్నారంతో పరిచయం చేసుకొని మత్తు పదార్థాల సరఫరా చేసేందుకు వ్యాపారాన్ని మొదలుపెట్టాడు. రాజస్తాన్ నుంచి సరఫరా అవుతున్న మత్తు పదార్థాలను నగరంలో విక్రయిస్తున్నాడు. రాజస్థాన్ నుంచి తీసుకు వస్తున్న రూ.50 వేల విలువైన మత్తు పదార్థాన్ని నగరంలో రూ.4లక్షలకు రమేష్‌కుమార్ విక్రయిస్తున్నాడు. ఇటీవల రమేష్‌కుమార్ పాపిస్ట్రా డ్రగ్స్ (ఓపిఎం) మత్తు పదార్థం అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటి పోలీసులు నిగా పెట్టారు. రమేష్‌కుమార్‌పై నిగా పెట్టిన ఎస్‌ఓటి పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించగా అతని వద్ద రూ.15 లక్షల విలువచేసే 4.5కిలోల పాపిస్ట్రా డ్రగ్స్ (ఓపిఎం) లభ్యమ య్యాయి. మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు రమేష్ కుమార్‌ను అదుపు లోకి తీసుకున్నారు. వెంటనే రమేష్‌కుమార్‌ను చైతన్యపురి పోలీసులకు అప్పగించి మత్తుపదార్థాలను కూడా పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.





పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు చిత్రంలో నిందితుడు రమేష్‌కుమార్

## రిజర్వు బ్యాంక్‌లో ఉద్యోగాల పేరిట మోసం.. ఇద్దరు అరెస్టు

**హైదరాబాద్ (మలక్‌పేట్), జులై 23, ప్రభాతవార్త:** రిజర్వు బ్యాంక్‌లో అటెండర్, క్లర్కు పోస్టులు ఇప్పిస్తామని పలువు వద్ద నుంచి రూ. 8లక్షలు కాజేసిన ఇద్దరిని వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేసిన సంఘటన చాదర్‌ఘట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం., కర్నూల్ జిల్లాకు చెందిన సంజీవయ్య(42) టౌలిచౌక్‌కు చెందిన ఫిరోజ్ సులేమాన్(52) లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో క్లర్క్ ఇతర ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి వద్ద నుంచి రూ.8లక్షలు కాజేశారు. బాధితులకు నఖిలీ జాబ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. ఒక్కొక్కరు రూ. 6లక్షల చొప్పున ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ముందుగా రూ. 8లక్షలను కాజేశారు. నఖిలీ ఆఫర్ లెటర్లు తీసుకున్న వారు రిజర్వు బ్యాంకుకు వెళ్లి జాబ్ ఆఫర్ లెటర్లు చూపించగా అటు వంటివి ఇక్కడ ఏమి లేవని చెప్పడంతో బాధితులు మోసపోయినట్లు గ్రహించారు. దీంతో బాదితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మోసానికి పాల్పడిన సంజీవయ్య, సులేమాన్‌లను అరెస్టు చేశారు. కాగా మరో నిందితుడు కిరన్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పిఇసిలో పొన్నంకు దక్కనిచోటు

### గాంధీభవన్ వద్ద అనుచరుల నిరసన

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అనుచరులు ఆందోళనకు దిగారు. పిసిసి ఎన్నికల కమిటీలో పొన్నం ప్రభాకర్‌కు చోటు దక్కలేదంటూ నిరసన వ్యక్తం చేశారు. పొన్నంకు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఏ కమిటీలోనూ పొన్నం ప్రభాకర్‌కు స్థానం కల్పించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఏఐసిసి నియమించిన ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పిఈసి)లో చోటు లభించికపోవడంతో పొన్నన ప్రభాకర్ కొంత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. మరోసారి బిసి నేత ఈరవర్తి అనిల్‌ను కూడా పక్కన పెట్టారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడు పొన్నం ప్రభాకర్‌కు ఎన్నికల కమిటీల్లోనూ చోటు కల్పించాలంటూ శనివారం సాయంత్రం వరకు పొన్న ప్రభాకర్ అనుచరులు డెడ్‌లైన్ విధించారు. అయితే రాష్ట్ర నాయకత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్‌కు పెద్ద సంఖ్యలో కరీంనగర్ జిల్లాకు చెందిన నాయకులు తరలివచ్చారు. బిసి నేతలకు అన్యాయం చేస్తున్నారంటూ డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## మణిపూర్ సంఘటనపై ప్రధాని బాధితులకు భరోసా ఇవ్వాలి

### సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** మణిపూర్ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడి స్పందించి బాధితులకు భరోసా కల్పించాలని సికింద్రాబాద్



డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మణిపూర్ సంఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లా డుతూ మణిపూర్‌లో జాతీ వైషమ్యాలు పెచ్చుపెరిగిపోయి మారణహోమం జరుగుతుంటే మోడీ మణిపూర్ మంటల్లో రాజకీయ చలి కాచుకుంటు న్నారంటూ మండిపడ్డారు. తక్షణమే బాధితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

# సూర్య ప్రతిష్టాత్మక చిత్రం 'కంగువ'

నేషనల్ అవార్డు విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కంగువ'. ఈచిత్రం టీజర్‌ను ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం విడుదల చేశారు.. ఈసినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.. బాలీవుడ్ తార దిశాపటానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. చారిత్రక నేపథ్యంతో బ్లాక్‌బస్టర్ డైరక్టర్ శివ రూపొంది



స్తున్నారు.. పాన్‌వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో ఈచిత్రం తెరకెక్కుతోంది.. త్రీడీలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. కంగువ టీజర్ ప్రస్తుతం ఇంగ్లీషు, హిందీ,తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. మరో నాలుగు భాషల్లో త్వరలోనే టీజర్‌ను రిలీజ్ చేయనున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది.. ఈసినిమాను ఒక విజువల్ వండర్‌గా ప్రేక్షకులకు ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు మూవీ టీం శ్రమిస్తోంది.. టాప్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల ద్వారా వచ్చే ఏడాది సమ్మర్‌లో 'కంగువ' ను విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# 'మిషన్ తషాఫి'లో తిరువీర్ క్యారెక్టర్

తిరువీర్.. ఇపుడు తెలుగు సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలతో ఆకట్టుకుంటూ విలక్షణ నటుడుగా తనదైన గుర్తింపును సంపాదించుకున్నారు. ఓవైపు సినిమాలతోపాటు ఓటిటి మాధ్యమంలోనూ తిరువీర్ రాణిస్తున్నారు.. ఇపుడు టాప్ ఓటిటి మాధ్యమాల్లో ఒకటైన జీ5 ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న వెబ్‌సిరీస్ మిషన్ తషాఫిలో ఆయన కీలకపాత్రలో నటిస్తున్నారు.. దానికి సంబంధించిన జీ5 అధికారిక ప్రకటనను విడుదల చేసింది.. ఎంగేజింగ్ థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలతో





సినిమాలను తెరకెక్కిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రవీణ్ సత్తారు ఈ వెబ్‌సిరీస్‌ను డైరెక్టు చేస్తున్నారు. నిర్మాత ప్రణతిరెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్ షూటింగ్ అనుకున్న ప్లానింగ్ ప్రకారం శరవేగంగా పూర్తవుతుందని అన్నారు.. ఇపుడు వెర్సటైల్ యాక్టర్ తిరువీర్ ఈ టీమ్‌లో జాయిన్ కావటంపై మేకర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. తిరువీర్ బర్త్‌డే సందర్భంగా మిషన్ తషాఫిలో ఆయన నటిస్తున్నారంటూ జీ5 అధికారికంగా ప్రకటించింది.. తిరువీర్ విలక్షణ నటనతో తన పాత్రను డైరెక్టర్ ఊహించిన దానికంటే ఇంకా లెటర్ అవుట్‌పుట్ ఇస్తారని మేకర్స్ భావిస్తున్నారు. ప్రవీణ్ సత్తారు వంటి డైరెక్టర్‌తో కలిసి పనిచేయటంపూఇ తిరువీర్ సైతం ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇండియాలో భారీ విధ్వంసాన్ని సృష్టించటానికి ప్రయత్నిస్తున్న ఒక విదేశీ తీవ్రవాద సంస్థకి. ఇండియన్ రా ఏజెంట్స్‌కి మధ్య నడిచే భావోద్వేగతమైన హై ఇంటెన్స్ యాక్షన్ స్పై థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. 8 ఎపిసోడ్స్ ఉన్న మిషన్ తషాఫి వెబ్‌సిరీస్‌ను ఫిల్మ్ రిపబ్లిక్ బ్యానరపై ప్రణతి రెడ్డి నిర్మిస్తున్నారు.

# వేడివేడిగా 'రాజుగారి కోడి పులావ్'

ఏఎంఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిళ్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'రాజుగారి కోడి పులావ్'.. కుటుంబ కథా విచిత్రం అనేది ట్యాగ్‌లైన్.. ఈ సినిమాకు శివ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో శివ కోన ఈటివి ప్రభాకర్,నేహాదేశ్ పాండే, కునాల్ కౌశల్ తదితరులు నటిస్తున్నారు,ప్రమోషన్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి.. ట్రైలర్ విడుదల అవటం తో సోషల్‌మీడియాలో మంచి బజ్ ఏర్పడింది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగించుకుని



ఆగస్టు 4న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు శివ కోన మాట్లాడుతూ, సినిమాను నమ్మి చిన్న క్యారెక్టర్ అయినా మాకెంతో బ్యాక్‌బోన్‌గా ఉన్న ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. సినిమా కోసం యూనిట్ చాలా కష్టపడిందన్నారు. రచన సహకారం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన రవి మాట్లాడుతూ, ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రమ్య గిరీష్, హీరో అభిలాష్, హీరోయిన్ ప్రాచీ ఠాకూర్, కునాల్ కౌశిక్, హీరోయిన్ నేహా దేశ్‌పాండే, టైటిల్ పాత్రలో నటిస్తున్న ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.ఆగస్టు 4న ఈచిత్రం విడుదల కానుంది.



## మరో 4 రోజుల్లో మెగా పండుగ

## 27న 'భోళాశంకర్' ట్రైలర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఆదివారం మరో బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రం ట్రైలర్‌ను ఈనెల 27న విడుదల చేయనున్నారు.. మరో 4 రోజుల్లో మెగా పండుగ ప్రారంభం కానుంది.. ఇప్పటికే టీజర్, పాటలతో మేకర్స్ కావాల్సినంత వినోదాన్ని పంచారు.. ఇపుడు బిగ్‌ఎంటర్‌టైన్‌మెంట్ రాబోతోంది.. పోస్టర్‌లోచిరంజీవి చేతిలో కత్తి పట్టుకుని ఫెరోషియస్‌గా కన్పించారు. తమన్నా భాటియా, కీర్తిసురేష్, సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఆగస్టు 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.




# వరుణ్‌తేజ్ సరసన మీనాక్షి చౌదరి

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ వైవిధ్యమైన చిత్రాలు చేస్తున్నారు. పలాసతో విజయం సాధించిన దర్శకుడు కరుణకుమార్ దర్శకత్వంలో తన 14వచిత్రానికి సైన్ చేశారు.వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు.. తాజాగా ఈచిత్రంలో వరుణ్‌తేజ్ సరసన జోడీగా మీనాక్షిచౌదరిని మేకర్స్






ఎంపిక చేశారు.. 1960 నేపథ్యంలో సాగే ఈచిత్రంలో హీరోయిన్ పాత్ర కీలకంగా ఉండబోతోంది.. మంచి పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న క్యారెక్టర్‌లో పర్ఫెక్ట్‌గా ఉంటుందని మీనాక్షిచౌదరిని ఎంపికచేసినట్టు తెలిపారు. విటి14 వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్ చిత్రం కానుంది.. ఆయన్ని మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేయటానికి దర్శకుడు పవర్‌ఫుల్ స్క్రిప్టును సిద్ధం చేశారు. ఈ పాత్ర కోసం వరుణ్‌తేజ్ కంప్లీట్ డిఫరెంట్‌గా మేకోవర్ అవుతున్నారు. ఈనెల 27న హైదరాబాద్‌లో విటి 14 లాంచింగ్ ఈవెంట్‌గాను గ్రాండ్‌గా నిర్వహించటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# నితిన్ 'ఎక్స్‌ట్రా' ఆర్డినరీ మ్యాన్

టాలెంటెడ్ హీరో నితిన్ హీరోగా రూపొందుతున్న 32వ చిత్రానికి 'ఎక్స్‌ట్రా' అనే టైటిల్‌ను ఖరారుచేశారు. రైటర్ దర్శకుడు వక్కంతం వంశీ సినిమాను తెరకెక్కిస్తున్నారు.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈచిత్రం ఇప్పటికే 60శాతం చిత్రీకరణను పూర్తిచేసుకుంది.. హ్యాపెనింగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా చిత్రీకరణ ప్రస్తుతం శరవేగంగా జరుగు తోంది.. ఆదివారం ఈసినిమా టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. డిఫరెం ట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. పోస్టర్ లో నితిన్ రెండు డిఫరెంట్ లుక్స్‌తో కన్పిస్తున్నారు.. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో కన్పించబోతున్నారు.. ఈచిత్రం డిసెంబర్23న విడుదల కానుందని నిర్మాతలు తెలిపారు.. హరీష్ జైన్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు వక్కంతం వంశీ మాట్లాడుతూ, ఎక్స్‌ట్రా క్యారెక్టర్ బేస్డ్‌స్క్రిప్టుతో , కిక్ తర్వాత ఆ రేంజ్ జోన్‌లో తెరకెక్కుతోందని తెలిపారు.. ఆడియెన్స్‌కు మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఉంటుందన్నారు. శ్రేష్ట్ మూవీస్ , ఆదిత్య మూవీస్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి ఈమూవీని నిర్మించనున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



# అందుకే..నేను చాలా లక్కీ అనుకుంటున్నా: రెబ్బా మోనికాజాన్


**అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్ హీరో శ్రీవిష్ణు హీరోగా రెబ్బా మోనికాజాన్ హీరోయిన్‌గా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన..జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిట్ టాక్ అందుకుంది. ఈ సందర్భంగా రెబ్బా మోనికాజాన్ మీడియాతో మాట్లాడింది. ఆమె మాటల్లోనే...**

నేను మలయాళీ అయినా బెంగళూరులో పెరిగాను.. అయితే నా చదువు అనంతరం కొన్ని యాడ్స్‌ల్లో నటించిన నేను మలయా ళంలో కొన్ని సినిమాలు చేశాను.. అయితే ఫారెన్సిక్ సినిమాకు మాత్రం మంచి పేరు వచ్చింది. అయితే తెలుగులో థియేటర్స్ రిలీజ్ అయిన నా మొదటి చిత్రం సామజవరగమన... బ్రో సినిమా లుక్ టెస్ట్‌కు వచ్చిన నేను వేరే ఫ్రెండ్ ద్వారా రాజేష్ గారిని కలవటం జరిగింది. ఈప్రాజెక్టు గురించి తెలియదు కానీ ఆ తర్వాత రామ్ అబ్బరాజు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేయటం జరిగింది.. బ్రో సినిమాలో చేయక పోయినా సామజ వరగమన వంటి మంచి సినిమాలో చేసినందుకు చాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమా నాకు స్పెషల్.. శ్రీవిష్ణుగారి సినిమాతో పరిచయం కావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.. సెట్‌లో ఆయన నా యాక్టింగ్‌కు మోడిలేషన్‌కు హెల్ప్ చేశారు. దర్శకుడు కూడ నా యాక్టింగ్ చాలా నాచురల్‌గా ఉండేలా నాలోని నటనను రాబట్టుకో గలిగారు. తెలుగులో నటించిన ఈసినిమా నాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అందుకే నేను చాలా లక్కీ అనుకుంటున్నాను. నా మొదట సినిమా తోనే సీరియర్ ఆర్టిస్టులైన నరేష్, శ్రీ విష్ణు ఇలా అందరితో వర్క్‌చేయటం చాలా సంతోషంగా ఉంది. విజయ్ సినిమాలో నటించాలనే కోరిక బిగిల్ సినిమా ద్వారా తీరింది.. ఆ పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుంది.. కథలో ఇంపార్టెన్స్ ఉంటే తెలుగులోనైనా కూడ ఎలాంటి పాత్రలైనా చేస్తాను. తెలుగు ఇండస్ట్రీలో పవన్‌కల్యాణ్‌గారంటే ఎంతోఇష్టం.. బ్రో సినిమాకు పనిచేయకపోయినా ఫ్యూచర్‌లో పనిచేసే అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను.. ఈసినిమా తర్వాత మలయాళంలో ఒక సినిమా రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. ఆ తర్వాత తెలుగులో కొన్ని స్క్రిప్టులు వింటున్నాను.. వాటి వివరాలు త్వరలోనే చెబుతా.. నెక్ట్స్ చేసే సినిమాకు తెలుగు నేర్చుకుని నేనే డబ్బింగ్ చెబుతాను.



# విశ్వక్‌సేన్ విఎస్10.. ముచ్చట్లు!

యంగ్ హీరో విశ్వక్‌సేన్ మూవీ విఎస్10 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూ రి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రం మొదటి భాగం షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. రెండో షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుంది.. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆగస్టు 6న ఉదయం 11.11 గంటల కు సినిమా టైటిల్‌ను ఒక గ్లింప్స్‌ద్వారా అనౌన్స్ చేస్తామని మేకర్స్ ఆదివారం ప్రకటిం చారు. ఈ చిత్రం కోసం విశ్వక్‌సేన్ మేకోవర్ అయ్యారు. గడ్డం, గిరజాల జుట్టుతో కన్పి స్తున్నారు. ఈసినిమా ఫస్ట్ సింగిల్‌ను త్వర లోనే విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది..



# సుమన్‌బాబు 'గిద్దలూరు పోలీస్‌స్టేషన్'

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం.. కానీ సమాజంలో పోలీసులంటే చిన్నచూపుఉంది.. దానికి కారణం సామాన్యుల్లో భయం అయితే, రాజకీయ నేతలకు లెక్కలేని తనం.. అయితే చట్టం ఎవరిచుట్టం కాదని, కర్తవ్యమే ప్రాణం అని నిరూపించిన ఒక పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ కథే 'గిద్దలూరు పోలీస్‌స్టేషన్' అని మేకర్స్ తెలిపారు. శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోంది.. ఈమూవీలో హీరోగా సిహెచ్‌వి సుమన్ బాబు పోలీసు ఆఫీసర్‌గా నటిస్తున్నారు. రఘు బాబు, అజయ్ ఘోష్, అదుర్స్ రఘు, గీతాసింగ్, నాగ మహేష్, నవీనారెడ్డి, రామ్, అబ్దు ల్, రాఘవ శర్మ తది తరులు నటిస్తున్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సినిమా ఫస్ట్ గ్లింమ్స్‌ను రిలీజ్ చేస్తామని తెలిపారు. డిసెంబర్ ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, అందరినీ ఆలరించేలా ఉంటుందని హీరో సుమన్‌బాబు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్, అనంతపూర్, కర్ణాటక ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతోందని తెలిపారు.



# చిన్న వయసులో మధుమేహం



చిన్న వయసులోనే మధుమేహమా ?
ఆహార మార్పుల వల్లనో, వాతావరణం వల్లనో చిన్న వయసులోనే చాలామంది మహిళలు మధుమేహం పాలవుతున్నారు. దాంతో పాటు ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలు కూడా వేధిస్తున్నాయి. వీటన్నిటినీ అదుపులో ఉంచేందుకు కొన్ని ఆహార పద్ధతులను పాటించాలంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం.

**బీన్స్..** మధుమేహం ఉన్నవారికి ఎక్కువగా ఆకలి వేస్తుంటుంది. రిఫైన్డ్ పదార్థాలతో చేసిన ఏ వంటకాలు తిన్నా షుగర్ పెరుగుతుంది. భోజనంలో భాగంగా బీన్స్ తీసుకుంటే దీనిలో ఉన్న పీచువల్ల కడుపునిండినట్టుగా అనిపిస్తుంది. తొందరగా ఆకలి వేయదు.

**బచ్చలి కూర..** ఏ కాలంలోనైనా దొరుకుతుంది. డైటరీ ఫైబర్స్, విటమిన్లు, క్లోరోఫిల్, క్యాల్షియం, జింక్ వంటి పోషకాలు ఇందులో ఉంటాయి. బచ్చలికూర రక్తంలో గ్లూకోజ్ స్థాయులను నియంత్రిస్తుంది.

**గోధుమలు..** చపాతీలు తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. దాంట్లో కూడా ప్రాసెస్ చేసిన మైదా పదార్థాలు తినకూడదు. ఇవీ రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. కాబట్టి పూర్తి పొట్టుతో ఉన్న గోధుమ పిండితో చేసిన చపాతీలు, పుల్కాలు, రొట్టెలు తినొచ్చు.

**వెల్లుల్లి..** దాల్చినచెక్కను రోజూ ఉదయాన్నే టీలో వేసుకొని తాగడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. నెలసరి సమయంలో వచ్చే సమస్యలను దూరం చేస్తుంది. అంతే కాక మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.
వెల్లుల్లి ఉపయోగించడం వల్ల రక్తంలో ఇన్సులిన్ స్థాయి పెరుగుతుంది. అది రక్తంలో చెక్కర స్థాయులను తగ్గిస్తుంది. ❑

## పనీర్ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి – మూడు కప్పులు, నెయ్యి–రెండు టేబుల్‌స్పూన్లు, బాదం పలుకులు – అరకప్పు, జీడి పప్పు–అరకప్పు, పనీర్–అరకప్పు, ఎండుద్రాక్ష- పావుకప్పు, బెల్లం–పావు కప్పు వాము–ఒక టీస్పూన్, యాల కుల పొడి – ఒక టీస్పూన్, దాల్చిన చెక్కపొడి – ఒక టీస్పూన్, ఉప్పు–తగినంత.

**తయారీ విధానం :** బాదం, జీడిపప్పు పలుకులను పొడి చేసుకోవాలి.
పనీర్‌ను చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఒక బౌల్‌లోకి వాటిని తీసుకుని అందులో ఎండుద్రాక్ష, బెల్లం వాము, యాలకుల పొడి, దాల్చిన చెక్కపొడి వేసి కలుపుకోవాలి. మరొక బౌల్‌లో రెండు కప్పుల గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఉప్పువేసి, కొద్దిగా నీళ్లుపోసి మెత్తటి మిశ్రమంల కలుపుకోవాలి. ఇప్పుడుపరోటాలు చేసుకోవడానికి మిశ్రమాన్ని చిన్న చిన్న భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో భాగాన్ని పొడి పిండిలో అద్దుతూ పరోటా చేసుకోవాలి. దాని మధ్యలో ఒక చెంచా డ్రై ఫ్రూట్ పనీర్ మిశ్రమాన్ని పెట్టాలి. తరువాత పరోటా చివరలు దగ్గరకు ఒత్తాలి. చపాతీ కర్రతో మళ్లీ పరోటా తయారు చేసుకోవాలి. వీటిని పాన్‌పై నెయ్యా వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. వేడి వేడిగా తింటే ఇవి చాలా రుచిగా ఉంటాయి. ❑

## వారిని ఆడుకోనివ్వండి..

బడులు ఉన్నాయి. 'ఇక ఆటలన్నీ బంద్' అనేయకండి. రోజూ కొంత సమయమైనా వారిని ఆడుకోనివ్వండి. అప్పుడే, వారిలో సృజనాత్మకత, సామాజిక చొరవ, మోటార్‌స్కిల్స్ వంటివి అలవడతాయంటారు మానసిక నిపుణులు.



**సామాజిక చొరవ:** ఈ రోజుల్లో ఎక్కువమంది పిల్లలకు ఆటవిడుపు టివినే అవుతోంది. అపార్ట్‌మెంట్ల సంస్కృతి, స్కూళ్ల పనితీరు, మారిన జీవనశైలి వంటివన్నీ ఇందుకు కారణాలే. ఒంటరిగా గడిపే అలవాటు గ్యాడ్జెట్లతోనే కాలక్షేపం చేసే విధానం మనిషి, ఎదుగుదలపైనా, వ్యక్తిత్వ వ్యవహారాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అందుకే రోజూ కుదరకపోయినా వారాంతాల్లోనైనా సరే. పిల్లలు తోటివారితో కలిసే ఏర్పాటు చేయండి. ఇలా ఇతర చిన్నారులతో కలిసి ఎగరడం, దూకడం, పరుగెత్తడం వంటివన్నీ వారికి సహజంగానే మోటార్ స్కిల్స్‌ని నేర్పిస్తాయి. మిగతా చిన్నారులతో సమన్వయాన్ని అలవాటుచేస్తాయి.

**విటమిన్ 'డి' :** నేటి పిల్లల్లో ఈ విటమిన్ లోపం ఎక్కువగానే కనిపిస్తోంది. సెలవు రోజుల్లో కనీసం అర్ధగంటైనా సరే వాళ్లని ఆరుబయట ఎండకి ఆడుకోనివ్వడమే దీనికి పరిష్కారమంటున్నారు దీనివల్ల ఎముకలు, చర్మ ఆరోగ్యానికి ఢోకా ఉండదని చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి ...** మీ పిల్లలకి తరచూఏ జలుబు, జ్వరాలు వస్తున్నాయా? దానికీ ఆటలే విరుగుడు. మట్టిలో ఆడుకోవడం వల్ల అందులోని హాని చేయని సూక్ష్మక్రిములు వారిలో రోగ నిరోధకశక్తిని పెంచుతాయట. పైగా ఆరుబయట ఆటలవల్ల ఆకలీ పెరుగుతుంది. అప్పుడు సరైన సమయానికి తిండి, నిద్రా చేరువవుతాయి. అంతేకాదు ఈ క్రీడలన్నీ వారి చిట్టి బుర్రల్లో కొత్త ఆలోచనలు పుట్టించేందుకు సాయపడతాయి కూడా. కాకపోతే ఆటనుంచి వచ్చాక స్నానం చేయడం అలవాటు చేయాలి. ❑

## ధృతరాష్ట్ర కౌగిలి

ప్రశాంతత అనేది కొరుకంటే వచ్చేది కాదు. సాధన ద్వారా పొందాలి. ముందు అహంకారం పోవాలి. అప్పుడే ప్రశాంతత అలవడు తుంది. వ్యక్తికి ఎన్ని సమస్యలున్న ప్రశాం తంగా జీవించడం నేర్చుకోవాలి. మాటలు బాగా తగ్గించుకోవాలి. అనవసరమైన వాటి జోలికి వెళ్లక పోవడమే ఉత్తమం. ఏ సమస్య వచ్చినా తొనకకూడదు ధైర్యంతో అడుగువేయాలి. విగ్రహ శక్తి లేకనే రావణుడు అబాసుపాలయినాడు. ప్రశాంతతతో ఉన్నాడు కనుకనే ధర్మరాజుకు విజయం దక్కింది యుద్ధంలో అందరిని పోగొట్టుకున్నా ధృతరాష్ట్రుడు ప్రశాంతత అలవర్చుకోలేదు. పైగా పగతో రగిలిపోయాడు పాండవులు సజీవులుగా ఉండటంతో వాళ్లల్లో ఒకరినైనా అంతం చేయాలనే చెడు ఆలోచన కలిగింది. మహాభారత యుద్ధంలో భీముడే చాలా వరకు కౌరవ సమూహాన్ని సంహరించాడు. యుద్ధం అంతా అతని చుట్టే తిరిగింది. అది తెలిసే ధృతరాష్టుడు భీముడి నే లక్ష్యం చేసుకున్నాడు. విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడినే లక్ష్యం చేసుకున్నాడు విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడిని ఆలింగనం చేసుకుని చంపాలని లోలోపల రగిలిపోతున్నాడు. పాండవులు వచ్చినారాని తెలియగానే 'నాయనా భీమా యుద్ధంలో నీదే పై చేయి అంట కదా, రా నాయనా నిన్ను మనస్ఫూర్తిగా అలింగనం చేసుకోవాలని ఉంది అనగానే, భీముడు విజయ గర్వంతో ముందుకు పోతుండగా, వెంటనే శ్రీ కృష్ణుడు ప్రత్యక్షమై సైగలతో భీముని వారించి కాంస్య భీముని విగ్రహం ధృతరాష్ట్రుని ముందు ఉంచాడు. ఎందుకంటే ధృత రాష్ట్రునికి వేయి ఏనుగుల బలం ఉంది. తన కౌగిలిలో ఎవరైనా చిక్కుకుంటే అంతం అయిపోవాల్సిందే అందుకే ధృతరాష్ట్ర కౌగిలి అనే పేరు వచ్చింది. తన ముందు భీముడు ఉన్నాడు అని తెలియగానే దృతరాష్టుడు భీమునిని (కాంస్య) విగ్రహాన్ని భీమా భీమా అంటూ గట్టిగా కౌగిలిలో బంధించాడు ఆశర్యపోయాడు. తను కౌగిలించుకున్నది విగ్రం అని తెలిసి బోరున విలపించాడు. అది చూసి శ్రీకృష్ణుడు 'మామా అందరిని పోగొట్టుకున్నా నీకు ప్రశాంతత లేదు పగతోనే ఉన్నావు. ముందు ప్రశాంతత అలవర్చుకో, తీర్థ యాత్రల ద్వారా హృదయ శుద్ధి చేసుకో ప్రశాంతత వస్తుంది. అని హితబోధ చేశాడు. కనుక ఆశతో, పగతో ఉండకు సాధ్యమైనంత వరకు మనం ప్రశాంతతంగా జీవించాలి.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

## ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు ..



పరాయి దేశంలో నిరూపించుకోవడం అంత సులభం కాదు.. అలాగని అసాధ్యమూ కాదని నమ్మిన **యర్రంశెట్టి పద్మజా నాయుడు** టెక్స్‌టైల్ నిపుణురాలిగా ఎదిగారు. మూడు సంస్థలను స్థాపించారు. సింగపూర్‌లని టాప్-50 మహిళా వ్యాపారవేత్తల్లో ఒకరిగా ప్రెసిడెంట్ ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయానికి తన తల్లి ఇచ్చిన స్ఫూర్తే కారణం అంటారామె..

మా అమ్మ సౌభాగ్య ప్రొఫెసర్, నాన్న డాక్టర్. మేం ముగ్గురం. అమ్మానాన్నలది అనంతపురం అయినా వాళ్లిద్దరి ఉద్యోగాలరీత్యా కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, తిరుపతి రాజమండ్రి, కర్నూలు ఇలా చాలా ప్రాంతాలు తిరిగాం. చివరికి అమ్మ కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజీలో జువాలజీ హెడ్‌గా పనిచేసి అక్కడే స్థిరపడ్డారు. నేను పద్మావతి డిగ్రీ కాలేజీలో చదువుకున్నా ఆ రోజుల్లోనే అమ్మ పిహెచ్‌డి చేసింది. నేనూ బాగా చదువుకోవాలన్న పట్టుదలతో గుజరాత్‌లోనిఎమ్ఎస్ యూనివర్సిటీలో క్లోతింగ్, అండ్ టెక్స్‌టైల్స్‌లో మాస్టర్స్ చేశా. అక్కడే మంచి ఉద్యోగం వచ్చింది.
అదే సమయంలో ఉమ్మడి ఎపిలో జ్యూట్ సర్వీస్ సెంటర్ పెడుతున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. ఎగుమతుల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగం జనపనారని ఆధునిక అవసరాలకుతగినట్టుగా మార్చి ఉత్పత్తులు అందించడం, వాటి నాణ్యత, ఎగుమతులు నా పని. అక్కడ చేరిన ఏడాదికి నా వివాహమైంది. మావారు తోలేటి శంకర్ ఇంజినీర్. నా ఉద్యోగానికి రాజీనామా చేసి ఆయనతో సింగపూర్ వెళ్లిపోయా. అక్కడ అన్నిదేశాల వాళ్లూ ఉంటారు. మొదట్లో అన్ని భాషలు, సంస్కృతుల మధ్య గెలువగలనా అని భయపడ్డా. నా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి రిటైల్ మేనేజ్‌మెంట్‌లో పిజి డిప్లొమా చేశాను కొన్ని రోజులకే ఒ బ్రిటన్ సంస్థలో డిజైనర్‌గా ఉద్యోగం వచ్చింది. అక్కడ ఏదో తెలియని విషయం అడిగితే విదేశీయురాలొకామె 'మాస్టర్స్ చేశానన్నావ్ ఆ మాత్రం తెలియదా' అంది. అప్పట్నుంచీ ప్రతి పనీ నేనే స్వయంగా నేర్చు కోవడం మొదలుపెట్టాను. ఆ పట్టుదల వల్లనేమో ఓ నగల దుకాణం మార్కెటింగ్ వ్యవహారాలు చూసే అవకాశం వచ్చింది. అలా డిజైనర్ నగల సంస్థ 'ఇష్టారా'లో చేరా. కొద్దికాలానికే మేనేజ్‌మెంట్ హోదాకి చేరుకున్నా. ఇండియా నుంచొచ్చే సినీ, సంగీత ప్రముఖుల కార్యక్రమాలు నిర్వహించడం వంటివీ చూసుకునేదాన్ని.


**చేనేతకు అందంగా..** జ్యూట్‌బోర్డ్‌లో నాతో కలిసి పనిచేసిన ఐఎఎస్ అధికారి ఒకరు 'చేనేత కార్మికుల కోసం సింగపూర్‌లో ఏమైనా చేయగలరా? అని అడిగారు. మనదేశంలో రాష్ట్రానికో ప్రత్యేకమైన నేత కళ ఉంటుంది. కదా వాటిని సింగపూర్‌లో పరిచయం చేయాలనుకున్నా. స్నేహితురాలు జెసికాతో కలిసి 'అక్ష వీవ్స్' ప్రారంభించా. దేశం మొత్తం తిరిగి వివిధ రాష్ట్రాల నేత కార్మికులతో మాట్లాడి ఆ చీరలను సింగపూర్ ప్రదర్శనకు ఉంచేవాళ్లం. ఆ క్రమంలోనే కొవిడ్ వచ్చింది. ఆ సమయంలో చాలా మంది చేతి పనివాళ్లు, కుటీర పరిశ్రమల వాళ్లు పనిలేక ఇబ్బంది పడ్డారు. గ్రాఫికర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్యోతితో కలిసి చిరువ్యాపారుల కోసం ఓ సంస్థను మొదలుపెట్టా. పేరు శిల్ప్, యూపి, ఉత్తరాఖండ్, హిమాచల్‌కు చెందిన మహిళలు స్థానికంగా లభించే తేనె, మైనం వంటి ఉత్పత్తులు ఇక్కడ ఉచితంగా అమ్ముకోవచ్చు. తగిన సదుపాయాలు కల్పిస్తాం. ప్రస్తుతం శిల్ప్ స్టాళ్లని జిమ్‌కార్బెట్, రాణీకేతీ, ముక్తేశ్వర్, అల్మోరా, ముస్సోరీల్లో ఉంచాం. 'టోయర్స్' పూర్తిగా నా ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ. వ్యాపార ప్రకటనలని స్థానిక భాషల్లో అందించడం 'టోయర్స్' పని. ప్రస్తుతం సింగపూర్ లోని పదిహేను ఛానల్స్‌తో టైఅప్ అయ్యి వారికి ప్రకటనలు చేస్తున్నాం. రియాద్, బెంగళూరు సంస్థలతోనూ ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది సింగపూర్ ప్రభుత్వం నుంచి ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు అందుకున్నా.

**శారీ కనెక్షన్ సాయంతో...** లిటిల్ ఇండియా బిజినెస్ ఓనర్స్ అసోసియేషన్‌లో మహిళా విభాగంలో చురుగ్గాఉంటూ.. ఇక్కడ జరిగే దీపావళి వేడుకల లైటింగ్ బాధ్యతను చాలాసార్లు తీసుకున్నాను. ప్రభుత్వ అధ్వర్యంలోని బ్రెస్ట్ కేర్ ఫౌండేషన్‌కోసం.. శారీకనెక్షన్ పేరుతో ఒక గ్రూప్‌ని మొదలుపెట్టా. 3 వేలమంది సభ్యులం. మేమంతా కలిసి..చీరల్లో వాకథాన్ నిర్వహించి ఫండ్ రైజ్ చేసి ఆ మొత్తాన్ని ఈ ఫౌండేషన్‌కోసం ఇస్తున్నాం. నేను చిత్రకారణిని కూడా. చిత్రాల ద్వారా వచ్చిన ఆదాయాన్నీ ఈ సంస్థకే ఇస్తున్నా.

**పదేళ్లు పోరాడి....** అమ్మ సౌభాగ్య.. ఓ స్ఫూర్తిదాత. కర్నూలులో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాకాకుండా పదేళ్లపాటు పోరాడారు. 83 ఏళ్ల వయసులో ఆర్థరైటిస్‌తో బాధపడుతూ కూడా స్థానిక మహిళలని కూడగట్టి సంఘాన్ని స్థాపించి.. ఈ స్థలాన్ని అందమైన పార్క్‌గా మార్చారు. తన శిష్యుల్లో ఐఎఎస్‌లూ, ఐపిఎస్‌లూ ఎంతోమంది ఉన్నారు. వాళ్లందరినీ ఒక మొక్కనాటి గురుదక్షిణగా ఇమ్మంటారు. తన జీతంలో అధిక భాగాన్ని ఈ పార్క్ కోసమే కేటాయించారామె. ప్రభుత్వం నుంచి హరితమిత్ర అవార్డునీ అందుకున్నారు. ❑


## చెలి చిట్కా

ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑



## చినుకుల్లో మెరిసే గొడుగులు










గొడుగులంటే ఎప్పుడూ నలుపు.. అమ్మాయిలంటే మరికొన్ని రంగులు.. అంతేనా? అసలే ఎప్పు పిక్చర్ పర్‌ఫెక్ట్‌గా ఉండానలుకుంటారు. ఈ తరం అమ్మాయిలు. అలాంటివారిని సాదా గొడుగులేం మెప్పిస్తాయి చెప్పండి. అందుకోసమే వచ్చాయివి. పైకి సాదా వాటిలానే ఉంటాయి. తెరిస్తే పూలు, నక్షత్రాలు, పెయింటింగ్‌లతో కనువిందు చేస్తాయిలా. డబుల్ లేయర్‌తో తయారైన ఇవి ఎండ, వాన రెండి నుంచీ రక్షణ కల్పిస్తాయట. కావానలిపిస్తే మీరూ





## శుభ్రతకో పద్ధతి. .

వాటికీ పిల్లలకు వేసవి సెలవులు ముగి శాయి. తిరిగి అందరూ ఇళ్లకు చేరారు. తెచ్చిన దుస్తులు, వస్తువులన్నీ జాగ్రత్తగా ఆలమరలో సర్దేసుంటారు. మరి లగేజీ బ్యాగులు? మూసేసి పైన పడేశారా! అవి త్వరగా పాడవడమే కాదు వాటి మీద దుమ్ముతో మనకి ప్రమాదం కాబట్టి. సన్నటి బ్రష్‌తో పైన ఉన్న దుమ్మంతా దులిపేయాలి. ప్లాస్టిక్ లేదా మెటల్‌వి అయితే తడి స్పాంజితో తుడిచేయాలి. లోపలా శుభ్రత తప్పనిసరి. పిన్నీసులు, చిల్లర డబ్బులు సహా అన్నింటినీ తీసేసి, జిపిఉప్పులన్నీ తెరచి, గాలికి పూర్తిలా ఆరన్వొండి. ఆ తర్వాతే లోపల పెట్టండి.

◆. దాచేప్పుడు వాటికి పాత వస్త్రమో, కవర్లో చుడితే ఇంకా మంచిది. ఎక్కువ కాలం వాడకుండా ఉండే ఒక్కోసారి వాసన వస్తుంటాయి. వాటిలో తర్వాత దుస్తులు పెట్టినా వాటికీ దుర్వాసన పట్టేస్తుంది. అలా కాకూడదంటే సిలికా ప్యాకెట్లో ఖాళీ సబ్బు కవర్లో.. నాఫ్తలీన్ గోళీలో ఉండడం మేలు.

◆. ఖాళీవే కదాని లోపల కుక్కేయొద్దు. లోపల వాడని, శుభ్రంగా ఉన్న వస్తువులతో నింపేయండి. ఒకదానిపై మరొకటి పెట్టినప్పుడు లోపలికి నొక్కుకొని పోవడం, చినగడం లాంటి సమస్యలుండవు. దీర్ఘకాలం మన్నుతాయి కూడా.



◆ భద్రపరిచే స్థలం తేమ లేకుండా ఉండాలి. అటక, దుమ్ము ఉండే ప్రదేశాల్లో కాకుండా అల మరలోనో, గదిలో అడ్డురాని ప్రదేశాల్లోనో ఉంచడం మేలు బ్యాగులను మడిచి పెట్టి సూట్‌కేసుల్లో దాయొచ్చు. జిప్‌లు పెట్టి ఉంచడం మాత్రం మర్చిపోవద్దు. ❑

## సమయం మీ చేతిలోనే..

ఉద్యోగం చేసే మహిళాలు లేచినప్పటి నుంచి ఎంత పరుగులు పెట్టినా పని ఆలస్యమవుతుంది. విధుల్లోనూ క్షణం కూడా వృథా చేయకపోయినా



సమయానికి బాధ్యతలను పూర్తి చేయలేదు. దీనికి పరిష్కారం సరైన స్వీయ నిర్వహణే అంటున్నారు నిపుణులు.
సమయపాలన కొరవడితే ఇంటిపనులు, వ్యక్తిగతమైనవి కూడా వెనకబడతాయి. ముందుగా పని ఆధారంగా దానికెంత సమయం పడుతుందో అంచాన వేయగలగాలి. ఆఫీస్‌కు తొమ్మిది గంటలకు బయలుదేరాలంటే ఎన్ని గంటలకు మీరు నిద్రలేవాలి అనేది ప్రణాళిక మేసుకోవాలి. దానికి తగినట్లుగా అడుగులేయాలి. నాలుగైదు పనులను ఒకేసారి కాకుండా చిన్నచిన్న లక్ష్యాలుగా చేసుకొని విడివిడిగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. లేదంటే అంతా అవకతవకలుగా మారుతుంది. స్వీయ నిర్వహణను పాటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా ఉంటే చాలు. అనుకున్నట్లుగా బాధ్యతలన్నీ పూర్తిచేయెుచ్చు.

**సమస్య ...** ఎంత వేగంగా పనిచేస్తున్నా.. ప్రయోజనం లేదనిపించినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలి. ఎక్కడ మీ వేగం తగ్గుతుందో లేదా ఏ పని సమయాన్ని వృథా చేస్తుందో తెలుసుకోవాలి. ఆ పనిని అవసరం లేకపోతే సాయంత్రానికి బదిలీ చేసుకోవాలి. ప్రతి నిమిషమూ విలువైనదే అని తెలుసుకుంటే దాన్ని ఎలా వినియెగించాలో అర్థమవుతుంది. మొత్తం బాధ్యతలన్నీ మీరే పూర్తిచేయకుండా ఇంట్లో మరొకరికి కూడా కొన్నింటిని పంచితే ఆ సమయం మీకు మరొక పనికి ఉపయోగపడి పని సులువు అవుతుంది.

**ఉద్యోగ బాధ్యతల్లో...** ఇంట్లో మిగిలిన పనిని తర్వాత చేయెుచ్చు. మరొకరికి అందించొచ్చు. ఆఫీస్‌లో ఇలా బదిలీ చేయడం వీలుకాదు. ఇటువంటి చోట్ల స్వీయ నిర్వణ పాటించాలి. ఇందుకోసం మీ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే చేసే పనిలో నాణ్యత లోపించకూడదంటే ఒత్తిడి, ఆందోళనవంటివి దరికి చేరనివ్వకూడదు. వీటి కారణంగా పనిలో వేగం తగ్గడమే కాదు, నాణ్యత లోపిస్తుంది. సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించడంపై సాధన చేయాలి. అయితే దీనికి ఆరోగ్యం కూడా సహకరించాలి. నిండైన ఆరోగ్యం తోడైతేనే బాధ్యతన్నింటినీ సక్రమంగా పూర్తి చేయెుచ్చు. అదీ.. అనుకున్న సమయలోపే. ❑



## గోదాదేవి పుట్టినరోజు సందర్భంగా విశేష పూజలు

**కోరుకొండ, జులై 23, (ప్రభాతవార్త):** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న గోదాదేవి తిరురోజు (పుట్టినరోజు) సందర్భంగా వేద పండితులు నడుమ ఆలయంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు, సాయంత్రం అమ్మవారికి ముంజలిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త రంగరాజభట్టర్, వంశపారపర్య ఆలయ అర్చకులు పెద్దింటి చంటిబాబు, పెదపాటి గిరిధర్, గోవర్ధన్ తిరుమలాచార్యులు, వాడపల్లి నాగు, వేదమంత్రాలతో అమ్మవారికి విశేష సేవలందించారు. ఈ కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలాచరించారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం జులై 24 2023


# వాడపల్లి వెంకన్న ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు విరాళాలు వెల్లువ

## - ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడి



**ఆత్రేయపురం, జులై 23, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన ట్రస్ట్‌కు భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఆయన ఆదివారం ఆలయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజమహేంద్రవరంకు చెందిన తెలిదేవర నాగవత్స లక్ష రూపాయలు, ఎం సందీప్ శాంతి దంపతులు రూ. 10,116 రూపాయలు, ఉల్లంపరుకు చెందిన ఎం రఘు రాంబాబు భాగ్యలక్ష్మి దంపతులు 10వేలు, పెంటపాడు మండలం కోరుమిల్లికి చెందిన ఎన్ఎన్ రామారావు లక్ష్మీపార్వతీ దంపతులు 10,116, యనమల కుదురుకు చెందిన డి రామ కిషోర్ రుక్మిణి దంపతులు 10,116, నిడదవోలు మండలం సురపురంకు చెందిన వి శ్రీను మహాలక్ష్మి దంపతులు 10,116, నర్సీపట్నంకు చెందిన జె వెంకటరాజ్ కుమార్ రమ్య దంపతులు 10,116, గుంటూరుకు చెందిన పి నాగ వెంకట మహేష్ హరిణి దంపతులు 11,116, స్వామి అన్నదాన ట్రస్ట్‌కు విరాళాలుగా అందజేశారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామిని దర్శించిన అనంతరం తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు, స్వామి ఫోటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పేర్చెర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లకు సహకరించారు.

# పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్



**రౌతులపూడి, జులై 23, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అందించే పోలీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు రేంజ్ డీఐజీ జి వి జి. అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం రౌతులపూడిలో నూతన అవుట్ పోస్టును ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన గౌరవ అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ మండలం మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉంది. దీంతో ప్రజలు ఇబ్బందులు అధిగమించడానికి హాట్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. న్యాయస్థాన సాంకేతిక అనుమతులతో ఒకటి, రెండు నెలల్లో పోలీస్ స్టేషన్ చేస్తామన్నారు. స్టేషన్కు, అవుట్ పోస్ట్‌కు తేడా ఏమీ లేదని ఆయన అన్నారు. ప్రజలందరూ సహకరించాలన్నారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు కలిగి శాంతి భద్రతలకు కృషి చేయాలన్నారు. స్నేహపూర్వక విధానం అవలంబించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపామన్నారు. ఈరోజు రౌతులపూడి మండల ప్రజల కల సాకారమైందని మరో గౌరవ అతిధి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. పోలీసులంటే శత్రువులు కాదని మిత్రులుగా భావించాలన్నారు. ప్రజలకు భద్రత, రక్షణ కల్పించే శాఖ పోలీసు అని ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. అంతేకాకుండా సేవల్లో ప్రాణాలు అర్పించేది పోలీసులే అన్నారు. మండలం ఏర్పడి 20 ఏళ్లు అవుతున్న పోలీస్ స్టేషన్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి స్టేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. దీంతో ఈరోజు ఔట్ పోస్టు ప్రారంభంతో నా కల నిజమైంది. ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయి. అన్యాయం, అరాచకం జరిగితే జరిగితే స్పందించేది పోలీస్ శాఖ అని ఆయన అన్నారు. అసాంఘిక శక్తుల నుండి ప్రజలను కాపాడేది పోలీసులేనన్నారు. ప్రజల ఆస్తులు, ప్రాణాలను కాపాడడానికి పోలీసులు ముందుంటారు అన్నారు. ఏ ఒక్కరూ వారి పట్ల అభద్రతా భావంతో ఉండరాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పోలీసు అధికారులను ఎంపీ, ఎమ్మెల్యే దుస్సాలువతో సత్కరించి మెమెంటో అందజేశారు. ముందుగా వేదమంత్రోత్సరణలతో వివిధ విభాగాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ శ్రీనివాస్, ఏఆర్ఎస్ పి.సత్యనారాయణ, పెద్దాపురం సబ్ డివిజనల్ అధికారిణి కే.లతా కుమారి, ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు, నూతన ఎస్సై ఎండి. అహ్మద్ నబీ, జడ్పిటిసి గొల్లు చిన దివాణం, ఏఎంసీ చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ, సర్పంచ్ కటారి అర్జమ్మ, ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబుతదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం డీఐజీకి ఎంపీపీ రాజ్యలక్ష్మి వినతి పత్రం అందజేశారు.

# యు డి సి రాత పరీక్షకు 1869 హాజరు 253 మంది గైర్హాజరు

**యానం, జులై 23, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి ప్రభుత్వశాఖల పరిధిలో ఖాళీగా ఉన్న 116 అప్పర్ డివిజినల్ క్లర్క్ (యుడిసి) పోస్టుల భర్తీకి డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ ఆదివారం నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గ పరిధిలో 8 సెంటర్లలో పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 2.122 మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 253 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని రీజినల్ కోఆర్డినేటర్, పరిపాలనాధికారి మునిస్వామి తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు గంటలపాటు పరీక్ష జరిగింది. రాతపరీక్షకు సుమారు 240 మంది ఇన్విజిలేటర్లును, ఇద్దరు జోనల్ ఆఫీసర్లును నియమించారు. వీరంతా పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష సజావుగా సాగేందుకు కృషి చేశారు. ఎస్పీ రఘునాయగం ఆధ్వ



ర్యంలో విస్తృతంగా పోలీస్బందోబస్తు ఆయా పరీక్ష సెంటర్ల వద్ద నియమించి అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష గదిలోకి అనుమతించారు. పుదుచ్చేరి వ్యాప్తంగా యుడిసి పరీక్షకు మొత్తం 46 వేలు మంది అభ్యర్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే కొండేటి

**అంబాజీపేట, జులై 23, (ప్రభాతవార్త):** ఈనెల 26న అమలాపురం బాలయోగి స్టేడియంలో జరిగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పిలుపునిచ్చారు. అంబాజీపేట మార్కెట్ యార్డు ఆవరణలో పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి, ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు అధ్యక్షతన మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ నిధులు విడుదల చేసేందుకు అమలాపురం వస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు రాజోలు, పి. గన్నవరం, అమలాపురం, మమ్మిడివరం, కొత్తపేట నియోజకవర్గాల నుండి డ్వాక్రా మహిళలతో పాటు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొంటారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గృహ సారధులు, కన్వీనర్లు సీఎం సభకు వచ్చే పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపిటిసిల సమాఖ్య



అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షులు నందుల ఆదినారాయణ, నాగాబత్తుల సత్యానందరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పి.కె.రావు, రాష్ట్ర నాయకులు పేరి శ్రీనివాస్, కొర్లపాటి కోటబాబు, ఎం.ఎం.శెట్టి, కాండ్రేగుల గోపి, కుసుమ వరలక్ష్మి, చింతపల్లి వెంకటేశ్వరరావు, రాయుడు కృష్ణ మహేష్, అప్పన శ్రీను, కుసుమ శ్రీను, ఉందుర్తి నాగబాబు, మట్టా వెంకటేశ్వరరావు, మద్దింశెట్టి పుల్లయ్య నాయుడు, గోగి శ్రీరామ మూర్తి, పేరాబత్తుల కొండలరావు, నాగాబత్తుల శశి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైఎస్సార్ వెలుగు పథకం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# అమలాపురం ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు

## రూ 1.34 కోట్లతో బస్టాండ్ ఆధునీకరణ : రవాణా శాఖ మంత్రి విశ్వరూప్



**అమలాపురం రూరల్, జూలై 23, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేంద్ర బిందువుగా మారిన అమలాపురం ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపోకు లీజ్ పద్ధతిలో ఆరు అల్ట్రా పల్లె వెలుగు బస్సులను తీసుకోవడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ స్పష్టం చేశారు. అంతేకాకుండా రూ 1.34 కోట్లతో బస్టాండ్‌ను అన్ని హంగులతో ఆధునికరించేందుకు పరిపాలన అనుమతులు లభించాయన్నారు. లీజు పద్ధతిలో తీసుకున్న అల్ట్రా పల్లె వెలుగు బస్సులను ఆదివారం మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన ఆరు బస్సుల్లో నాలుగు బస్సులు అమలాపురం నుంచి కాకినాడ మధ్యలో నడుస్తాయని,మిగతా రెండు బస్సులు అమలాపురం టు రాజమండ్రి మార్గంలో నడుస్తాయని వివరించారు. త్వరలో మరో ఆరు బస్ సర్వీసులను నడుపుతామన్నారు. అంతేకాకుండా అమలాపురం నుంచి ముఖ్యమైన ప్రాంతాలకు ఏసి స్లీపర్ బస్సులను నడిపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలంలో అమలాపురం బస్టాండ్ ఆవరణ ముంపునకు గురవుతున్నందున బస్టాండ్‌ను ఆధునీకరణ చేయాలని ఆర్టీసీ ఎండీ కోరడం జరిగిందని మంత్రి చెప్పారు. దాంతో మొదటి ఫేజ్‌లో రూ1.34 కోట్లకు పరిపాలన అనుమతులు లభించాయని, నెలాఖరు నాటికి టెండర్లు ప్రక్రియ కూడా పూర్తవుతుందన్నారు. ఆగస్టు నెలలో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. రెండవ ఫేజ్‌లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ ఉద్యోగులకు మేలు కలిగేలా 2020 సంవత్సరంలో ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ కార్మికులకు అధిక పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకున్న సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 26వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలాపురం పర్యటన ఖరారైన నేపథ్యంలో సెక్యూరిటీ కారణాల వల్ల కాన్వాయ్‌కి అడ్డు వచ్చే చెట్లు కొమ్మలు మాత్రమే తొలగించామని మంత్రి విశ్వరూప్ తెలిపారు. ఎక్కడా కూడా చెట్లను పూర్తిగా తొలగించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం ఆర్ వివిఎస్ నాగేశ్వరరావు, అమలాపురం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, సరెళ్ళ రామకృష్ణ, సూదా గణపతి, అడపా బాబులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని సిఎం చేయడమే మా లక్ష్యం : మాజీ మంత్రి తోట నరసింహం



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూలై 23 (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేయడమే తమ లక్ష్యమని మాజీమంత్రి తోట నరసింహం, ఆయన తనయుడు రాంజీలు అన్నారు. జగ్గంపేట మండలం కాండ్రేగులలో వరుపుల సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తోట నరసింహం పాల్గొన్నారు కాండ్రేగుల ప్రజలు ఘన స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం ఒక పార్టీ సమావేశం కాదు నేను అనారోగ్యంగా ఉన్నప్పుడు నన్ను పలకరించిన ఆత్మీయులను కలుసుకోవడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని ప్రధానంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో రెండుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా జగ్గంపేట నియోజకవర్గం ప్రజలకు సేవ చేశానని రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డితో ఓదార్పు యాత్రలో పాల్గొనడం జరిగిందన్నారు అందులో భాగంగానే 2019లో పెద్దాపురం నియోజవర్గం నుంచి నా సతీమణి వాణి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందన్నారు జగ్గంపేట నియోజకవర్గం నా కార్యకర్తలను ఆనాడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న చంటిబాబు కు సపోర్ట్ చేయడం జరిగిందన్నారు అందువల్ల ఎమ్మెల్యేగా చంటిబాబు ఘన విజయం సాధించారన్నారు జగ్గంపేట నియోజవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని ముఖ్యంగా కాండ్రేగులు పట్టంభావారం చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సమస్య తీర్చేందుకు కోట్లాది రూపాయలు హెచ్చించి ఫిల్టర్ వాటర్ తేవడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న అగ్నిమాపక కేంద్రాన్ని తేవడం జరిగిందన్నారు పుష్కర ఎత్తిపోతల పథకంకు తోట వెంకటాచలం పేరు పెట్టడానికి ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, క్యాబినెట్ మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు అంగీకరించడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడమే నా లక్ష్యంగా ఈ ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో అత్తులూరి సాయిబాబు, ఎస్.కె గఫూర్, తులా రాము, గుల్లా ఏడుకొండలు, ఓలేటి రాజు, రామకుర్తి మూర్తి, పల్లికెల గంగరాజు, బచ్చల సుబ్రమణ్యం, వీరబాబు, రాజా, రమణారెడ్డి, రాజేష్ పాల్గొన్నారు

# ప్రజా సింహగర్జన సభకు భారీగా జన స్పందన




**ప్రత్తిపాడు, జులై 23, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి గొంప శివకుమార్ యాదవ్ సారధ్యంలో గుంటూరులో నిర్వహించిన ప్రజా సింహ గర్జన సభకు జనం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఆ సభలో పారిశ్రామిక వేత్త బోడె రామచంద్రయ్య యాదవ్ ఒక రాజకీయ పార్టీని ప్రకటించారు. ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ బోడె రామచంద్రయ్య యాదవ్ సారధ్యంలో స్థాపించిన ఈ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రి చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నైదాన రఘు, సారిపల్లి రమేష్, కుసరాజు, ఇసరపు సురేష్, కుండల శ్రీను, ఉరుకుట్టి శివ దుర్గ, తదితరులు భారీ ఎత్తున సభకు తరలి వెళ్లారు.

## వైసీపీ నుండి జనసేన పార్టీలోనికి భారీ చేరికలు



**కాకినాడ రూరల్, జూలై 23 (ప్రభాతవార్త):** కాకినాడ పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తోట సుధీర్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గొడరిగుంటలోని జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ స్వగృహంలో నానాజీ వారందరికీ పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. రూరల్ జనసేన నాయకులు శాండీ, మల్లాడి రాము నాయకత్వంలో వైసీపీ, టీడీపీ కి చెందిన సుమారు 100 మంది యువత జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి, సమస్యలపై స్పందించే విధానాలకి ఆకర్షితులై జనసేన పార్టీలోనికి చేరామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పక్షాన నిలిచి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ ఇంచార్జ్ మూత్తా శశిధర్, కే, విజయ్ గోపాల్, తూము బన్ను, రవిరాజ, శివతేజ, గణేష్ నాయుడు, నానీబాబు, మున్నా, సత్యప్రసాద్, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి
## ఏపీడబ్ల్యూఏ గౌరవాధ్యక్షులు రమణారావు



**అమలాపురం, జులై 23, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో తాగునీటి ఇబ్బందులతో పాటు విపత్తులు సంభవించినప్పుడు ఆదుకునేందుకు జీడబ్ల్యూసీ (గ్లోబల్ వాటర్ కన్సోలిడేషన్) కృషి చేస్తోందని అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీడబ్ల్యూఏ) గౌరవ అధ్యక్షులు కుంచే రమణారావు, చైర్మన్ వై.శ్రావణ్‌కుమార్ సంయుక్తంగా వెల్లడించారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా జిల్లా అధికారులను కలిసి భవిష్యత్తులో చేపట్టనున్న ప్రాజెక్టు వివరాలను వారు వెల్లడించారు. జీడబ్ల్యూసీ సేవా కార్యక్రమాల్లో భాగంగా అమెరికా నుంచి డాక్టర్ పీర్ సెవర్డ్ నేతృత్వంలోని ఆరుగురు బృందం ఇండియా వచ్చారని, జీడబ్ల్యూసీ ద్వారా రాష్ట్రంలో చేసే సేవా కార్యక్రమాల గురించి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వివరించనున్నారని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**అంబాజీపేట, జులై 23, (ప్రభాతవార్త):** మండలంలోని ఇరుసుమండ ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన పిల్లా వెంకటరత్నం తన స్కూటీ మోటార్ సైకిల్‌పై బ్రాహ్మణ వీధిలోంచి ప్రధాన రహదారి పైకి వస్తున్నాడు. అదే సమయంలో అమలాపురం నుండి రాజమండ్రి వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బలంగా ఢీకొట్టింది. దాంతో వెంకటరత్నంకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 లో అమలాపురం ఆసుపత్రికి తరలించారు.

# ప్రతిభా పురస్కారాలు



**అమలాపురం, జులై 23, (ప్రభాతవార్త):** విద్యారంగంలోని పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిభా వంతులను, ఇస్రో శాస్త్రవేత్తను అమలాపురంలోని శ్రీ రామానంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పట్టణంలో ట్రస్ట్ కార్యాలయం వద్ద ట్రస్ట్ ఛైర్మన్ చిక్కం సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డిఎస్పీ పి.విజయ సారధి, ది అసోసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ, మునిసిపల్ ప్రతిపక్షనేత యేడిద శ్రీను, వైసీపీ నేత వంటెద్దు వెంకన్నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి చిక్కం సుబ్బారావు ఉద్యోగ విరమణ అనంతరం శ్రీ రామానంద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎందరో విద్యా ర్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా అనేక సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ ఎందరికో మార్గదర్శిగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం ఇటీవల చంద్రయాన్ 3 అంతరిక్ష ప్రయోగంలో పాలుపంచుకున్న ఇస్రో శాస్త్రవేత్త నూకల విశ్వతేజ, ఐఐటీలో స్థానం పొందిన కాళ్ళకూరి సాయినాథ్ శ్రీమంత్, గోకవరపు అంజనీసుత ఆదిత్య, నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జనిపిరెడ్డి శరవణ సాయిలను అభినందించి వారికి ప్రతిభా పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు కూచి కృష్ణ ప్రసాద్ పురస్కార గ్రహీతలను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పేరి లక్ష్మీ నరసింహం, వంకాయల కాశీ విశ్వనాథం, ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఆకుల అచ్యుత రామమూర్తి, నంద్యాల శ్రీదేవి, చిక్కం సుబ్రహ్మణ్యం, దాసం బోసు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 45 శాతం వరినాట్లు పూర్తి : ఏఓ సద్గురుమూర్తి



**గండేపల్లి, జులై 23, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్ 3,456 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయ్యాయని మండల వ్యవసాయ శాఖాధికారి సద్గురు మూర్తి తెలిపారు. ఇంకా 55శాతం వరి పంట నాట్లు వేయాల్సి ఉందన్నారు. వరి నాట్లు వేసే రైతులకు పలు సూచనలు చేశారు. నారుమడిలో జింకు లోపం ఉంటే పసుపు పచ్చగా, ఆకులు పెలుసుగా ఉంటే 12 శాతం చిలేటెడ్, జింకు కేజి యూరియాతో కలిపి పిచికారి చేయాలన్నారు. ఋతుపవనాలు ఆలస్యం వల్ల వర్షాలు లేక నాట్లు ఆలస్యం అయ్యాయని ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల నాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. వరి నాట్లు వేసేటప్పుడు నారుకు 3 మొక్కలు ఉండేలా చదరపు మీటర్కు 33 మొక్కలు ఉండేలా చూసుకుని తూర్పు నుండి పడమర దిక్కుకు కొనలు త్రుంచి నాటడం ద్వారా కాండం తొలుచు పురుగు ఉధ్రుతి తగ్గుతుందని సూచించారు. నాట్లు వేసేటప్పుడు నీరు పలుచగా 2 సెంటీమీటర్లు ఎక్కువగా ఉంటే 5 సెంటీమీటర్ల ఉండాలన్నారు. మూన తిరిగిన నాటి నుండి 2-3 సెంటీమీటర్ల ఉండాలి. ఇంకా నారుమడి వేయని రైతులు ఇక వెదజల్లుకు మొగ్గు చూపాలని ఫలితంగా 15 నుంచి 18 కేజీలు విత్తనం ఎకరానికి సరిపోతుందని 7 నుంచి 10 రోజులు ముందుగా కోతకు వస్తుందని 2,500 నుంచి 3,000 రూపాయలు కలిసొస్తుందన్న తెలిపారు.



## నిండు శోకంతో మొహర్రం కార్యక్రమాలు

**మామిడికుదురు, జులై 23, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన మామిడికుదురు, నగరం, మొగలికుదురు, గ్రామాల్లో మొహర్రం కార్యక్రమాలను ముస్లిం సోదరులు నిండు శోకంతో జరుపుకుంటున్నారు. దీనిలో భాగంగా నగరం మూడవ వీధిలో ఉన్న బార్గాహే మజ్లూమే కర్బలా పంజాలో మజ్లిస్ జరిగింది. మజ్లిస్ అనంతరం నాల్ (పీరు)ను తీసి గ్రామంలో ఊరేగించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మజ్లిస్‌లో మౌలానా సయ్యద్ మొహమ్మద్ అలీ జాఫరీ కర్బలా పుణ్య భూమిలో హజరత్ ఇమామ్ హుస్సేన్ వీరమరణం పొందిన సంఘటనను భక్తులకు వివరించారు. భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## ఛలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



**గండేపల్లి, జులై 23, (ప్రభాతవార్త):** చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభను మాదిగలందరూ విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాదిగ అన్నారు. గండేపల్లి మండలం జెడ్. రాగంపేట శివారు బాలాజీ కళ్యాణ మండపంలో శుక్రవారం రాష్ట్ర మాదిగ నాయకులు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాదిగ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగలు ఏకం అవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు రెండో వారంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభను జగ్గంపేట నియోజకవర్గ పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సుబ్బారావు, రాష్ట్ర నాయకులు కాకాడ నూకరాజు, దూలపల్లి రమణ, సంజీవ పండు తదితరులు పాల్గొన్నారు.

## యువగళంలో లోకేష్‌ను కలిసిన మద్దిపాటి




**గోపాలపురం, జులై 23, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తోన్న యువగళం పాదయాత్రలో గోపాలపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకట్రాజు లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 163వ రోజు ప్రకాశం జిల్లా మార్కాపురం, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో జరుగుతున్న పాదయాత్రలో లోకేష్‌ను వెంకట్రాజు కలిశారు. గోపాలపురం నియోజకవర్గ ప్రస్తుత పరిస్థితి గురించి లోకేష్‌కు వివరించారు. జరగబోవు ఎన్నికల్లో విజయం మనదేనని మద్దిపాటి గట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు

**జగ్గంపేట, జులై 23, (ప్రభాతవార్త):** జగ్గంపేట మండలం రాజాపూడి గ్రామంలో సగర పేటకు చెందిన నంగన కిట్టమ్మ, చనుపోయిన బుల్లబ్బాయి, నంగన నరసింహమూర్తి, గజ్జల చిన్న వీర్రాజు, కర్నాటి చిన్న సత్యనారాయణ, నంగన వీరబాబు ఆధ్వర్యంలో సగర కులానికి చెందిన మహిళలు, పురుషులు సుమారు 200మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇంత పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి రావడం చాలా ఆనందదాయకమని చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం అందరికీ అందుతుందని మహిళలకు పెద్దపీట వేస్తూ మహానాడు వేదికగా అనేక సంక్షేమ పథకాల రూపకల్పన చేశారని గతంలో రాజపుడి గ్రామంలో కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసాను. ఈ ఎమ్మెల్యే గాని ఈ ప్రభుత్వం గానీ ఎక్కడైనా రోడ్లు వేశారని ఆఖరికి ఒక్క డ్రైవ్ కూడా నిర్మించలేదని మళ్లీ మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం గ్రామంలో డ్రైనేజీ అన్ని పూర్తి చేస్తాను. అని అన్నారు. జిల్లాలో సగర సోదరులందరికీ జగ్గంపేట కేంద్రంగా కమ్యూనిటీ భవన నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో కరెంట్ బిల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని తొందరలోనే చంద్రబాబు కరెంట్ బిల్లు ఇప్పుడు వచ్చే బిల్లులో సగం కట్టించుకునే విధంగా టిడిపి ప్రభుత్వం వచ్చాక చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, పైడిపాల సూరిబాబు, పాలచర్ల సత్యనారాయణ, పోట్రు కృష్ణ, మంగన నారాయణరావు, నంగన శ్రీను, చనిపోయిన లోవరాజు, రాజపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విజయమే ప్రధాన లక్ష్యంగా ప్రచారానికి సమరశంఖం : బత్తుల పిలుపు



**కోరుకొండ, జులై 23, (ప్రభాతవార్త):** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య ఆశీస్సులతో జనసేన పార్టీ ప్రచారానికి సమర శంఖం పూరించనున్నామని జనసేన పార్టీ ఇంచార్జ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తనకు అప్పగించిన బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేక శుభ సందర్భాన్ని పురస్కరించుకొని జనసేన సహాయం సహకారాలతో పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారానికి సమర శంఖాన్ని స్వయంభు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి ప్రారంభించనున్నామని, అందుకుగాను రాజానగరం నియోజకవర్గం జన శ్రేణులంతా 26-2023 బుధవారం ఉదయం 10 గంటలకు తమ స్వగృహం గాదరాడ గ్రామం నుండి బైకులతోను కార్లతోను భారీ ర్యాలీగా లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సన్నిధికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కరుణాకటాక్షాలు పొంది అక్కడి నుండి రానున్న ఎన్నికల దృష్ట్యా సమర శంఖంపూరించి భారీ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి జన శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దాతల సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే కొండేటి



**మామిడికుదురు, జులై 23, (ప్రభాతవార్త):** దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. ఆదివారం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి సన్నిధిలో అభివృద్ధి పనుల్లో భాగంగా దాతల సహకారంతో నిర్మించనున్న గోకులం, హోమశాల, సైనమందిరం నిర్మాణ పనులకు చిట్టిబాబు భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో దాతలు చీకట్ల చిన్నయ్య కుటుంబ సభ్యులు, మద్దుల పుల్లేశ్వర గుప్తా,సావిత్రి దంపతులు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, బత్తుల విజయ గంగారత్నం, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు, ఆలయ ఉప ప్రధానార్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు, సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి, గెద్దం వెంకటేశ్వరరావు, కొమ్ముల రాము, అడబాల తాతకాపు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొల్లపల్లిని పరామర్శించిన రీజెన్సీ సంస్థల అధినేత నాయుడు



**యానం, జులై 23, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ని రీజెన్సీ సంస్థల అధినేత జి ఎన్ నాయుడు ఆదివారం పరామర్శించారు. ఎమ్మెల్యే గొల్లపల్లి మోకాలికి ఆపరేషన్ చేయించుకున్నారని తెలియడంతో హైదరాబాద్ నుండి బయలుదేరి యానంలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో జి ఎన్ నాయుడు ఆయన పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జి ఎన్ నాయుడు అల్లుడు సత్య హరిచంద్ర ప్రసాద్, పోలిశెట్టి రామకృష్ణ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## లంకల గన్నవరంలో ఉచిత వైద్య శిబిరం

**పి.గన్నవరం, జులై 23, (ప్రభాతవార్త):** మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అంబాజీపేట కు చెందిన ఉషా డయాబెటిక్ అండ్ జనరల్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ పసలపూడి రామకృష్ణ ప్రారంభించారు. వైద్య నిపుణులు డివి సత్యం, వాసంశెట్టి రేణుక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గనిశెట్టి శ్రీను, గనిశెట్టి ఈశ్వర్, లంకె చిరంజీవి, వేమన గంగాధర్, కామాడి రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### తయ్యబ్ తాహిర్ సెంచరీతో
# పాక్ జట్టుకు ధీమా

**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ ఫైనల్‌లో పాకిస్థాన్ ఏజట్టు ఎనిమిది వికెట్లనష్టానికి 352 పరుగులుచేసింది. ఓపెనర్ల శతక భాగస్వామ్యానికి తయ్యబ్ తాహిర్ మెరుపుసెంచరీ తోడు కావడంతో భారత్‌కు 353 పరుగుల భారీ లక్ష్యం విధించింది. టాస్ గెలిచిన టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకోగా ఓపెనర్లు సైమ్ ఆయూబ్ 59, సాహిబ్జాదా ఫర్హాన్ 65



పరుగులతో పాక్‌కు బోణీచేసారు. ఇద్దరూ తొలివికెట్‌కు 121పరుగులుజోడించారు. సైమ్‌ను ఔట్‌చేయడంతో మానవ్‌సుధాకర్ ఎట్టకేలకు జోడీని విడదీశాడు. పాక్ ఒకప్పుడు 183/2తో పటిష్టంగా ఉంద.ఇ కానీ రియాన్‌పరాగ్ వరుసగా ఓమైర్ యూసుఫ్, ఖాసి అక్రమ్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత ఓవర్‌లోనే కెప్టెన్ మహ్మద్ హారిస్‌ను నిశాంత్ సంధూఔటి చేసాడు. దీనితో పాక్ 187/5తో కష్టాల్లో పడింది. మరో వికెట్‌పడితే భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించేదే. కానీ 30 ఏళ్ల తయ్యబ్ తాహిర్ భారత బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. 66 బంతుల్లోనే సెంచరీపూర్తిచేసాడు. 12 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు బాదిన తయ్యబ్ 108 పరుగులుచేసాడు. ఆరో వికెట్‌కు ముబసిర్‌ఖాన్ 35తో కలిసి ఆరోవికెట్‌కు 126 పరుగులు జోడించాడు. హంగర్గేకర్ బౌలింగ్‌లో తయ్యబ్ ఔట్ అయ్యే సమయానికి 44.5 ఓవర్లలో 313 పరుగులుచేసి ఆతర్వాత స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లునష్టపోయింది. చివరిలో మహ్మద్ వసీం జూనియర్ పది బంతుల్లో 17 పరుగులుచేయడంతో 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 352పరుగులు చేసింది. పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఉన్న గుజరాత్ పట్టణవాసి అయిన తాహిర్ ఈ ఏడాది మార్చిలోనే టి20ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రంచేసాడు.



# విండీస్‌తో మిస్‌వరల్డ్ ఫోటోలు

### రెండోటెస్ట్ మూడోరోజు విండీస్ 225 పరుగులు


**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మూడోరోజు ఆట ప్రారంభానికి ముందు మిస్‌వరల్డ్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో ఆచె అబ్రహాంమ్స్ టీమిండియా యంగ్‌స్టార్‌ప్లేయర్స్ శుభ్‌మన్‌గిల్; ఇషాన్‌కిషన్, యశస్వి జైస్వాల్‌లను కలిసింది.
ఈసందర్భంగా ఆమె వారితో మాటామంతి జరిపి అనంతరం ఫోటోలు దిగేందుకు ఆసక్తిచూపించింది. అంతటితో ఆగని మిస్‌వరల్డ్ టీమిండియా యంగ్‌గన్స్‌తో దిగిన ఫోటోలను తన సోషల్‌మీడియా అకౌంట్స్‌కు స్టేటస్‌గా పెట్టుకుంది. ఈఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. టీమిండియా యువస్టార్ల క్రేజ్ అలా ఉంటుందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా మిస్‌వరల్డ్‌ట్రినిడాడ్ అండ్ టోబాగో అచె అబ్రహామ్స్ వెస్టిండియన్ లెజెండరీ బ్యాటర్‌బ్రియాన్ లారా ఆహ్వానం మేరకు భారత్ విండీస్ మ్యాచ్‌చేసేందుకు క్వీన్‌పార్క్ ఓవల్ మైదానానికి వచ్చింది.

**మూడోరోజు విండీస్ 255 పరుగులు**

రెండోటెస్ట్‌లో మూడోరోజు ఆటముగిసే సమయానికి విండీస్‌జట్టు తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 255 పరుగులుచేసింది. దీనితో 183 పరుగులు భారత్ పైచేయిగా ఉంది. మ్యాచ్‌లో కెప్టెన్‌క్రెయిగ్ బాత్‌వైట్ 75,తేజ్‌నరైన్‌చంద్రపాల్ 33, కిర్క్ మెకెంజీ 32, జెర్మైన్ బ్లాక్‌వుడ్ 20, జాషువా డిసిల్వా పది పరుగులతో ఔట్ కాగా ఆలిక్ అథనేజ్ 37, జేసన్ హోల్డర్ 11 క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జడేజా రెండు,ముఖేస్‌ఖుమార్, పిరాజ్, అశ్విన్ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులకు ఔట్ అయింద.ఇ 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న కోహ్లీ 121 సెంచరీతో కదం తొక్కగా యశస్వి 57, రోహిత్ 80, జడేజా 61, అశ్విన్ 56 అర్ధసెంచరీలతో రాణించారు. విండీస్ బౌలర్లలో కీమర్‌రోచ్, వార్రికన్ చెరో మూడు వికెట్లు, హోల్డర్ రెండు, గాబ్రియేల్ ఒక వికెట్‌తీసారు.

# అంకుల్స్ క్లబ్‌లోచేరిన మార్క్‌క్రమ్

### చిరకాల ప్రేయసి నికోల్‌తో పెళ్లి



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా స్టార్‌ప్లేయర్ సన్‌రైజర్స్ కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ఓ ఇంటివాడయ్యాడు. తన చిరకాల స్నేహితురాలు నికోల్ మార్క్రమ్‌ను వివాహంచేసుకున్నాడు. వీరి వివాహం సెంచూరియన్‌లోఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్నేహితులు బంధువులు భారీ సంఖ్యలో వచ్చారు. పెళ్లి ఫోటోలను నికోల్ ఇన్‌స్టాలో పోస్టుచేసింది. గత పదేళ్లుగా సహజీవనంచేస్తున్న ఈ ఇద్దరూ గత ఏడాదే నిశ్చితార్థంచేసుకున్నారు. తాజాగా ఆటకు బ్రేకన ఇచ్చిన మార్క్‌రమ్ వివాహంచేసుకుని అంకుల్స్ క్లబ్‌లోచేరాడు. ఇక ఆతని సతీమణి నికోల్ చాలా అందంగా ఉందని, మామతోపాటు అత్తకూడా సూపర్ అంటూనెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. ఆన్‌లైన్‌లో నికోల్ ఒక ఆభరణాలస్టోర్ నడుపుతోంది. టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ కేప్‌టౌన్ జట్టుకు మార్‌క్రమ్ కెప్టెన్‌గా ఉన్నాడు.

# స్మృతి బర్త్‌డేలో మెరిసిన బాయ్‌ఫ్రెండ్



**న్యూఢిల్లీ:** భారత మహిళాక్రికెటర్ స్మృతి మంధాన కు సోషల్‌మీడియాలో మెగా ఫాలోయింగ్ ఉంది. మంచి ఆటతోపాటు కుర్రకారును కట్టిపడేసే అందం ఆమెసొంతం. ఆమె ఆటకు అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతారు. ఈనెల 18వ తేదీ స్మృతి తన 27వ బర్త్‌డే జరుపుకుంది. బంగ్లాదేశ్‌పర్యటనలో ఉండటంతో అక్కడే ఆమె పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అయితే ఆమె బర్త్‌డే సందర్భంగా బాయ్‌ఫ్రెండ్ అని ప్రచారం జరుగుతున్న 28 ఏళ్ల పలాష్ ముచ్చల్‌కూడా ఢాకాలో ఉన్నాడు. ఇండోర్‌కు చెందిన మ్యూజిక్ కంపోజర్ అయిన పలాష్ ప్రముఖ సింగర్ పాలక్‌ముచ్చల్‌కు చిన్నతమ్ముడు. పలాష్‌కు ఇన్‌స్టాలో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవ ర్లు ఉన్నారు. ఢాకా వెళ్లి స్మ1తిని సర్‌ప్రైజ్‌చేసిన పలాష్ ఆమెతోకలిసిన ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసి క్రికెటర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పాడు. కొంతకాలంగా ఒకరికొకరు తెలుసట. పలాష్ బర్త్‌డే సందర్భంగా ఆతడితో దిగిన ఫోటోలను స్మృతి సోషల్‌మీడియాలోపోస్ట్‌చేసింద.ఇ పలాష్‌చేతిపై ఎస్‌ఎం18 అనే అక్షరాలు టాటూవేయించుకోడంతో ఇద్దరూ ప్రేమలోపడినట్లు గుసగుసలు వచ్చాయి. మంధాన పుట్టినరోజున పలాష్ తన ఇన్‌స్టాలో తనకు తెలిసిన స్ట్రాంగెస్ట్ గర్ల్ అంటూ స్మృతిని ఆకాశానికెత్తేసాడు.

# కొరియా ఓపెన్ టోర్నీలో సాత్విక్ చిరాగ్‌దే టైటిల్




**యోసు(కొరియా):** దక్షిణకొరియాలోని యోసు నగరంలో జరుగుతున్న కొరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లోసాత్విక్‌సాయిరాజ్ చిరాగ డ్‌శెట్టి జోడీ గెలిచారు. ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఇండోనేసియా జోడీ ఆర్ఫిఇయాన్ ఆర్డినాంటోపై 17-21, 21-13, 21-14తో విజయం సాధించారు. తొలిసెట్‌లో ఓటమి పాలయినప్పటికీ రెండోసెట్‌నుంచి మంచి దూకుడు ప్రదర్శించారు. ప్రత్యర్థిని వరుస సెట్లలో మట్టికరిపించి టైటిల్ కైవసంచేసుకున్నారు. సుమారు 60 నిమిషాలపాటు సాగిన ఫైనల్‌పోరులో రెండుజోడీలు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి గేమ్‌లో ఇండోనేషియా షట్లర్లు ఆధిపత్యం చెలాయించడంతో భారత జోడీ కాస్త వెనకబడింది.
దాంతో తొలిగేమ్‌ను ఇండోనేసియా జంట సొంతంచేసుకుంది.ఆ స్థితిలో సాత్విక్‌సాయిరాజ్ జంట టైటిల్‌నెగ్గాలంటే తర్వాత రెండుగేమ్స్ సొంతంచేసుకోవాలి. ఈ స్థితిలోనే భారత ప్లేయర్లు అద్భుతంచేసారు. బలమైన స్మాష్ షాట్లతో ఇండోనేసియా జంటను బెంబేలెత్తించారు. ఈక్రమంలో 15-10తో లీడ్‌ను డబుల్‌చేసుకున్న భారత్ ద్వయం వరుసగా ఆరుపాయింట్లుసాధించి 21-11తేడాతోగేమ్ సొంతంచేసుకుంది. తుదిగేమ్‌ను కూడా సాత్విక్ చిరాగ్‌లు అద్భుతంగా ఆరంభించారు. ఈ ఏడాది ఇండోనేసియా 1000 సూపర్‌సిరీస్ టోర్నీతోపాటు స్విస్ ఓపెన్ 500టైటిల్‌ను కూడా సాత్విక్‌ద్వయం ఖాతాలో వేసుకున్నారు.

# హార్మన్‌ప్రీత్‌కు ఐసిసి ఝలక్



**మీర్పూర్:** టీమిండియా మహిళల జట్టుకెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. మ్యాచ్‌ఫీజులో 75శాతం కోత విధించడంతో పాటు మూడు డీమెరిట్‌పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాకు క్రెడిట్‌చేసింది. హార్మన్‌ప్రీత్ ఖాతాలో మూడు పాయింట్లుచేరడంద్వారా ఆమెపై సస్పెన్షన్ కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హార్మన్ ఖాతాలోచేరితో ఒక టెస్టుమ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటుపడే ఛాన్స్ ఉంది. మూడో వన్డేలో హార్మన్ ఔట్ అయినట్లు అంపైర్‌ప్రకటించాడు. దీనితో కోపం పట్టలేకపోయిన ఆమె వికెట్లను బ్యాట్‌తో కూల్చేసింది. మ్యాచ్ అనంతరం అంపైరింగ్ తీరుపై బాహాటంగానే విమర్శలుచేసింది. వచ్చేసారి బంగ్లా పర్యటనకు వచ్చేటపుడు ఇలాంటి అంపైరింగ్ డీల్ చేసేందుకు సిద్ధం అవుతామని ప్రకటిం చింది. అంపైర్లనిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఈగేమ్‌నుంచి తామెంతో నేర్చుకున్నామని చెప్పింది. మ్యాచ్‌ముగిసాక కూడా బంగ్లా కెప్టెన్ నిగర్ సుల్తానాతోకూడా హార్మన్ తప్పుగా వ్యవహరించింది. ఫోటోలు దిగడానికి అం పైర్లను పిలవాలంటూ బంగ్లా కెప్టెన్‌కు హార్మన్ చెపిపంది. దీంతో ట్రోఫీని షేర్‌చేసుకున్న ఇరుజట్లసభ్యులుకలిసి ఫోటో దిగాల్సి ఉండగా బంగ్లా ఆటగాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు.

# ఆర్థిక మాంద్యం దిశగా యుఎస్ పయనం



**వాషింగ్టన్, జులై 23:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దిగజారిన ఆర్థిక పరిస్థితులు, అధిక ద్రవ్యోల్బ ణం, ఉద్యోగాల కోత వంటి సమస్యలె ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరోనాతో చిన్నాభిన్న మైన జీవితాలు కుదుటపడక ముందే మరో బాంబు లాంటి వార్త అందరికీ కునుకులేకుండా చేస్తోంది. మళ్లీ మాంద్యం దిశగా యుఎస్ పయనిస్తోందనే చేదు నిజం బయటపడింది. యుఎస్ బిజినెస్ సైకిల్స్ ట్రాక్ చేయడానికి రూపొందించబడిన సూచిక జూన్‌లో వరుసగా 15వ నెలలో కూడా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బలహీనపడుతున్న వినియోగదారుల దృక్పథం, పెరిగిన నిరుద్యోగ క్లెయిమ్‌ల కారణంగా 2007-2009 వరకు తగ్గుదల మాంద్యాన్ని సూచిస్తోందని ఆర్థిక నిపుణులు వెల్లడించారు. భవిష్యత్తు ఆర్థిక కార్యకలాపాలను అంచనా వేసే కొలత జూన్‌లో 0.7శాతం క్షీణించి 106.1కి పడిపోయింది. జూన్ డేటా ప్రకారం రానున్న నెలల్లో ఆర్థిక కార్యకలాపాలు మందగించడం కొనసాగుతుందని సూచిస్తున్నాయని కాన్ఫరెన్స్ బోర్డ్‌లోని సీనియర్ మేనేజర్ జస్టినా జబిన్స్కా-లా మోనికా తెలి పారు. ప్రస్తుత మూడవ త్రైమాసికం నుంచి 2024 మొదటి త్రైమాసికం వరకు యుఎస్ ఆర్థిక వ్యవస్థ మాం ద్యంలో ఉండవచ్చని కాన్ఫరెన్స్ బోర్డు పునరాద్ఘాటించింది. ఇదే జరిగితే ఇప్పటికే అధ్వాన్నంగా తయారైన పరిస్థి తులు మరింతగా దిగజారుతాయని ఆందోళనలు వెల్లు వెత్తుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు, కఠినమైన ద్రవ్య విధానం, కష్టతర మైన క్రెడిట్, ప్రభు త్వ వ్యయం తగ్గుదల వంటివి ఆర్థిక వృద్ధిని మరింత తగ్గించడానికి సిద్ధంగా ఉన్నాయని జబిన్స్కా-లా మోనికా పేర్కొన్నారు.
అలాగే జూన్-డిసెంబర్ 2022 మధ్యకాలంలోని 3.8శాతంతో పోలిస్తే ఎల్‌ఇఐలో సంక్షోభం గత ఆరు నెలల్లో 4.2 శాతం పడి పోయిందని కాన్ఫరెన్స్ బోర్డు తెలి పింది. మొత్తానికి అమెరికా మాంద్యంలోకి జారుకుంటుందనే భయాలు ఆసియా అంతటా వ్యాపించాయి. పరిస్థితులు చక్కబడతాయని రోజులు గడుపుతున్న సామా న్యులకు మరో సుదీర్ఘ ప్రయాణం తప్పదని తెలుస్తోంది. అంటే వడ్డీరేట్లు కూడా ఇప్పట్లో తగ్గే అవకాశమే లేదని నిపు ణులు నొక్కి చెబు తున్నారు.

### చైనాకు చెందిన 'బై' సంస్థ
# పెట్టుబడులకు కేంద్రం నో..

**చైనా, జులై 23:** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ బివైడి,ఇండియాలో భారీ పెట్టుబడుల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. బివైడి సంస్థ దేశీయంగా ఎల క్ట్రిక్ వాహనాలతో పాటు, బ్యాటరీల తయారీ కోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీ రింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌తో కలిసి దాదా పు 8,212 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచింది. బివైడి సంస్థ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి)కి చేసిన ప్రతిపాదనలో, సంవత్స రానికి 15వేల వరకు ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడానికి ప్రణాళికలను కలిగి ఉంది. అయితే చైనాతో జరుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలు, భద్రతాపరమైన ఆందోళనల కారణం గా కేంద్ర ప్రభుత్వం బివైడిని ఇండియాలోకి అనుమతించడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే చైనాకు చెందిన కంపెనీలకు కేంద్రం ఎఫ్‌డిఐ నిబంధనలను కఠినతరం చేసిం ది. చైనా కంపెనీలు భారత్‌లో కొత్త కంపెనీలను ఏర్పాటు చేయడం, లేదా దేశీయ కంపెనీల భాగస్వామ్యంతో పెట్టుబడులు పెట్టడం లాంటివి చేసినప్పటికీ, వాటి నియంత్రణ మాత్రం చైనా నుంచి ఉంటుందని, దేశీయంగా భద్రతాపరమైన ఆందోళనల కారణంగా కేంద్రం చైనా కంపెనీల పట్ల కఠినంగా ఉంది. 'బై' ఇప్పటికే భారతదేశంలో ఉనికిని కలిగి ఉంది.




# ఎల్‌ఐసి నుంచి ధన్ వృద్ధి పాలసీ..

**ముంబై, జులై 23:** ఎల్‌ఐసి ధన్ వృద్ధి పథకం ఒకే ప్రీమియంతో ఇన్వెస్టర్లకు అనేక ప్రయోజనా లను అందచేస్తున్నందున ఈ సమయంలో ఆకర్షణగానిలిచింది. ఇది పదేళ్ల పాలసీ కాల పరిమితి కలిగిన సింగిల్ ప్రీమియం పాలసీ. ఈ కొత్త ప్లాన్‌ను ఎల్‌ఐటి ప్రారం భించింది. ఇది క్లోజ్ ఎండెడ్ ప్లాన్, మీరు ఈ ప్లాన్‌లో 10 నుంచి 18 సంవత్సరాల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ప్లాన్‌ను జూన్ 23 నుంచి సెప్టెంబరు 30 వరకు పొందవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పొదుపు ప్లాన్. ఇది జీవిత బీమా సింగిల్- ప్రీమియం పాలసీ. ఇది పాలసీ వ్యవధిలో పొదుపులు, రక్షణ కలయికను అందిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, ఈ పాలసీ రూ.1000 హామీ మొత్తంపై రూ.75 వరకు అదనపు హామీని ఇస్తుంది. పాలసీదారు సెక్షన్ 80-సి కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. అంటే పాలసీని కొనుగోలు చేసిన బీమాదారుడు రూ.1.5 లక్షల వరకు తగ్గింపు పొంద వచ్చు. ఎల్‌ఐసి ధన్ వృద్ధి పాలసీకి కనీసం హామీ మొత్తం రూ.1.25 లక్షలు. దీని తర్వాత రూ.5వేల వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది. అయితేఇది సింగిల్ ప్రీమియం పాలసీ. పాలసీకి డెత్ బెనిఫిట్‌తో పాటు మెచ్యూరిటీ సమ యానికి గ్యారంటీతో కూడిన రాబడి అందుకోవచ్చు. వ్యక్తి మరణిస్తే, ఎల్‌ఐసి రెండు ఆప్షన్‌లను ఇస్తుంది. ఇందులో మొదటి ఎంపికలో పాలసీదారులు హామీ మొత్తం కంటే 1.25 రెట్లు లేదా రెండవ ఎంపికకు 10రెట్లు పొందుతారు. కనీసం 90రోజుల నుంచి ఎనిమిదేళ్ల వయస్సు గల వ్యక్తులు ధన్‌వృద్ధి పథకం తీసుకోవ డానికి అర్హులు. 32 యేళ్ల నుంచి 60 యేళ్ల వయస్సు గలవారు ఈపాలసీని తీసు కోవచ్చు. ఈపాలసీ పెట్టుబడి దారులు పాలసీ తీసుకున్న 3నెలలతర్వాత కూడా లోన్ సదుపాయాన్ని పొందవచ్చు.

# ట్విట్టర్‌లో డైరెక్ట్ మెసేజ్‌లపై పరిమితి!

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 23:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్ (డిఎం)ల విషయంలో పరిమితి విధించనున్నట్లు కంపెనీ ట్విట్టర్‌లో పేర్కొంది. బ్లూటిక్ కలిగిన యూజర్లకు మాత్రం ఎలాంటి పరిమితి లేదు. కానీ బ్లూటిక్ తీసుకోని వారు పరిమిత సంఖ్యలో డైరెక్ట్ మెసేజ్‌లను పంపే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. స్పామ్ మెసేజ్‌లను తగ్గించే చర్యలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రోజు వారి మెసేజ్ లిమిట్‌లు ఎంత వరకు ఉంటాయో కంపెనీ ఇంకా పేర్కొనలేదు. బ్లూటిక్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్‌లలో పరిమితి విధించడం వల్ల వారు కూడా డబ్బులు చెల్లించి బ్లూటిక్ తీసుకుంటారని, దీని వల్ల కంపెనీకి ఆదాయం వస్తుందని భావిస్తుంది. గతంలో వినియోగదారులు ఖాతాకు లాగిన్ అయితే తప్ప వెబ్‌లో ట్వీట్‌లు లేదా కామెంట్స్‌ను చూసే అవకాశం ఇవ్వలేదు. అయితే జులై 5న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.